

# జగనాసుర వధ

## ఎందుకు?

జగన్మోహన్‌రెడ్డి సాగించిన ఐదేళ్ల ప్రజాకంటక పాలన - ఓ భయంకర పీడకల. జాతి వనరులను యథేచ్ఛగా కొల్లగొట్టాడు. నదీ గర్భాలకు నిలువునా తూట్లు పొడిచి ఇసుకను తిన్నాడు. వేల సంవత్సరాలుగా ఠీవీగా నిలబడి ప్రకృతి సమతుల్యతకు ప్రాణం పోస్తున్న కొండలకు గుండు కొట్టాడు. భవిష్యత్ అవసరాలకు భరోసానిచ్చే సర్కారీ భూములూ మింగాడు. ప్రకృతి సంపదమీద అధికారపు ఉక్కుపాదం మోపిన జగన్‌రెడ్డి కన్ను -ప్రయివేట్ ఆస్తులపైనా పడింది. చట్టబద్ధంగా వాటిని కైంకర్యం చేయడానికి రూపొందించిన కఠిన చట్టమే -భూహక్కు! జగను మళ్లీ అధికారంలోకి వస్తే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ విశ్వరూపం దాలుస్తుంది. తాత ముత్తాతల నుంచీ వారసత్వంగా వస్తున్న భూముల సరిసద్దు రాళ్లపై జగన్ కనిపిస్తున్నాడు. పాసు పుస్తకాలపైనా ప్రత్యక్షమయ్యాడు. తదుపరి జరిగేది -భూమార్పిడే! 'నా ఆస్తి.. నా హక్కు' అన్న పరిస్థితి నుంచి 'నా ఆస్తి.. జగన్ హక్కు' అన్న పరిస్థితిలోకి బలవంతంగా నెట్టబడుతున్నాం.

ఈ రాక్షస క్రీడలో ప్రజల ఆస్తులకు భద్రత కావాలంటే.. జగనాసుర వధ జరగాలి. దీనికి ముహూర్తం మే 13. ప్రజలు ఆలోచించాలి. చేయి చేయి కలిపి కదంతొక్కాలి. గుర్తుంచుకోండి.

*ఇక మిగిలింది 11 రోజులే!*






# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




నేడు మార్కాపురం, నెల్లూరులో

## చంద్రబాబు ప్రజాగళం సభలు

- నెల్లూరులో పవన్‌తో కలిసి రోడ్‌షో

అమరావతి(చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబు శుక్రవారం ప్రకాశం జిల్లా మార్కాపురం, నెల్లూరుల్లో జరిగే ప్రజాగళం సభలు, రోడ్‌షోలో పాల్గొంటారు. చంద్రబాబు హైదరాబాద్ నుండి హెలికాప్టర్‌లో బయలుదేరి మార్కాపురం నియోజక వర్గంలోని పొదిలి చేరుకుంటారు. మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పొదిలి చిన్న బస్టాండ్ సెంటర్‌లో జరిగే బహిరంగసభలో పాల్గొంటారు. అక్కడ నుండి హెలికాప్టర్‌లో నెల్లూరు చేరుకుంటారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌తో కలిసి నెల్లూరు రూరల్, సిటీ నియోజకవర్గాల్లో జరిగే రోడ్‌షోలో పాల్గొంటారు. సాయంత్రం 6.15 నుంచి రాత్రి 7.15 వరకు నెల్లూరులోని మాగుంట సుబ్బరామి రెడ్డి విగ్రహం నుంచి ఆర్టీసీ బస్టాండ్, వీఆర్ కాలేజీ, ట్రంకురోడ్డు మీదుగా నర్తకి సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వరకు రోడ్‌షో జరుగుతుంది. రాత్రి 7.30 నుంచి 8.30 వరకు అక్కడ జరిగే బహిరంగసభలో చంద్రబాబు, పవన్ మాట్లాడతారు. చంద్రబాబు రాత్రికి నెల్లూరులోనే బసచేస్తారు.



# భూమి మీద..
# బొమ్మ జగన్‌దా?



- పట్టాదారు పాస్‌పుస్తకాలపై నీ చిత్రాలేంటి?
- ముస్లింల 4 శాతం రిజర్వేషన్ కాపాడతాం
- సర్వజనామోదంగా కూటమి మేనిఫెస్టో..
- హామీల అమలుపై జగన్‌వి పచ్చి అబద్ధాలు
- బటన్ పీఎం కూడా నొక్కుతారు,నీలా చెప్పుకోవట్లేదే?
- రాయచోటి ప్రజాగళంలో చంద్రబాబు ధ్వజం
- బాబు సభకు పోటెత్తిన జన సందోహం

2

రెండు మేనిఫెస్టోలు - విభిన్న రీతులు

## పేదలు, ప్రజలకు ఏది ఎక్కువ ఉపయోగం?

- వివరాలు 5పేజీలో..

92 కౌంట్‌డౌన్ కామెంట్రీ



'జగన్ కోసం సిద్ధం' అంటూ ఫ్యానుపార్టీ మరో కార్యక్రమాన్ని నెత్తికెత్తుకుంది. పసలేని మేనిఫెస్టోను ప్రతి ఇంటికీ పంపనుందట. పనీ పాటా లేనోడు పెళ్లి తల గొరిగాడని తెలుగులో ఓ సామెత. దానికి దృశ్యరూపమే వైసీపీ నెత్తికెత్తుకున్న కొత్తకార్యక్రమం.

జగను కొరకు సిద్ధమంటు
మొదలాయెను కొత్త దప్పు!
నవ్విపోర..రాష్ట్రజనం
ఉడకదులే.. ఫ్యాను-పప్పు!!

ప్రతి కొంపకు ప్రతి చూరుకు
మేనిఫెస్టో ..పంపునంట!
తిరంలేని 'ప్రణాళిక'పై
జనం చూపు కదుపుమంట!!

పెయిడ్ బ్యాచ్ ఎత్తైకదా
సామాన్యుడి అవతారం!
నీ మాయలు సాగవుగా
జగనయ్యా.. యవ్వారం!!

దగ్గరైంది కౌంటుడౌను
సిద్ధమవ్వు జలగన్నా..!
తాడేపల్లి గుడారాన్ని
తాళమేయ తప్పదన్న!!

-మహాదేవ

జరుగు జగన్ జరుగు...

## నెలలో ప్రజా ప్రభుత్వం వస్తోంది!



6

- 5కోట్ల ఆంధ్రులు గర్వించేలా అమరావతి రాజధాని నిర్మిస్తాం
- అప్పుడు బాబాయి శవం... ఈసారి ఎవరి శవం లేస్తుందో
- టైమ్, డేట్ ఫిక్స్ చేయి... ఎవరు మునలోదో తేల్చేద్దాం
- చిత్తూరు జిల్లాను క్యాన్సర్‌లా పీడిస్తున్న పెద్దిరెడ్డి కుటుంబం
- చంద్రగిరి యువగళం సభలో టీడీపీ యువనేత లోకేష్

రంగుల పిచ్చితో

### రూ.2300 కోట్లు తగలేసిన జగన్

- పాలకొండలో ధ్వజమెత్తిన జనసేనాని

- వివరాలు 10 పేజీలో..

### జగన్‌రెడ్డి కుట్రలో పండుటాకుల విలవిల

పింఛన్ల కోసం బ్యాంకుల వద్ద బారులు తీరిన వృద్ధులు, దివ్యాంగులు

- వివరాలు 8 పేజీలో..

### 7,8 తేదీల్లో రాష్ట్రంలో ప్రధాని సభలు

3

ప్రధాని పర్యటన ఏర్పాట్లపై కూటమి నేతల చర్చలు

### పోలింగ్ సమయం పెంచండి

- సాక్షి కథనాలపై చర్యలు తీసుకోవాలి
- ఈసీకి లేఖ రాసిన కనకమేడల

8

### ఇది ప్రజలగళం నుండి వచ్చిన ప్రజా మేనిఫెస్టో

ఎన్డీఏ కూటమి నేతలు పట్టాభి, దినకర్, శివశంకర్ ఉద్ఘాటన

13

### ఉద్యోగుల ఓట్ల కోసం జగన్‌రెడ్డి కుయుక్తులు

- అశోక్‌బాబు

12

### జగన్ పాలనలో ముస్లింలకు రక్షణ లేదు

ధ్వజమెత్తిన టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ

14

### ఇసుక దోపిడీలో జగన్ వాటానే రూ.50 వేల కోట్లు: కొనకళ్ల

13

చైతన్యరథం





# భూమి మీది.. బొమ్మ జగన్‌దా?

- పట్టాదారు పాస్‌పుస్తకాలపై నీ చిత్రాలేంటి?
- ముస్లింల 4 శాతం రిజర్వేషన్ కాపాడతాం
- సర్వజనామోదంగా కూటమి మేనిఫెస్టో..
- హామీల అమలుపై జగన్‌వి పచ్చి అబద్ధాలు
- బటన్ పీఎం కూడా నొక్కుతారు,నీలా చెప్పుకోవట్లేదే?
- రాయచోటి ప్రజాగళంలో చంద్రబాబు ధ్వజం
- బాబు సభకు పోటెత్తిన జన సందోహం



రాయచోటి (చైతన్యరథం): అసమర్థ ముఖ్యమంత్రి పిచ్చి చేష్టలతో ప్రజలను ముప్పుతిప్పలు పెడుతున్నాడని తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టాదారు పాసు పుస్తకంపై ఏనాడైనా ఏ ముఖ్యమంత్రి చిత్రమైనా చూశారా? ప్రయివేట్ ఆస్తుల పత్రాలపై జగన్ బొమ్మలు ఎలా వేసుకుంటాడా? భూములు మీవి.. బొమ్మలు జగన్‌వా? అని చంద్రబాబు నిప్పులు చెరిగారు. ఆస్తి నాదా జగన్‌దా? అని వైసీపీ నాయకులు ఓట్లడగానికి వచ్చినపుడు ప్రశ్నించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. జగన్ తెచ్చిన లాండ్ గ్రాబింగ్ యాక్ట్ ప్రమాదకరమని అంటూ, ఇది వస్తే ప్రజల భూమి ప్రజలది కాకుండా పోతుందన్నారు. ఆస్తి పత్రాల ఒరిజినల్స్ ప్రభుత్వం దగ్గర పెట్టుకుని.. కంప్యూటరు నకలు పత్రాలు ప్రజలకు ఇస్తామని చెప్పడం.. పాలకుడు ప్రజలకు ఎలాంటి సందేశం ఇస్తున్నట్టు అని మండిపడ్డారు. ప్రజాగళం ఎన్నికల ప్రచార సభల్లో భాగంగా గురువారం రాయచోటిలో నిర్వహించిన సభకు జనం పోటెత్తారు. పెద్దఎత్తున హాజరైన జనాన్ని ఉద్దేశించి చంద్రబాబు ఉత్సాహంగా మాట్లాడుతూ జగన్ వైఫల్యాలపై దుమ్మెత్తిపోశారు.

## ముందు ముద్దులు.. తరువాత గుద్దులు

2019 ఎన్నికలకు ముందు జగన్‌పెట్టిన ముద్దులకు ముగ్దులై అధికారం ఇచ్చారు. తరువాత ఏం జరిగింది? అని చంద్రబాబు ప్రజలకు చైతన్యవంతమైన ప్రశ్న వేశారు. జగన్ పాలనలోనే-నిత్యావసరాల ధరలు పెరిగాయి. తొమ్మిదిసార్లు విద్యుత్ ఛార్జీలు పెరిగాయి. జె. బ్రాండ్ల మద్యంతో తాను కోట్లు సంపాదించి ప్రజారోగ్యాన్ని దెబ్బతీశాడు. గత మేనిఫెస్టోలో మద్యపాన నిషేధం తరువాత ఓట్లడుగుతానన్న జగన్.. ఇప్పుడు ప్రజల ముందుకు ఏ ముఖం పెట్టుకుని వస్తున్నాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తానన్నాడు, చేశాడా? పీఆర్సీ, ఇంటీరియం రిలీఫ్ ఇస్తానన్నాడు, ఇచ్చాడా? జంబో డీఎస్సీ వేసి, ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తానన్నాడు, ఇచ్చాడా? జర్నలిస్టులు, ఉద్యోగస్తులకు ఇళ్లు కట్టిస్తానన్నాడు, కట్టించాడా? ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు పనుల్లో 50శాతం రిజర్వేషన్లన్నాడు, కల్పించాడా? ఉద్యోగాలొచ్చాయా? రైతులు బావున్నారా? ఇవేమీ లేకుండా మేనిఫెస్టోలో 99శాతం హామీలు నెరవేర్చానని ఎలా చెబుతాడు? అని చంద్రబాబు ప్రశ్నించారు. జాబు రావాలంటే బాబే రావాలి. జగన్ వస్తే గంజాయి వస్తుంది తప్ప, జాబులు రావని చంద్రబాబు స్పష్టం చేశారు.

## పీఎం బటన్ నొక్కినా ఏనాడూ జగన్‌లా ప్రచారం చేసుకోలేదు..

సంక్షేమం అంటే జగన్ దృష్టిలో సంపద సృష్టి కాదని, అప్పులుతెచ్చి బటన్‌నొక్కడం అన్నట్టే ఉందని చంద్రబాబు ఎద్దేవా చేశారు. సకల జనులకు న్యాయం చేసే ఉద్దేశంతో కూటమి తెచ్చి మేనిఫెస్టోకి, దోపిడి ముఠా వైసీపీ మేనిఫెస్టోకీ నక్కకీ నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. ముఖ్యమంత్రి అంటే పేదల జీవన ప్రమాణాలు పెంచేవాడు. భవిష్యత్ తరాలను తీర్చి దిద్దేవాడు.ప్రాజెక్టులునిర్మించి రాష్ట్రాభివృద్ధికి పాటు పడేవాడు. బటన్ నొక్కడం వినా, జగన్ వీటిలో ఏమైనా చేశాడా? అని నిలదీశారు. సంక్షేమానికి ప్రధాని కూడా బటన్ నొక్కుతున్నారు,కానీ జగన్‌లా ప్రచారం చెప్పుకోరని అన్నారు.

## ఆరోగ్య శ్రీకి అన్నీ బకాయిలే..

ప్రతి ఒక్కరికీ పింఛన్ తెచ్చాం, ఇవ్వబోతున్నాం అని చంద్రబాబు ప్రకటించారు. మైనారిటీ, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 50 ఏళ్లకు పింఛన్ ఇస్తామని, ఇప్పుడిస్తున్న రూ.3 వేల పింఛను రూ.4వేలు పెంచామని చంద్రబాబు అన్నారు. పింఛన్ల విషయంలో జగన్ కపటీ నాటకాన్ని వెల్లడిస్తూ.. 2028కి రూ.250, 2029కి రూ.250 పెంచుతానని జగన్ చెప్పడం పేదలపై అతనికున్న చిత్తశుద్ధి అర్థమవుతుందని అన్నారు. ఏప్రిల్ నుంచే రూ.4 వేల పింఛన్ మొదటి తారీఖునే ఇంటి దగ్గరే ఇస్తామని, దివ్యాంగులకు రూ.6వేల పింఛన్ ఇస్తామంటూ, కాళ్లు, చేతులు లేకుండా అవస్థలు పడుతున్న వారికి రూ.15 వేలు పింఛన్ అంద చేస్తామన్నారు. సామాజిక న్యాయానికి పెద్ద పీట వేశా మని చెబుతూ, చంద్రన్న బీమాతో చనిపోతే రూ.5లక్షలు,ప్రమాదశాత్తూ చనిపోతే రూ.10 లక్షలు ఇస్తామన్నారు. మట్టి ఖర్చులకు డబ్బులు ఇస్తామని,ఆరోగ్యశ్రీ పూర్తిగా జబ్బుపడిందని అన్నారు. రూ.1500 కోట్లు డబ్బులు కట్టక పోవడంతో పేషెంట్లు చూడ మని ఆసుపత్రులు పడకేశాయని, ఆరోగ్య బీమా కింద రూ.25 లక్షలు ఇచ్చే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. మండల హెడ్‌క్వార్టర్‌లో జనరిక్ మెడికల్ షాపులుపెట్టి తక్కువ ధరలకు మందులిస్తామని, బీపీ, షుగర్ పేషెంట్లకు మందులు ఇంటికి ఉచితంగా పంపిస్తామని హామీ ఇచ్చారు.

## డ్రైవర్ల కోసం సాధికార సంస్థ

బీసీ డిక్లరేషన్ ఇచ్చాం. రూ.1.5 లక్షల కోట్లు ఐదేళ్లలో వెచ్చించి బీసీల రుణం తీర్చుకుంటామని చంద్రబాబు ప్రకటించారు. నాయిబ్రాహ్మణులకు 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తామని,చేనేత కార్మికులకు మరమగ్గాలకు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్స్‌కి 200యూనిట్లు కరెంట్ ఉచితంగా ఇస్తామన్నారు. కాపు సంక్షేమానికి రూ.15వేల కోట్లు ఖర్చు పెడతామన్నారు. రాయలసీమలో ఒక్క బలిజకూ సీటు ఇవ్వని వ్యక్తి జగన్ అంటూ, టీడీపీ అందరికీ సీట్లిచ్చి సామాజిక న్యాయం పాటించిందన్నారు. డ్రైవర్ల కోసం సాదికార సంస్థ పెట్టి ఆదుకుంటామని, బాడ్జి ఉన్న ఆటో, ట్యాక్సీ, హెవీ లైసెన్స్ ఉన్న డ్రైవర్స్‌కి ఏడాదికి రూ.15వేలు ఇస్తామన్నారు. ఆటో కొనాలంటే రూ.4 లక్షల వరకు 4 శాతం వడ్డీకి ఇప్పిస్తామని, డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణాలు ఇస్తామన్నారు. ఆడబిడ్డలకు నెలకు రూ.1,500, తల్లికి వందనం పేరుతో ఒక్కో బిడ్డకు ఏటా రూ.15,000 చొప్పున ఇస్తామన్నారు. ఉచితంగా గ్యాస్ సిలెండర్లు, ఆర్టీసీ బస్సుల్లో ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని, రోడ్లన్నీ బాగు చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. విద్యుత్ ఛార్జీలు నియంత్రిస్తామని, చెత్తపన్ను రద్దు చేస్తామని, విషపూరిత మద్యం బ్రాండ్లను రద్దు చేస్తామని చంద్రబాబు ప్రకటించారు.

# కడపకు జగన్ చేసిందేమీ లేదు?

- అవినాష్ పిల్లాడైతే స్కూలుకి పంపండి, ఎంపీ ఎందుకు?
- హజ్ హౌజ్‌కు 10శాతం పనులూ చేయలేదు
- రాయచోటిని అన్ని విధాలా తీర్చిదిద్దుతా
- ప్రజాగళం ఎన్నికల సభలో చంద్రబాబు హామీ



రాయచోటి (చైతన్య రథం): 'కడప ఎవరి ఇలాకా కాదు. ఏ పెత్తందారు కింద బానిసలుగా పని చేయాల్సిన అవసరం లేదు. మే 13న గెలుపు మనదే. అభివృద్ధికి పునాది వేసుకోవాలి. సైకో జగన్ రాయ చోటికి ఏమైనా పనులు చేశాడా? కనీసం కడపకు స్టీల్ ప్లాంట్ వచ్చిందా? కడప జిల్లాల్లో ఒక్క సాగునీటి ప్రాజెక్టునైనా పూర్తిచేశాడా? కిరణ్‌కుమార్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఈ ప్రాంతానికి మేలుచేసిన వ్యక్తి. ఎంపీ అయితే కేంద్రంలో ఉండి పనులుచేస్తారు. కడప జిల్లాలో కరువుందని అధికారులు చెప్పినా జగన్ పట్టించుకోలేదు. 99 శాతం హామీలు అమలు చేయలేదు. జగన్మోహన్‌రెడ్డికి సున్నా మార్కులు ప్రజలు వేశారు. జగన్ ఏలుబడిలో ప్రజా జీవితాలు తలకిందులయ్యాయి. ఆదాయం పెరగలేదు. ఖర్చులు తగ్గలేదు. జీవన ప్రమణాలు దెబ్బతిన్నాయి. జగన్‌ది ఓ కూతల, కోతల ప్రభుత్వం' అంటూ చంద్రబాబు నిప్పులు చెరిగారు. రాయచోటిలో గురువారం నిర్వహించిన ప్రజాగళం సభలో జగన్ పాలనపై చంద్రబాబు నిప్పులు చెరిగారు.

### అవినాష్ పిల్లాడైతే బడికి పంపాలి..

హూ కిల్డ్ బాబాయ్? వివేకా హంతకులెవరో ప్రజలందరికీ తెలుసు. పక్కనే నిందితుడిని పెట్టుకొని, పాపం పిల్లాడని అంటున్నాడు జగన్. అవినాష్ పిల్లాడే అయితే పలకా బలపం ఇచ్చి బడికి పంపాలి కానీ, పార్లమెంట్‌కు పంపుతారా? అని చంద్రబాబు ప్రశ్నించారు. మళ్లీ జగన్ వస్తే మీ ఊరికి గొడ్డలొస్తుంది. ఒంటిమిట్టలో చేనేత కార్మికుడి కుటుంబంలా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుంది. జగన్ రాజకీయాల్లో ఉంటే ప్రజల ప్రాణాలకు భద్రత లేదు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వ్యక్తి సైకో జగన్ అని చంద్రబాబు మండిపడ్డారు.

### కడప హజ్ హౌస్‌కి 10 శాతం పనులు పూర్తి చేయలేదు

తెలుగుదేశం హయంలో ఎప్పుడైనా ముస్లింలకు అన్యాయం జరిగిందా? అని బాబు ప్రశ్నిస్తూ.. మిథున్ రెడ్డి ఎంపీగా ఉండి సీఏఏ, ఎన్ఆర్సీలకు ఎలా మద్దతు తెలిపారని నిలదీశారు. ఎన్డీఏలో తెలుగుదేశం ఉన్నపుడే ఉర్దూ వర్సిటీ, హజ్‌హౌస్ కట్టామని, విభజిత రాష్ట్రంలోనే కడపలో హజ్‌హౌస్‌లు 90శాతం పూర్తి చేస్తే, జగన్ మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేయలేకపోయాడన్నారు. హజ్ యాత్రికులకు రూ.లక్ష సాయం అందిస్తామని, షాదీఖానాలు, మసీదుల మరమ్మత్తులకు నిధులు కేటాయిస్తామన్నారు. నూరుభాషా కార్పొరేషన్ ద్వారా రూ.100 కోట్లు ఇస్తామంటూ, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా రూ.5లక్షలకు వడ్డీలేని రుణాలు ఇప్పిసామన్నారు. ఇమామ్, మౌజన్‌లకు రూ.10వేలు, రూ.5వేల గౌరవ వేతనం ఇస్తామన్నారు. 4 శాతం రిజర్వేషన్ కోసం సుప్రీంకోర్టులో పోరాడి కాపాడతామని చంద్రబాబు హామీ ఇచ్చారు. మళ్లీ దుల్హన్, విదేశీ విద్య, రంజాన్ తోఫా పునరుద్ధరిస్తామన్నారు.

### రాయచోటిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి భూగర్భ డ్రైనేజీ పేరుతో కోట్లు కొట్టేశాడు. ముబారక్ నగర్, భారత్ పెట్రోల్ బంక్, చిత్తూరు రింగ్‌రోడ్‌లో లాండ్ కబ్జాలతో రూ.200 కోట్లు కొట్టేశారు. వీళ్ల ఆటలు ఇక సాగనివ్వం. రాయచోటి జిల్లాగా ఉండి హెడ్‌క్వార్టర్‌గా ఇదే ఉంటుంది. వెల్లిగల్లులో శ్రీనివాసపురం జరికోన రిజర్వాయర్లు పూర్తి చేస్తాం. రాయచోటిలో ఇంటింటికి మంచి నీరు ఇస్తాం. మైనారిటీ జూనియర్ కాలేజీ ఇస్తాం. మైనారిటీల కోసం పాలిటెక్నిక్ కాలేజీ పెడతాం. మైనారిటీ కోసం ప్రసూతి కేంద్రం ఏర్పాటు చేస్తాం. రాయచోటికి పరిశ్రమలు తెస్తాం, వ్యవసాయం అభివృద్ధి చేస్తాం. సంపద పెంచి ఆదాయం పెంచే బాధ్యత మాది. గెలుపు మనదే, విజయం మనదే, భవిష్యత్ మనదే' అని చంద్రబాబు ఉద్వేగంగా ప్రకటించారు.

## ఎన్నికల వేళ వైసీపీకి మరోషాక్

***టీడీపీలో చేరిన ఐఎంఏ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ గుర్రాల రవికృష్ణ***

***పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన టీడీపీ అధినేత చంద్రబాబు***



నంద్యాల (చైతన్యరథం): ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార పార్టీ మరో షాక్ తగిలింది. నంద్యాలకు చెందిన ఐఎంఏ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ గుర్రాల రవికృష్ణ గురువారం వైసీపీకి రాజీనామా చేసి హైదరాబాద్‌లో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో టీడీపీలో చేరారు. నంద్యాలలో బలిజ సంఘం నాయకుడిగా, స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకుడిగా, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడిగా, ప్రస్తుత ఐఎంఏ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ గుర్రాల రవికృష్ణ రాజకీయాల్లో వివాదరహితుడిగా అన్ని వర్గాల ప్రజలతో ఆత్మీయ అనుబంధం కలిగి ఉన్నారు. వైసీపీ పరిపాలనపై నమ్మకం లేకనే తాను ఆ పార్టీ వీడి టీడీపీలో చేరుతున్నట్లు రవికృష్ణ తెలిపారు. ఏపీలో గాడి తప్పిన పాలనను దారికి తీసుకొచ్చే సమర్థత చంద్రబాబుకే ఉందని అన్నారు. రాష్ట్రంలో వైద్యులు ఎదుర్కొంటున్న సమస్యలు, నాటక కళారంగ సమస్యలపై అధినేత చంద్రబాబు దృష్టికి తీసుకురాగా... ఆయన సానుకూలంగా స్పందించి తమ ప్రభుత్వం ఏర్పడ్డాక పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని జి.రవికృష్ణ పేర్కొన్నారు. టీడీపీ మేనిఫెస్టోలో దివ్యాంగుల సంక్షేమానికి, కాపు సంక్షేమానికి రూపొందించిన పథకాలు బాగున్నాయని, ప్రతి కుటుంబానికి 25లక్షల ఆరోగ్య ప్రకటించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాదు, నంద్యాల జిల్లా తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు వాక శివశంకర్ యాదవ్,నంద్యాల అసెంబ్లీ ప్రొఫెషనల్ విభాగం అధ్యక్షులు పత్తి ఉదయ్,నంద్యాల మాజీ కౌన్సిలర్ అజ్మీర్ పాల్గొన్నారు.

## కోడెలకు చంద్రబాబు నివాళి

అమరావతి(చైతన్యరథం): శాసనసభ మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు జయంతి సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు గురువారం ఆయనకు నివాళులర్పించారు. వైద్యుడిగా ప్రజలకు సేవలందిస్తూ...ఎన్టీఆర్ పిలుపుతో రాజకీయాల్లోకి వచ్చి పల్నాడు సీమలో హింసా రాజకీయాలకు సామాజిక చికిత్స అందించి పల్నాటి పులిగా కోడెల పేరుగాంచారని చంద్రబాబు కొనియాడారు. ప్రజలను, పార్టీ శ్రేణులను కాపాడుకుంటూనే పల్నాడు సీమలో ఎనలేని అభివృద్ధి చేసిన చిరస్మరణీయుడు అని ఎక్స్‌లో చంద్రబాబు నివాళులు అర్పించారు.




కోడెల సేవలు చిరస్మరణీయం: లోకేష్

రాష్ట్రానికి, ముఖ్యంగా పల్నాడు ప్రాంతానికి దివంగత నేత కోడెల శివప్రసాదరావు సేవలు చిరస్మరణీయమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. మాజీ స్పీకర్ కోడెల జయంతి సందర్భంగా ఆయనకు గురువారం లోకేష్ నివాళులు అర్పించారు. ప్రజా వైద్యులు, జనం మనిషి, పల్నాడు ముద్దుబిడ్డ కోడెల అని లోకేష్ కొనియాడారు. ఆయన సేవలు మరిచిపోలేనివన్నారు.

## 7,8 తేదీల్లో రాష్ట్రంలో ప్రధాని సభలు

అమరావతి: రాష్ట్రంలో ఈ నెల 7, 8 తేదీల్లో ఎన్డీఏ అభ్యర్థుల తరఫున ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా రోడ్ షోలు, సభల్లో ప్రధాని పాల్గొంటారు. బీజేపీ అభ్యర్థులు దగ్గుబాటి పురందేశ్వరి,సీఎం రమేష్ పోటీ చేస్తున్న రాజమహేంద్రవరం, అనకాపల్లి లోక్‌సభ నియోజకవర్గాల్లో 7వ తేదీ ప్రధాని ప్రచారం చేస్తారు. ఆ రోజు సాయంత్రం రాజమహేంద్రవరం పరిధిలోని వేమగిరి సభలో మోదీ ప్రసంగిస్తారు. అదేరోజు రాత్రి అనకాపల్లి పరిధిలోని రాజుపాలెం సభలో పాల్గొంటారు. 8వ తేదీ సాయంత్రం 4 గంటలకు అన్నమయ్య జిల్లా పీలేరులో జరిగే సభలో ప్రధాని మోదీ పాల్గొంటారు. రాత్రి 7 గంటలకు విజయవాడలో ఇందిరాగాంధీ స్టేడియం నుంచి బెంజి సర్కిల్ వరకు మోదీ రోడ్ షో నిర్వహిస్తారు.

## ప్రధాని పర్యటన ఏర్పాట్లపై కూటమి నేతల చర్చలు

**- టీడీపీ జాతీయ కార్యాలయంలో సమావేశమైన నేతలు**

అమరావతి (చైతన్యరథం): ఈ నెల 8న విజయవాడలో జరగనున్న ప్రధాని నరేంద్ర మోదీ రోడ్ షోను విజయవంతం చేసే విషయమై ఎన్డీఏ కూటమి నేతలు గురువారం చర్చించారు. ఈ మేరకు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు ప్రధాని పర్యటన ఏర్పాట్లపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ సీనియర్ నేత, బీజేపీ రాష్ట్ర ఎన్నికల వ్యవహారాల ఇన్‌ఛార్జి సిద్ధార్థ్‌నాథ్ సింగ్ హాజరయ్యారు. విజయవాడలో ఈ నెల 8న జరగనున్న ప్రధాని రోడ్ షో ఏర్పాట్లు, జన సమీకరణ తదితర అంశాలపై మూడు పార్టీల నేతలు చర్చించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెంరఘురాం, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, కొనకళ్ల నారాయణ, కేశినేని చిన్ని, యార్లగడ్డ వెంకట్రావు, జనసేన పార్టీ నేతలు పుసుపులేటి హరి ప్రసాద్, తుమ్మల రామస్వామి, యర్రనాగుల శ్రీనివాస రావు,కోన తాతారావు, నల్లి గోవిందరెడ్డి, తాతంశెట్టి నాగేంద్ర, బండ్రెడ్డి రామకృష్ణ, అమ్మిశెట్టి వాసు, బీజేపీ నేతలు సుజనా చౌదరి, అడ్డూరి శ్రీరామ్, శ్రీనివాసరాజు, చంద్రశేఖర్, సూర్య నారాయణ, సిద్ధిరాజు, తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం

# అయినోళ్లకే పెట్టనోడు..
# అన్నార్తులకు పెడతాడా?

కడప(చైతన్యరథం): 'అహంకారి, సైకో ముఖ్యమంత్రి అయితే రాష్ట్ర పరిస్థితేమిటో ప్రజలకు అర్థమైంది. ఇతన్ని భరించలేక కన్నతండ్రి రాష్ట్రం నుంచి తరిమేశాడు. కన్నతల్లికి తిండి పెట్టనివాడు, తోబుట్టువుకు ఆస్తిలో వాటా ఇవ్వకుండా వేధించిన వాడు.. ప్రజలకు మేలు చేస్తాడా? సంస్కారం లేని విధ్వంసకారుడితో రాష్ట్రం నాశనమైంది. బందిపోటులా మారి రాష్ట్రాన్ని ఊడ్చేశాడు. ఇలాంటి వ్యక్తిని తరిమికొట్టాలి' అని తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ప్రజాగళం ఎన్నికల ప్రచార సభల్లో భాగంగా గురువారం కడపలో భారీ రోడ్ షో నిర్వహించిన అనంతరం, బహిరంగ సభలో మాట్లాడారు. సభకు హాజరైన అశేష జనాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 'కడప రాజకీయం మారుతోంది.గడప గడపలో మార్పు కనిపిస్తోంది. కడప అసెంబ్లీ అభ్యర్థిగా మాధవిరెడ్డి, పార్లమెంటు అభ్యర్థిగా భూపేష్‌రెడ్డిని గెలిపించుకోవాలి. కడప రెడ్డమ్మగా పిలుచుకునే మాధవే, జగన్‌రెడ్డి రౌడీయిజాన్ని అణచివేయడానికి కరెక్ట్ నాయకురాలు' అన్నారు. ఏ నాయకుడినైనా నమ్మి ఓటేస్తే అతను ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలి. ఆదర్శంగా నిలవాలి. కానీ, ఇక్కడి నుంచి గెలిచిన సైకో తీరే వేరు అంటూ సీఎం జగన్‌పై చంద్రబాబు నిప్పులు చెరిగారు.

### ఇసుక సరఫరాను ఉచితం చేస్తా

జూన్ 4 తరువాత ఇసుక మొత్తాన్ని ఉచితం చేసి, ఉపాధికి భరోసాగా ఉంటానని చంద్రబాబు ప్రకటించారు. ఇసుకను వ్యాపారం చేసుకున్న జగన్, రాష్ట్రంలో 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల పొట్ట కొట్టాడన్నారు. రాష్ట్రంలో నాసిరకం మద్యాన్ని పరవళ్లు తొక్కించి కోట్లు సొమ్ము చేసుకున్న జగన్, ప్రజారోగ్యాన్ని ఛిద్రం చేశాడన్నారు. 30వేలమంది మహిళల మాంగాల్యాలు తెంపిన దుర్మార్గుడని అంటూ, మద్య నిషేధం తరువాతగానీ ఓట్లడగనన్న జగన్‌కు ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత ఉందా? అని నిలదీశారు. తాను అధికారంలో ఉన్నపుడు ఛార్జీలు పెంచకుండానే అదనపు విద్యుదుత్పత్తి సాధించామని, జగన్ పాలనలో 9సార్లు ఛార్జీలు పెంచి ప్రజలపై తీవ్ర భారం వేశాడన్నారు. నిత్యావసరాల ధరలు పెరిగాయి. పెట్రోలు, డీజిల్ చార్జీలు పెరిగాయి. చివరకు చెత్తపైనా పన్ను వేశారు.ఎన్నికలకు ముందు నెత్తిన చెయ్యిపెట్టిన జగన్, గద్దెనెక్కిన తరువాత అదే చేతితో ప్రజలను పాతాళానికి అణిచేశాడని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### సమాధానం చెప్పు జగన్..

వివేకా హత్య కేసులో నిందితుడు అవినాష్ చిన్న పిల్లాడని జగన్ వెనుకేసుకు వస్తున్నాడని, పిల్లాడైతే బడికిపోవాలిగానీ పార్లమెంట్‌కు ఎందుకు? అని చంద్రబాబు ప్రశ్నించారు. రావణాసురు, బకాసురుడు, నరకాసురుడు, సైతాన్లందరినీ కలిపితే జగన్ అవుతాడంటూ తీవ్రస్థాయిలో విమర్శించారు. వివేకాను ఎవరు చంపారో ప్రజలకు అర్థమైందని అంటూ, పొరబాటున కడపలో జగన్‌కు ఓటేస్తే ప్రతి ఇంటికీ గొడ్డలి వస్తుందని హెచ్చరించారు. అతనొక నియంత, ప్రజలంతా బానిసలు అన్నట్టు ప్రవర్తిస్తున్న జగన్‌ను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. 'కడప నడిబొడ్డు దేవుని గడపలో నిలబడి సవాల్ చేస్తున్నా. కడప స్టీల్ ప్లాంట్ మూడేళ్లలో పూర్తి చేస్తానన్నావ్. రెండుసార్లు శంకుస్థాపనలు చేశావు గానీ, ఎందుకు పూర్తి చేయలేదు? రాయలసీమలో ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేశావా?' అని నిలదీశారు. రాయలసీమ ద్రోహి





- జగన్‌ను నమ్మితే జీవితాలే గల్లంతు..
- ముగ్గురు మహా రాక్షసుల అంశ.. జగన్
- అవినాష్‌ను వెనకేసుకురావడంలో ఆంతర్యం?
- అంత:పుర రాజకీయం గుట్టు విప్పాలి..
- మూడేళ్లలో పూర్తిచేస్తానన్న స్టీల్‌ప్లాంట్ ఏమైంది?
- సీమలో సామాజిక న్యాయం గొంతునొక్కారు
- జగన్‌ను అణిచేసే కడప రెడ్డమ్మ మాధవే
- ప్రజా జీవితాల్లో వెలుగే మా మేనిఫెస్టో లక్ష్యం
- కడప ప్రజాగళం సభలో చంద్రబాబు ఉద్ఘాటన
- జన సంద్రమైన కడప ప్రజాగళం..

జగన్‌రెడ్డి అంటూ, ప్రజల బలహీనతే ఈ దుర్మార్గుడి బలం అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

### మైనారిటీలకు అన్యాయం జరగదు, నాదీ పూచీ

రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేక ఓటు విడిపోవడానికి వీల్లేదని పవన్‌కల్యాణ్ ముందుకొచ్చారు. మరోవైపు కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రాబోతోంది. రాష్ట్రానికి మేలు జరగాలనే లక్ష్యంతో బీజేపీతో కలిసి నడుస్తు న్నాం. గతంలోనూ బీజేపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాం. ఏ మైనార్టీకైనా అన్యాయం జరిగిందా? ముస్లింలకు ఎలాంటి ఇబ్బందులూ రావని నేను మాటిస్తున్నా. మైనారిటీల సంక్షేమానికి నాది పూచీ అని చంద్రబాబు వివరించారు.2014-19 మధ్య కాలంలో మైనార్టీ రిజర్వేషన్లు కాపాడేందుకు సుప్రీంకోర్టులో పోరాడింది తెలుగుదేశమే. అధికారంలోకి వచ్చాక దాన్ని పూర్తిగా కాపాడుతానని మైనార్టీ సోదరులకు హామీ ఇస్తున్నానన్నారు.

### డ్రామాల జగన్ పనైపోయింది...

గతంలో కోడికత్తి, ఇప్పుడు గులకరాయి. నేను అతనిపై హత్యాయత్నం చేశానని అంటున్నాడు. గొడ్డలితో నరికేసిన నిందితులను మాత్రం పక్కనపెట్టుకుంటాడు. తండ్రి వైఎస్సార్ అంత్యక్రియలు జరగకముందే సీఎం సీటు కోసం దేబిరించిన జగన్, ఎవరైతే తన తండ్రిని మట్టుబెట్టారని ఊరంతా చాటించాడో వాళ్లకు రాజ్యసభ సీటిచ్చాడు. ఇదీ జగన్ కపట రాజకీయం. నా జీవితంలో వెతుక్కుంటే అభివృద్ధి, సంక్షేమం, సుస్థిరా భివృద్ధి కనిపిస్తుంది. కానీ సైకో జీవితమంతా నేరాలు ఘోరాలేనని అంటూ, జగన్ బండారం జనానికి తెలిసిపోయిందని,జగన్ పనైపోయినట్టేనని చంద్రబాబు అన్నారు. నవ రత్నాల ముసుగులో నవ మాఫియాలను నిర్వహిస్తూ, శవ రాజకీయాలు చేస్తున్న జగన్ రాష్ట్రానికి అవసరమా? అని బాబు ప్రశ్నించారు. ఇడుపులపాయలో 360 ఎకరాలు పేదల భూముల్ని కొట్టేసింది మీ కుటుంబం కాదా? అనంతపురంలో లేపాక్షి పేరుతో 10 వేల ఎకరాలు, వాన్ పిక్ పేరుతో 26 వేల ఎకరాలు కబ్జా చేసింది నువ్వుకాదా. ఇప్పుడు ప్రజల్లోకి వచ్చి శ్రీరంగనీతులు చెబుతున్నాడు. జగన్ రెడ్డి మీభూములపై కన్నేశాడు.గెలిస్తే ఎవ్వరి భూములనూ వదలడు అని చంద్రబాబు ప్రజలను హెచ్చరించారు.

### ప్రజల జీవితాల్లో వెలుగే లక్ష్యం

రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు తీసుకురావడమే లక్ష్యంగా కూటమి మేనిఫెస్టో రూపొందించామని చెబుతూ, సూపర్ సిక్స్ పథకాలు, బీసీ డిక్లరేషన్‌తో అద్భుత ఫలితాలు అందుకోగలమని చంద్రబాబు స్పష్టం చేశా రు. సంపద సృష్టిద్వారా సిసలైన సంక్షేమం, అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా కూటమి అడుగులేస్తోందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాయలసీమలో ఒక్క బలిజకైనా సీటిచ్చాడా? అనిజగన్‌ను నిలదీస్తూ..సామాజిక న్యాయం అంటూనే జగన్‌రెడ్డి దగాకు పాల్పడ్డాడని ఎద్దేవా చేశారు.

### ఏంటీ అంత:పుర రాజకీయాలు?

జగన్‌రెడ్డి వదిలిన బాణం రివర్స్ అయ్యింది. మరో చెల్లి, తండ్రి హంతకులను అరెస్ట్ చేయమంటూ రోడ్డెక్కింది. ఇది వాళ్ల కుటుంబ సమస్యే. కాని, మనపైకి నెట్టాలని చూస్తే సహించేది లేదని చంద్రబాబు అన్నారు. చదువుకుని కలం పెట్టుకుని తిరిగే వ్యక్తి భూపేష్ రెడ్డి. గొడ్డలి పెట్టుకుని తిరిగే నరహంతకుడు అవినాశ్‌రెడ్డి. ఇద్దరిలో ఎవరి తరఫున ఉంటారో ఆలోచించుకోండి అంటూనే.. యువకుడు, విద్యావంతుడు భూపేష్‌రెడ్డిని పార్లమెంటుకు పంపించే బాధ్యత తీసుకోవాలన్నారు. జగన్‌రెడ్డిని అవినాష్ రెడ్డి ఆటాడిస్తున్నాడని అంటూ, ఏంటీ చిదంబర రహస్యం? ఏంటీ అంత:పుర రాజకీయాలు? అని చంద్రబాబు చమత్కారంగా ప్రశ్నించారు. కడపలో ముగ్గురు మారీచులున్నారు. ఒక ఎమ్మెల్యే, ఒకరు మేయర్, మరొకరు రవీంద్ర నాథ్‌రెడ్డి. వీరంతా ఏకమై కడపను నాశనం చేస్తున్నారు. ఆలోచించి ఓటేయండి. ల్యాండ్ శ్యాండ్ మైనింగ్ సెటిల్మెంట్లతో జిల్లాను కబ్జా చేస్తున్నారు. మంత్రి తమ్ముడు షాడో మంత్రిగా వ్యవహరిస్తూ.. ప్రభుత్వ భూముల్లో వెంచర్లు వేసి అమ్మేస్తున్నారు. చలమారెడ్డి కొండను అనకొండలా మింగేశారు. దర్గా భూములు, వక్ఫ్ బోర్డు భూముల్ని కబ్జా చేస్తున్నారు. దేవుడి భూములు కబ్జా చేసిన వారిని ఉపేక్షించేది లేదు. ప్రతి గజం వెనక్కి రప్పిస్తానని చంద్రబాబు హెచ్చరించారు.

### నియోజకవర్గ సమస్యలు పరిష్కరిస్తా

నియోజకవర్గంలో తాగునీరు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. వంద రోజుల్లో గంజాయి రహిత రాష్ట్రంగా తయారు చేస్తానని, ఉపాధి కల్పన కోసం కడప ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ అభివృద్ధి చేస్తానన్నారు. కడప విమానాశ్రయాన్ని పున:ప్రారంభిస్తానన్నారు. నీళ్లున్నాయి. భూములున్నాయి. కడపకు పరిశ్రమలు తెచ్చి ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకుంటానని ప్రామిస్ చేశారు. రిమ్స్‌లో మెరుగైన సదుపాయాలు కల్పిస్తానన్నారు. ప్రతి పేదవారికి ఇల్లు కట్టించి ఇస్తానని, బుగ్గవంక ప్రాంతాన్ని సుందరీకరణ పనులు వీలైనంత త్వరగా చేయిస్తానన్నారు. నియోజకవర్గ సమస్యలన్నీ పరిష్కరించి కడప గడపలో అభివృద్ధికి బాటలు వేస్తానని చంద్రబాబు నాయుడు వరాలిచ్చారు. కూటమి అభ్యర్థులను గెలిపించి, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సహకరించాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.







చైతన్యరథం

## రెండు మేనిఫెస్టోలు - విభిన్న రీతులు

# పేదలు, ప్రజలకు ఏది ఎక్కువ ఉపయోగం?

- ఐదేళ్లు అధికారంలో ఉన్నా నిస్సారంగా వైసీపీ మేనిఫెస్టో
- మళ్లీ అధికారంలోకి వస్తే అదనంగా ఏమీ చేయలేమన్న ముఖ్యమంత్రి
- పలు కులాలు, వర్గాలు, రంగాల అభివృద్ధికి స్పష్టమైన బాటలు చూపిన కూటమి మేనిఫెస్టో
- పేదల సంక్షేమానికి అండగా ఉంటామన్న స్పష్టమైన హామీ
- నెలవారీ పింఛన్‌లో భారీ పెంపు:75 శాతం లబ్దిదారులకు పదేళ్లు ముందుగానే పింఛన్
- నేటి అవసరాలు, రేపటి ఆకాంక్షలను తీర్చే విధంగా కూటమి మేనిఫెస్టో
- సంక్షేమం, అభివృద్ధి పట్ల కూటమి, వైసీపీల భిన్న దృక్పథాలను వెల్లడించిన మేనిఫెస్టోలు

రాష్ట్రంలో ఎన్నికల పోలింగ్‌కు దాదాపు రెండు వారాలకు ముందు ప్రతిపక్ష కూటమి, అధికార వైసీపీ పార్టీలు తమ తమ ఎన్నికల మేనిఫెస్టోలను ప్రజలముందుంచాయి. ఎన్నికల ప్రచారానికి మిగిలిన 8 రోజుల్లో తమ తమ హామీలను ప్రజల వద్దకు తీసుకుపోవటానికి ఇరుపక్షాలు తీవ్రంగా శ్రమిస్తాయి. వాటిపై విస్తృతంగా చర్చ జరిగి తమకేది ఎక్కువ మేలు చేస్తుందో ప్రజలు నిర్ణయించుకునేలా వివిధ పార్టీలు తమ ప్రచారాన్ని విస్తృతం చేస్తాయి.

ఎన్నికల మేనిఫెస్టోలు సామాజిక,ఆర్థిక, రాజకీయ అంశాలతో ముడిపడిన ప్రజల అభ్యున్నతిపట్ల ఆయా పార్టీల ఆలోచనలను, విధానాలను వెల్లడిస్తాయి. తమ అనుభవాల నేపథ్యంలో,తమ ఆశలు, ఆకాంక్షల ప్రాతిపదికన ఓటర్లు వివిధ పార్టీల మేనిఫెస్టోలను పరిశీలించి తమకు ఏది ఉపయోగ కరమో తేల్చుకుంటారు. ఈ నేపథ్యంలో కూటమి ఉమ్మడి మేనిఫెస్టో, అధికార వైసీపీ ఎన్నికల ప్రణాళిక లను వాటిలోని ప్రధాన అంశాల ఆధారంగా విశ్లేషిద్దాం.

### 1 సామాజిక భద్రతా పింఛన్లు

**కూటమి మేనిఫెస్టో :**

ఎ. నెలవారీ పింఛన్‌ను రూ.3 వేల నుంచి రూ.4లకు పెంపు; ఏప్రిల్ 24 నుండి చెల్లింపు

బి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీలకు 50 ఏళ్లకే పింఛన్.

**వైసీపీ మేనిఫెస్టో :**

ఎ. ప్రస్తుత పింఛన్‌ను జనవరి 1, 2028న రూ.250 పెంచుట; సంవత్సరం తరువాత మరో రూ.250 పెంపు.

**విశ్లేషణ:** గత ఐదేళ్లలో పింఛన్లను కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే పెంచిన వైసీపీ ప్రభుత్వం, దాన్ని కేవలం మరో రూ.250 పెంచటానికి తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అవ్వాతాతలు మరో మూడున్నరేళ్లు వేచి ఉండాలని స్పష్టం చేసింది. అనునిత్యం ధరలు పెరుగుతున్నా మరో మూడున్నరేళ్లు నెలవారీ పింఛన్ పెంచను అనటం పేదలకు ద్రోహం చేయటం కాదా? వారి బ్రతుకులను మరింత భారం చేయటంకాదా? వైసీపీ మేనిఫెస్టో ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీలకు చెందినవారు పింఛన్ కోసం మరో పదేళ్లు వేచివుండాలి. పేదల ఇక్కట్లు, పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకొని పింఛన్‌ను నెలకు వెయ్యి రూపాయలు పెంచుతామని కూటమి హామీ ఇస్తే.. అది నా వల్ల కాదని చేతులెత్తేసిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పేదలపట్ల తనకు చిత్తశుద్ధి లేదని తమ మేనిఫెస్టో ద్వారా మరోసారి వెల్లడించుకున్నారు. పింఛన్ల అర్హత వయసును వివిధ వర్గాలకు 50 ఏళ్లకే కుదించి, రాష్ట్రంలో దాదాపు 75 శాతం పింఛనుదారులకు ప్రస్తుతానికంటే పదేళ్లు ముందుగానే పింఛన్ ఇస్తామని కూటమి స్పష్టం చేసింది. ఈ విధంగా పేదలపట్ల విభిన్న వైఖరులను కూటమి, వైసీపీ మేనిఫెస్టోలు వెల్లడించాయి.

### 4 బీసీల సంక్షేమం

**కూటమి మేనిఫోస్టో :**

ఎ. ఇరవై ఐదు విస్పష్ట హామీలు, ప్రతిపాదనలతో కూటమి మేనిఫెస్టో వెనుకబడిన తరగతుల సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేసింది.

బి. ఐదేళ్లలో రూ.1.5 లక్షల కోట్ల ప్రత్యేక వ్యయం

సి. బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం

డి. ప్రత్యేక చర్యల ద్వారా రాజకీయ అధికారంలో భాగస్వామ్యం కల్పించటం; స్థానిక సంస్థల్లో తిరిగి 34 శాతం రిజర్వేషన్.

ఇ. స్వయం ఉపాధికి ఐదేళ్లలో రూ.10 వేల కోట్ల వ్యయం

ఎఫ్. రూ.5వేల కోట్లతో ఆదరణ పథకం పునరుద్ధరణ

జి. తొమ్మిది బీసీ కులాల సాధికారతకు వృత్తుల ఆధారంగా చర్యలు

**వైసీపీ మేనిఫెస్టో :**

ఎ. కొత్త పథకాలుగానీ, రాశి లబ్ధిలో ఏమాత్రం పెంపుగానీ లేదు.

బి. మత్స్యకారులు చేనేత, నాయిబ్రాహ్మణులకు ప్రస్తుతం ఉన్న పథకాల గురించే ప్రస్తావించారు.

**విశ్లేషణ:** రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న వెనుకబడిన తరగతుల వారి సాధికారిత, అభివృద్ధి పట్ల కూటమి, ముఖ్యమంత్రి దృక్పథాల్లో భిన్నత్వం వారి మేనిఫెస్టోల్లో స్పష్టంగా వెల్లడైంది. కూటమి బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ ప్రకటించి వివిధ కుల వృత్తులవారికి వారి అవసరాల మేరకు సహాయ పథకాలను వెల్లడించింది. రాజకీయ అధికారంలో బీసీల భాగస్వామ్యాన్ని భారీగా పెంచే ఉద్దేశాన్ని సవివరంగా తెలియజేసింది. ఈ వర్గం సంక్షేమానికి రానున్న ఐదేళ్లలో భారీస్థాయిలో నిధులు వెచ్చిస్తామని తెలిపింది. గత ఐదేళ్లుగా వైసీపీ గణం బీసీలపై నిరంతర దాడులతో పలువురి హత్యకు కారణమయ్యారు. ఈ విషయం తీవ్రత దృష్ట్యా అట్టి దుర్మార్గులపై తగు విచారణలు చేపట్టి వారిని శిక్షిస్తామని కూటమి ప్రకటించి.. బీసీలపై దాడులను ఎట్టి పరిస్థితుల్లో సహించలేమనే తమ వైఖరిని స్పష్టం చేసింది. దీనికి భిన్నంగా వైసీపీ మేనిఫెస్టో బీసీల సంక్షేమం గురించి మొక్కుబడిగా ప్రస్తావించి రానున్న ఐదేళ్లలో వారి ప్రగతి, రక్షణల కోసం ఎటువంటి కొత్త నిర్దిష్ట ప్రకటనలు చేయకుండా బీసీల పట్ల తమ చిత్తశుద్ధి రాహిత్యాన్ని వెల్లడించుకుంది.

### 2 యువత సంక్షేమం

**కూటమి మేనిఫెస్టో :**

ఎ. రానున్న ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు/ నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి

బి. మెగా డీఎస్సీ, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్

సి. దేశంలోనే మొదటిసారిగా స్కిల్ సెన్సస్ (నైపుణ్యాల స్థాయి సర్వే)

డి. నైపుణ్యాభివృద్ధి ప్రోత్సాహకానికి చర్యలు.

**వైఎస్ఆర్ మేనిఫెస్టో :**

ఎ. స్కిల్ డెవలప్‌మెంట్‌తో పాటు నైపుణ్య శిక్షణ పొందే అమ్మాయిలకు నెలకు రూ.3,000, అబ్బాయిలకు రూ. 2,500 స్టైఫెండ్.

**విశ్లేషణ:** గత ఐదేళ్ల జగన్ పాలనలో కొత్త పెట్టుబడులు రాకపోగా ఉన్న పరిశ్రమలు రాష్ట్రాన్ని వదలి పారిపోవడంతో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కనుమరుగై రాష్ట్ర యువత తీవ్ర నైరాశ్యానికి గురై గంజాయి, మాదకద్రవ్యాల బారిన పడ్డారు. దేశంలోనే అత్యధికంగా నిరుద్యోగ యువత రాష్ట్రంలో 24 శాతం ఉన్నా ముఖ్యమంత్రి ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న స్కిల్‌డెవలప్‌మెంట్ గురించే తమ మేనిఫెస్టోలో ప్రస్తావించారు. చదువుకొని తల్లిదండ్రులకు భారమైన యువతకు కొంతమేరకైనా ఊరట కలిగించటానికి ఎటువంటి ప్రత్యక్ష సహాయం ప్రకటించలేదు. పైగా కూటమి హామీ అయిన నిరుద్యోగ భృతిని హేళన చేస్తూ మాట్లాడారు. యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంచటానికి రాష్ట్రస్థాయిలో స్కిల్ సెన్సస్ చేపట్టి దాని ఆధారంగా స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేపడతామని కూటమి స్పష్టం చేసింది. ఇటువంటి ఆలోచన ముఖ్యమంత్రి చేయలేదు. నవ సమాజ నిర్మాణానికి కీలకమైన యువత పట్ల కూటమిది సానుకూల దృక్పథం అని.. వైసీపీది అందుకు పూర్తి విరుద్ధమని రెండు మేనిఫెస్టోలు వెల్లడించాయి.

### 5 వ్యవసాయం

**కూటమి మేనిఫెస్టో :**

ఎ. ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.20 వేల పెట్టుబడి సాయం

బి. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు,అన్ని సంక్షేమ పథకాల అమలు

సి. రైతు కూలీలకు ప్రత్యేక కార్పొరేషన్/ రాయితీలు సంక్షేమ పథకాల అమలు

డి. 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రోత్సాహం

ఇ. సాగునీటి ప్రాజెక్టుల సత్వర నిర్మాణం

**వైసీపీ మేనిఫెస్టో :**

ఎ. రైతులకు ఇచ్చే ఆర్థిక సాయాన్ని రూ.13,500 నుంచి రూ.16,000కు పెంపు

**విశ్లేషణ:** రేయింబవళ్లు శ్రమించినా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి విధానాలతో గత ఐదేళ్లుగా తీవ్ర కష్టాలుపడిన రాష్ట్ర రైతాంగం ఆత్మహత్యల్లో దేశంలో మూడోస్థానంలో ఉండే అపకీర్తిని మూటగట్టుకుంది. ఈ నేపథ్యంలో రైతన్నల మేలు కోసం కూటమి పలు చర్యలను, విధానాలను ప్రకటిస్తూ రైతులకు ప్రస్తుతం ప్రతి యేడాది అందుతున్న రూ.13,500 సాయాన్ని మరో రూ.6,500 పెంచుతామని ప్రకటించింది. ఇది వైసీపీ అధికారంలోకి వస్తే పెంచుతామన్న సాయం కంటే రూ.4,000అధికం. వైసీపీ మేనిఫెస్టోలో అరకొరగా అమలైన పథకాలను మాత్రమే పునరుద్ఘాటించారు. గత కొన్ని సీజన్లుగా సాగులో ఉన్న భూమి విస్తీర్ణం,వ్యవసాయ ఉత్పత్తి క్రమేణ తగ్గుతూ వచ్చినా దీని నివారణకు చేపట్టే చర్యలను ప్రకటించే కనీస బాధ్యతను కూడా వైసీపీ మేనిఫెస్టోలో విస్మరించారు.

### 3 మహిళా సంక్షేమం

**కూటమి మేనిఫెస్టో :**

ఎ. ప్రతి మహిళకు నెలకు రూ.1500 (19-59 సంవత్సరాల వయసున్నవారికి)

బి. పిల్లలను బడికి పంపే తల్లులకు ఎటువంటి నిబంధనలు లేకుండా ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ.15 వేలు చొప్పున అందరి పిల్లలకు సాయం.

సి. మహిళల ఆరోగ్యం కోసం ప్రతి ఇంటికి ఏడాదికి 3ఉచిత గ్యాస్ సిలిండర్లు

డి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

ఇ. డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీ రుణాల పరిమితిని రూ.3 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంపు.

**వైసీపీ మేనిఫెస్టో**

ఎ. ప్రస్తుతం అమలులో ఉన్న కార్యక్రమాల ద్వారా లభించే లబ్ధిలో ఎటువంటి పెంపు ఉండదు.

**విశ్లేషణ:** కూటమి మేనిఫెస్టోలో ఎటువంటి షరతులులేకుండా అర్హులైన మహిళలకు నెలకు రూ.1500చొప్పున రానున్న ఐదేళ్లలో ప్రతి మహిళకు మొత్తం రూ.90వేలు సాయం చేస్తామని హామీఇచ్చారు. ప్రతి ఇంటికి కనీసంగా ఇద్దరు మహిళలున్నా మొత్తం రూ.లక్షా 80వేల లబ్ధి ప్రతి కుటుంబానికి చేకూరుతుంది. అదేరీతిన ప్రతి కుటుంబంలో కనీసంగా ఇద్దరు చదువుకునే పిల్లలున్నా సంవత్సరానికి రూ.30వేలు చొప్పునరానున్న ఐదేళ్లలో అదనంగా రూ.లక్షా 50 వేలు సాయం లభిస్తుంది. రానున్న ఐదేళ్లలో మొత్తం 15ఉచిత గ్యాస్ సిలిండర్ల ద్వారా కనీసంగా మరో 15వేల సహాయం. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా నెలకు కనీసంగా వెయ్యి రూపాయల చొప్పున మరో 60వేల అదనపు లబ్ధి. దీనికి భిన్నంగా జగన్‌రెడ్డి కేవలం అమ్మఒడి కింద రూ.2వేల అదనపు సాయాన్ని మాత్రమే ఇస్తామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో డ్వాక్రా సంఘాలకు శ్రీకారం చుట్టి ఒక మహిళా ఉద్యమంగా తీర్చిదిద్దిన చంద్రబాబు డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాల పరిమితిని ప్రస్తుతమున్న రూ.3లక్షల నుండి రూ.10లక్షల వరకు పెంచుతామని ప్రతిపాదించి వారికి భారీస్థాయిలో అండగా ఉంటానని భరోసానిచ్చారు. మహిళల పట్ల మొసలి కన్నీరు కార్చే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తన తాజా ఎన్నికల ప్రణాళికలో తమ అసలురంగుని ప్రదర్శించుకున్నారు.

### 6 వైద్యం, ఆరోగ్యం

**కూటమి మేనిఫెస్టో :**

ఎ. దేశంలోనే మొదటిసారిగా రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా

**వైసీపీ మేనిఫెస్టో :**

ఎ. ప్రస్తుతం అమలులో ఉన్న ఆరోగ్యశ్రీ ద్వారా రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యాన్ని కొనసాగిస్తాం.

**విశ్లేషణ:** గత ఐదేళ్లుగా అధ్వాన్నంగా మారిన ఆరోగ్యశ్రీ వైద్య సేవల పరిస్థితిని రాష్ట్ర ప్రజలు ప్రత్యక్షంగా గమనించారు. భారీగా ప్రభుత్వ బకాయిలు పేరుకుపోవడంతో పలు నెట్‌వర్క్ ఆసుపత్రులు రోగులకు చికిత్సలు, వైద్యసేవలు తిరస్కరించటం పరిపాటి అయింది. గిరిజన ప్రాంతాల్లో సరైన రవాణా, వైద్య సదుపాయాలు లేక రోగులను, బాలింతలను డోలీల్లో మోసుకురావాల్సిన పరిస్థితి.. దారిలోనే కొందరు మరణించడం వంటి దుర్ఘటనలు నిత్యకృత్యమయ్యాయి. ఆరోగ్యశ్రీ కింద రూ.25లక్షల వరకు ఉచిత వైద్యాన్ని అందిస్తున్నామన్న జగన్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటిదాక ఎంతమందికి ఆ మేరకు ఉచిత సేవలందించారో వెల్లడించకపోవడంతో ఈ పథకం అమలు తీరు పూర్తి సందేహాస్పదమైంది. చిన్న చిన్న బిల్లులే జగన్‌రెడ్డి ప్రభుత్వం ఆసుపత్రులకు చెల్లించలేక చేతులెత్తేస్తే.. రూ.25 లక్షల మేరకు బిల్లుల చెల్లింపుపై పూర్తి అనుమానంతో నెట్‌వర్క్ ఆసుపత్రులు ఆమేరకు సేవలు అందించిన దాఖలాలు లేవని సర్వత్రా వినపడుతోంది. ఈ నేపథ్యంలో కూటమి ప్రతిపాదించిన ఆరోగ్యబీమా అత్యుత్తమ సదుపాయమని, దీంతో అనారోగ్యం పాలైన వారిలోనూ, ఆసుపత్రుల వారిలోను పూర్తి భరోసా ఏర్పడి అవసరమైన వైద్య సేవలు సరైన సమయంలో అందుతాయి.

*ఈ విధంగా వైసీపీ మేనిఫెస్టో ముఖ్యమంత్రి గత ఐదేళ్ల వైఫల్యాలను, తద్వారా రానున్న ఐదేళ్లలో సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పట్ల జగన్‌రెడ్డి నిస్సహాయతను స్పష్టం చేయగా.. పలు వర్గాల సంక్షేమం, ప్రగతి కొరకు అదనపు సాయంతో కూడిన విస్పష్ట పథకాలు, విధానాలతో కూటమి ఉమ్మడి మేనిఫెస్టో ప్రజల నేటి అవసరాలు, రేపటి ఆకాంక్షలను నెరవేర్చే విధంగా ఉందని విశ్లేషకుల తీర్పు.*

# జరుగు జగన్ జరుగు...
# నెలలో ప్రజా ప్రభుత్వం వస్తోంది

- 5కోట్ల ఆంధ్రులు గర్వించేలా అమరావతి రాజధాని నిర్మిస్తాం
- అప్పుడు బాబాయి శవం... ఈసారి ఎవరి శవం లేస్తుందో
- టైమ్, డేట్ ఫిక్స్ చేయి... ఎవరు ముసలోడో తేల్చేద్దాం
- చిత్తూరు జిల్లాను క్యాన్సర్‌లా పీడిస్తున్న పెద్దిరెడ్డి కుటుంబం
- చంద్రగిరి యువగళం సభలో టీడీపీ యువనేత నారా లోకేష్



చంద్రగిరి(చైతన్యరథం): చంద్రగిరిలో నేను పాదయాత్ర చేసినప్పటి నుంచి ఇక్కడ మార్పు వచ్చింది.. యువగళం సభతో వాతావరణం మారిపోయింది.. జరుగు జగన్ జరుగు... నెలలో వచ్చేది ప్రజా ప్రభుత్వమేనని టీడీపీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ అన్నారు. చంద్రగిరిలో గురువారం జరిగిన యువగళం సభకు ప్రముఖ ఔత్సాహిక పారిశ్రామికవేత్త, 30కి పైగా నూతన ఆవిష్కరణలు చేసిన డాక్టర్ పవన్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సభలో లోకేష్ మాట్లాడుతూ.... జగన్ మన జీవితాలతో మూడుముక్కలాట ఆడి రాష్ట్రాన్ని నాశనం చేశారని మండిపడ్డారు. మూడు రాజధానుల విషయంలో దక్షిణాఫ్రికాను ఆదర్శంగా తీసుకున్నారు. విశాఖలో ఒక్క వ్యక్తి బతికేదానికి రూ.500 కోట్లు పెట్టి ప్యాలెస్ కట్టారు. అదే డబ్బు పెడితే వేలమంది నిరుపేదలకు ఇళ్లు కట్టించొచ్చు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ప్రభుత్వం రాగానే అమరావతి పనులు ప్రారంభిస్తాం. 5కోట్ల ఆంధ్రులు గర్వించేలా అమరావతి రాజధానిని నిర్మిస్తాం. ఈ మధ్య సైకో జగన్ చంద్రబాబును ముసలి వాడంటూ హేళన చేస్తున్నారు. టైమ్, డేట్ ఫిక్స్ చేయండి, నేను చంద్రబాబును తీసుకువస్తా. తిరుమల కొండ నువ్వు ముందు ఎక్కుతావా, చంద్రబాబు ఎక్కుతారా చూద్దాం. ఎవరు ముసలోడో ప్రజలే తేలుస్తారు. 10 కి.మీ.ల దూరానికి హెలికాప్టర్‌లో వెళ్లేవాడు, బస్ నుంచి స్టూలు లేకుండా దిగలేని వాడు, అయిదేళ్లుగా ప్యాలెస్ నుంచి బయటకు రాని ముసలోడు జగన్. చంద్రబాబు పాలనలో రాష్ట్రం పెట్టుబడులు, సంక్షేమంలో నెం.1గా ఉంటే...సైకో పాలనలో గంజాయి, డగ్స్, బూమ్ బూమ్, ఆంధ్రా గోల్డ్, కోడికత్తి, గులకరాయిలో నెం.1గా నిలిపారు. రాష్ట్రానికి చెందిన కంపెనీలను ఇతర రాష్ట్రాలకు తరిమేయడంలో, పన్నుల బాదుడు, ధరల పెంపులో జగన్ రాష్ట్రాన్ని నెం.1గా నిలిపారు. ఇటీవల ఆయనపై ఎవరో ఇంపోర్టెడ్ గులకరాయి వేశారంట. నాకు కూడా బాధేసింది. అయితే అది విచిత్రంగా జగన్‌తో పాటు వెల్లంపల్లి రెండుకళ్లకు తగిలి పక్కన ఉన్న మరో ముగ్గురికి తగిలిందట. ఇదంతా డ్రామా. గతంలో కోడికత్తి డ్రామా రాష్ట్రప్రజలంతా చూశారు. అప్పుడు కడపలో బాబాయి శవం లేచింది. ఇప్పుడు తాడేపల్లి కొంపనుంచి ఎవరి శవం లేస్తుందోనని నాకు భయంగా ఉంది. తల్లి, చెల్లికి న్యాయం చేయలేనివాడు రాష్ట్రంలో మహిళలకు ఏం న్యాయం చేస్తాడో ప్రజలంతా ఆలోచించాలని లోకేష్ అన్నారు.

## రాష్ట్రానికి తీరని నష్టం

గత ప్రభుత్వంలో ఉద్యోగాల కల్పన బాధ్యతగా భావించి 15లక్షల కోట్ల పెట్టుబడులు, 35 లక్షల ఉద్యోగాలు కల్పించేలా ఒప్పందం చేసుకున్నాం. 2 డిఎస్సీ నోటిఫికేషన్‌లు ఇచ్చి 32వేల టీచర్ ఉద్యోగాలు భర్తీచేశాం. టీడీపీ ప్రభుత్వాల హయాంలో 1.5లక్షల టీచర్ ఉద్యోగాలు కల్పిస్తే, రాష్ట్రంలో మిగిలిన అందరు సిఎంలు కేవలం 80వేల టీచర్ పోస్టులు మాత్రమే భర్తీచేశారు. వైసిపి వచ్చాక 2.3 లక్షల పోస్టులు భర్తీచేస్తామన్నారు, వాస్తవంలో భర్తీచేసింది సున్నా. ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా ఇవ్వలేదు. జగన్ విధ్వంసక పాలనలో పిపిఎలు రద్దు చేశారు, అమర్ రాజా, రిలయన్స్, హెచ్ఎస్‌బిసి తరలిపోయాయి. రాష్ట్రంలో అత్యధిక పన్ను కట్టే అమర్‌రాజా కంపెనీపైకి పొల్యూషన్, లేబర్ డిపార్ట్‌మెంట్, అన్ని ఏజన్సీలను పంపి వేధించారు. దీంతో అమర్‌రాజా లిథియమ్ యూనిట్ తెలంగాణాకు వెళ్లింది. అదే ఇక్కడ పెట్టుబడి పెట్టి ఉంటే 20వేల ఉద్యోగాలు వచ్చేవి. జగన్ వచ్చాక పీజీ ఫీజు రీయింబర్స్‌మెంట్, విదేశీ విద్యరద్దు చేశారు. జగన్ కూతుళ్లు విదేశాల్లో చదువుతున్నారు. పేదల పిల్లలు చదవకూడదా? ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి సంతకం మెగా డిఎస్సీపైనే. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఇస్తాం. ప్యూన్ నుంచి గ్రూప్ 1 వరకు ఓకే నోటిఫికేషన్ ఇస్తాం. బాబు సూపర్ -6 లో భాగంగా అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం, ఉద్యోగం వచ్చేవరకు 3వేల నిరుద్యోగ భృతి ఇస్తామని లోకేష్ చెప్పారు.

## పోలవరం, హంద్రీ-నీవా పూర్తిచేస్తాం

చిత్తూరు జిల్లాకు జీవనాడి హంద్రీనీవా ప్రాజెక్టును చంద్రబాబు 90శాతం పూర్తిచేశారు. ముందు హంద్రీ నీవా పనులు పూర్తిచేస్తాం. పోలవరం పెండింగ్ పనులు కూడా అధికారంలోకి వచ్చాక పూర్తిచేస్తాం. సిమెంటు, ఇసుక ధరల వల్ల నిరుపేద కుటుంబాలు ఇళ్లు కట్టే పరిస్థితి లేదు. మెరుగైన టెక్నాలజీతో ఇళ్లు కట్టించి పేదలకు ఇంటి తాళాలు అందజేసే బాధ్యత నాది. కనీసం రోడ్లపై గుంతలు కూడా పూడ్చలేని ప్రభుత్వం సైకో జగన్ ప్రభుత్వం. పరిశ్రమల గురించి అడిగితే కోడిగుడ్డు కథలు చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే విశాఖపట్నంకు ఐటి పరిశ్రమలు తెస్తాం. జోహో తెచ్చింది మేమే. నెలలో ప్రభుత్వం మారుతుంది. మళ్లీ ఐటి పరిశ్రమలు తెచ్చి ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత నాది. జగన్ ప్రభుత్వం హైస్కూళ్లు, హాస్పటల్స్ వద్ద మద్యం దుకాణాలు పెట్టారు. టార్గెట్లు ఇచ్చి అమ్మిస్తున్నారు. జగన్ మద్యం విషం కన్నా ప్రమాదం. పాత మద్యం విధానం తెస్తాం. క్వాలిటీ మద్యం తెస్తాం, మద్య నియంత్రణ చేస్తాం. టిసిఎల్ పరిశ్రమ వల్ల 20వేల మందికి ఉద్యోగాలు వచ్చేవి. బడాచోర్ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే చైనీస్ ఉద్యోగులను కిడ్నాప్ చేశారు. ఇలాంటివారితో ఉద్యోగాలు ఎలా వస్తాయి? అధికారంలోకి వచ్చాక మళ్లీ చిత్తూరు కేంద్రంగా పెట్టుబడులు, పరిశ్రమలు తెస్తాం. ఎలక్ట్రానిక్ రంగాన్ని ప్రోత్సహిస్తాం. ఉద్యోగాలిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## మిషన్ రాయలసీమతో కష్టాలు తీరుస్తాం!

రాయలసీమలో 6చోట్ల మినహా అన్ని నియోజక వర్గాల్లో పాదయాత్ర చేశాను. కడప జిల్లా దాటే సమయంలో మిషన్ రాయలసీమను ప్రకటించా. మొదటి హామీ రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటా. మొక్క నుంచి మార్కెటింగ్ వరకు రైతులకు సాయం చేస్తాం. 90శాతం సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ ఇస్తాం. జగన్ పాలనలో పాడిరైతులు కూడా తీవ్రంగా నష్టపోయారు. పాడి రంగానికి పూర్వవైభవం తెస్తాం. రాయలసీమను మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా తీర్చిదిద్దుతాం. అనంతపురంలో ఆటోమొబైల్ పరిశ్రమలు తెస్తాం. కడప జిల్లాను స్పోర్ట్స్‌హబ్‌గా తీర్చిదిద్దుతాం. పర్యాటక కేంద్రంగా రాయలసీమను తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటాం. గత చంద్రబాబు ప్రభుత్వంలో చిత్తూరుజిల్లా.. షామి, బ్లూస్టార్, టిసిఎల్ టివి, వాషింగ్ మెషన్లు, ఏసీ తయారీ యూనిట్లు, సెట్‌టాప్ బాక్సుల తయారీతో మేడిన్ చిత్తూరు జిల్లాగా ఖ్యాతిగడించింది. టిడిపి అధికారంలో ఉన్నపుడు టీసిఎల్, జోహో, కియా, ఫ్యాక్స్ కాన్, సెల్ కాన్, డిక్సన్ వంటి వందల పరిశ్రమలు చిత్తూరుజిల్లాకు వచ్చాయి. ఆ పరిశ్రమల్లో ఇప్పుడు 50వేలమంది పనిచేస్తున్నారు. శాసనమండలి సాక్షిగా టిడిపి హయాంలో ఆరులక్షల ఉద్యోగాలు ఇచ్చామని వైసీపీ మంత్రే ఒప్పుకున్నారు. ప్రజాప్రభుత్వం వచ్చాక అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తాం. ఇంక్యుబేటర్ , మార్కెట్ లింకేజి విధానం తెస్తాం. అయిదేళ్లలో మ్యానుఫ్యాక్చరింగ్ రంగం, ఐటి, పోర్టులు అభివృద్ధి చేస్తాం. ఏపీని ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదద్దడమే మా లక్ష్యం అని లోకేష్ ఉద్ఘాటించారు.

## ప్రతి గడపకు తాగునీరు

రాయలసీమలో ప్రతిఇంటికీ కుళాయి ద్వారా తాగునీరు అందించే బాధ్యత తీసుకుంటా. మేం వచ్చాక బిందెలు పట్టుకుని తిరిగే రోజులు పోతాయి. నంద్యాల, కర్నూలుకు చాలా తేడా ఉంది. నంద్యాల సస్యశ్యామలంగా ఉంది, కర్నూలులో వలసలు ఎక్కువగా ఉన్నాయి. వందలమంది ఇతర ప్రాంతాలకు పనులకు వెళ్తున్నారు. మ్యానిఫెస్టోలో సాగునీటి ప్రాజెక్టుల్లో మొదటి ప్రాధాన్యత కర్నూలు పార్లమెంటుకే ఇస్తాం. అయిదేళ్లలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తాం. ఆలూరు నియోజకవర్గంలో 5 నుంచి 7 కి.మీ.లు నీటి కోసం వెళ్తున్నారు. అనాడే చంద్రబాబుకి ఫోన్ చేసి చెప్పా. చంద్రబాబు సిఎంగా ఉన్నపుడు దామాషా ప్రకారం కార్పొరేషన్లకు నిధులు కేటాయించారు. ఎస్సీ కార్పొరేషన్ ను బలోపేతం చేశారు. జెసిబిలు, టిప్పర్లకు సబ్సిడీలు ఇచ్చారు. ఈ ప్రభుత్వం వచ్చాక రద్దుచేసింది. మళ్లీ అధికారంలోకి వచ్చాక దామాషా ప్రకారం ఉపకులాల వారీగా నిధులు కేటాయిస్తాం, కార్పొరేషన్లను బలోపేతం చేస్తాం. పేదరికం నుంచి బయటకు తెచ్చేందుకు ఆ నిధులు ఖర్చుచేస్తామని లోకేష్ చెప్పారు.

## నాది యువగళమే...
## అభివృద్ధి చేయడానికే వచ్చా!

నాది యువగళమే. నా బ్రాండ్ దబిడిదిబిడే. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి వచ్చా. స్టాన్ ఫోర్డ్ చదువు తర్వాత అయిదుసంవత్సరాలు ఉద్యోగం చేశా. 2019లో ఓటమి చెందా. ఆ ఓటమి నాలో కసి పెంచింది. ప్రజలకు అండగా నిలబడ్డా. అందుకే నాపై 23కేసులు పెట్టారు. ఆనాడే చెప్పాను, ఈ లోకేష్ తగ్గేదే లేదని. బాంబులకే భయపడలేదు, చిల్లరకేసులకు భయపడతామా? సింహంతో ఆడుకున్నారు, 53రోజులు జైలులో పెట్టారు. ఆ సింహమే ఈనాడు మిమ్మల్ని వేటాడుతోంది. కెజి నుంచి పిజి వరకు పాఠ్యాంశాలను ప్రక్షాళన చేయాలి. మహిళలను గౌరవించే పాఠ్యాంశాలు తెస్తాం. మహిళలకు పెద్దపీట వేయాలనే అంశంపై చైతన్యం తెస్తాం. పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానాన్ని రద్దుచేయటంతో హాల్ టిక్కెట్లు, సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానం తెస్తాం. పీజీ ఫీజు రీయింబర్స్ మెంట్ విధానాన్ని తిరిగి ప్రారంభిస్తాం. విదేశీ విద్యను తిరిగి ప్రారంభించే బాధ్యత తీసుకుంటాం. ఐఐటి, ఐషర్ తీసుకువచ్చాం. మెరుగైన సంస్థలను తీసుకువస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## చంద్రగిరి నుంచి మార్పు మొదలైంది!

చిత్తూరు జిల్లా చిందేసింది. విజయనగరం సామ్రాజ్యానికి రాజధానిగా ఉన్న నేల చంద్రగిరి. ఈ నేలలో చాలా పవర్ ఉంది. ప్రపంచానికే విజనరీ నాయకుడు చంద్రబాబు జన్మించిన నేల చంద్రగిరి నేల. చంద్రబాబుతోపాటు కిరణ్ కుమార్‌ను సిఎం చేసిన ఘనత ఈ నేలది. గతంలో యువగళం పాదయాత్ర చిత్తూరుకు వచ్చేసరికి రాష్ట్రరాజకీయాల్లో మార్పు మొదలైంది. ఇప్పుడు యువగళం సభతో వాతావరణంలో మార్పు వచ్చింది.ఇక సైకో జగన్ ఇంటికెళ్లడం ఖాయం. చిత్తూరు జిల్లా ప్రజలంతా ఆలోచించాలి. గత ఎన్నికల్లో కుప్పం మినహా అన్ని సీట్లలో వైసిపిని గెలిపించారు. నాలుగేళ్ల 11 నెలల్లో ఒక్క పరిశ్రమ వచ్చిందా, ఒక్క ఉద్యోగం వచ్చిందా? ఎవరెన్ని కంపెనీలు తెచ్చారో నేను చర్చకు సిద్ధమని సవాల్ విసిరితే అటునుంచి సౌండ్ రాలేదు. ఏపీలో సైకో ఉంటే, చిత్తూరుజిల్లాలో పాపాల పెద్దిరెడ్డి ఉన్నారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్ ఏదీ వదిలిపెట్టలేదు. కల్తీ మద్యంపై ఓంప్రతాప్ మాట్లాడితే రాత్రికి రాత్రి చంపేశారు. పాదయాత్రలో చూశాను. ఎక్కడకు వెళ్లినా పిఎల్ఆర్ అనే టిప్పర్లే ఉన్నాయి. క్యాన్సర్‌లా చిత్తూరు జిల్లాను పెద్దిరెడ్డి కుటుంబం నాశనం చేస్తోంది.ఈనెల 13వ ఓటుద్వారా పాపాల పెద్దిరెడ్డి కుటుంబానికి బుద్ధిచెప్పాలని లోకేష్ పిలుపు ఇచ్చారు.

## చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి చెవిలో పువ్వు

చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డికి చెవిలో పువ్వు అని పేరు పెట్టా. అయిదు సంవత్సరాల్లో వేల కోట్లు దోచుకున్నారు. ఇక్కడ సినిమా అయిపోయిందని తెలుసుకొని ప్రకాశం జిల్లాకు పారిపోయారు. జూనియర్‌ను రంగంలో దించారు. ఈ కుటుంబానికి రెండుసార్లు అవకాశమిచ్చారు, ఏమైనా మార్పు వచ్చిందా, ఒక్క పరిశ్రమ వచ్చిందా, చంద్రగిరి ప్రజలంతా గుర్తుపెట్టుకోవాలి. అయిదేళ్లుగా చంద్రగిరిలో ఒక్క కార్యక్రమం లేదు. అడ్డగోలుగా ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తున్నారు. గంజాయి అమ్మి డబ్బు సంపాదిస్తున్నారు. వేలాది కుటుంబాలు గంజాయికి బానిసలయ్యాయి. వేలాది కుటుంబాలు చంద్రగిరిలో గంజాయి కారణంగా నష్టపోయాయి. చెవిలో పువ్వు పెట్టే చెవిరెడ్డి కావాలా, ప్రజలకోసం జీవితాన్ని అంకితం చేసిన నాని కావాలో తేల్చుకోండి. ఎర్రచందనం స్మగ్లర్ కావాలా, కష్టపడి చెమటోడ్చి సొంత సొమ్ము ప్రజలకోసం ఖర్చుచేసే నాని కావాలో తేల్చుకోండి. ఓడిపోయినా నాని అయిదేళ్లు మీకోసం సేవలు చేశారు. భారీ మెజారిటీతో నానిని గెలిపించండి, చంద్రగిరికి పరిశ్రమలు తెచ్చే బాధ్యత నేను తీసుకుంటా. చిత్తూరు ఎంపిగా దగ్గుమళ్ల ప్రసాద్ నీతి, నిజాయితీకి మారుపేరు. మీ ప్రాంతానికి పరిశ్రమలు, పెట్టుబడులు తేవాలంటే కేంద్రం నుంచి సబ్సిడీలు తేవాలి. రెండు ఓట్లు సైకిల్ గుర్తుకి వేసి గెలిపించండి. నియోజకవర్గాన్ని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా. చెవిరెడ్డి కుటుంబాన్ని ఓడించండి, చంద్రగిరికి పరిశ్రమలు తెచ్చే బాధ్యత తీసుకుంటానని లోకేష్ అన్నారు.

## చంద్రగిరిని దోచుకున్న అపరిచితుడు: పులివర్తి

చంద్రగిరి టిడిపి అభ్యర్థి పులివర్తి నాని మాట్లాడుతూ...చంద్రగిరి అపరిచితుడు చెవిరెడ్డి సుమారు 5వేల కోట్లు సంపాదించారు. ఎర్రచందనంపై మన ప్రభుత్వం 1300 కేసులు పెడితే, ఈ ప్రభుత్వం 150 కేసులు కూడా పెట్టలేదు. దీని వెనుక చెవిరెడ్డి ఉన్నారు. దీనిద్వారా రూ.1500 కోట్లు సంపాదించారు. ఆత్రేయపురం కొండ కొల్లగొట్టారు. నడవలూరు నుంచి 250 టిప్పర్ల మట్టితోడేసి అయిదేళ్లలో ఎర్రమట్టిలో రూ.750 కోట్లు కొట్టేశారు. ఇసుకలో అయిదేళ్లలో రూ.2500 కోట్లు సంపాదించారు. మఠం భూములు కబ్జా చేశారు. తుడాను కల్పవృక్షంగా మార్చుకున్నారు. గతంలో తుడాలో రూ.450 కోట్లు ఉండేవి, ఇప్పుడు రూ.80కోట్లు ఓడి తీసుకున్నారు. ఎమ్మార్వో, రిజిస్ట్రార్, ఎండిఓ ఆఫీసుల వద్ద మామూళ్లు దండుకున్నారు. ఆర్డీఓలు కూడా ఆయనకు సంవత్సరానికి కోటిరూపాయలు కప్పం కట్టాలి. నేను తప్పు చేస్తే నన్ను, నాభార్య, కుటుంబాన్ని చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద కట్టేసి కొట్టండి. చంద్రబాబు, లోకేష్ నాయకత్వంలో అవినీతికి తావులేకుండా పనిచేస్తాను, నాకు అవకాశం ఇవ్వండి. అక్రమాలతో రూ.5వేల కోట్లు సంపాదించిన ఊసరవెల్లి ఎలక్షన్ వస్తే నెలరోజులు రోడ్డుపైకి వస్తాడు, కుల,మతాలను రెచ్చగొడతాడు. చావు అయినా, రేవైనా మే 13వరకు ఓపిగ్గా ఉండి తేల్చుకుంటాం. నన్ను బతికించినా, చంపినా చంద్రగిరి ప్రజలే, రాబోయే ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని నాని కోరారు.

# ఒక్క నోటిఫికేషన్‌తో ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీల భర్తీ

## చంద్రగిరి యువగళం సభలో లోకేష్ హామీ

చంద్రగిరి(చైతన్యరథం): పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పిస్తామని, ప్రభుత్వ ఉద్యోగాలన్నీ ఒకే నోటిఫికేషన్‌తో భర్తీ చేస్తామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చెప్పారు. చిత్తూరు జిల్లా చంద్రగిరిలో గురువారం యువతతో లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. చంద్రగిరి యువగళం సభకు ప్రముఖ ఔత్సాహిక పారిశ్రామికవేత్త, 30కిపైగా నూతన ఆవిష్కరణలు చేసిన డాక్టర్ పవన్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా యువత అడిగిన పలు ప్రశ్నలకు లోకేష్ జవాబిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగం వచ్చాక పెళ్లిచేసుకుందామనేది తన ఆలోచన అని, తనకు పెళ్లి యోగం ఉంటుందా అని ఒక యువకుడు అడగగా.. అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలన్నీ భర్తీ చేస్తాం.. నీ పెళ్లి అవుతుంది.. నన్ను కూడా పిలువు.. వస్తానని లోకేష్ అన్నారు.

**చంద్రగిరి సభలో యువత ప్రశ్నలు**
**-నారా లోకేష్ సమాధానాలు**

**డాక్టర్ పవన్, యాంకర్:** పాదయాత్రలో అనేక సెల్ఫీలతో మీరు ఛాలెంజ్‌లు విసిరారు. రోడ్లపై అనేక గుంతలు కనిపించాయి. ఇప్పుడున్న ప్రభుత్వం వేలకోట్ల రూపాయలు ఖర్చుచేసి రోడ్లు నిర్మించాం, అనేక పరిశ్రమలు తెచ్చామంటోంది. దీనిపై మీరు ఏం సమాధానం చెబుతారు?

**నారా లోకేష్:** కనీసం రోడ్లపై గుంతలు కూడా పూడ్చలేని దద్దమ్మ ప్రభుత్వం ఈ సైకో ప్రభుత్వం. రాష్ట్రంలో ఎక్కడైనా రోడ్లు ఉన్నాయంటే అవి తెలుగు దేశం హయాంలో వేసినవే. డ్రెయిన్లు నిర్మించా మంటే అది తెలుగుదేశంలోనే. చిత్తూరు జిల్లాకు ఒక్క పరిశ్రమ తీసుకురాలేదు. పరిశ్రమల శాఖ మంత్రి అమర్ నాథ్.. కోడి ముందా, గుడ్డు ముందా అని చెబుతారు. మనల్ని అందరూ హేళన చేస్తున్నారు. అందుకే ఆయనకు కోడిగుడ్డు మంత్రి అని పేరు పెట్టాం.

**వెంకట్:** నేను బీటెక్ చదివాను. ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్నాను. జగన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ ఉద్యోగం సంపాదించి పెళ్లి చేసుకుందామని అనుకున్నాను. ఏటా జనవరి 1న జాబ్ కేలండర్ ఇస్తామని చెప్పారు. ఐదేళ్లు ఎదురుచూశాను. జాబ్ లేదు, జాబ్ కేలండర్ లేదు, పెళ్లి లేదు. ఇప్పుడు జగన్ రెడ్డి తన మేనిఫెస్టోలో ఆ హామీనే ఇవ్వలేదు. నాకు పెళ్లి జరిగే యోగం మీ చేతిలోనే ఉంది. మీరు వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తారా? ఇక్కడ మాన్యుఫ్యాక్చరింగ్ పరిశ్రమలు కూడా తీసుకురావాలి.

**నారా లోకేష్:** మా తొలిసంతకం మెగా డీఎస్సీపైనే ఉంటుంది. జగన్‌రెడ్డి ప్రభుత్వంలో నిరుద్యోగులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని, ఏటా జాబ్ కేలండర్ విడుదల చేస్తామని చెప్పి మాట తప్పారు. ఎన్నికల ముందు నోటిఫికేషన్లు ఇస్తున్నారు. మేం వచ్చిన తర్వాత సింగిల్ నోటిఫికేషన్ ఇచ్చి ప్యూన్ నుంచి గ్రూప్స్ వరకు ఉద్యోగ నోటిఫికేషన్ ఇస్తాం. నీకు ప్రభుత్వ ఉద్యోగం వస్తుంది. నీ పెళ్లికి పిలువు.. తప్పకుండా వస్తా. చెవిరెడ్డిని ఓడించండి.. చంద్రగిరికి పరిశ్రమలు తీసుకువస్తా.

**నవీన:** జగన్‌రెడ్డిపై గులకరాయి దాడిచేసింది మీరేనని వైసీపీ చెబుతోంది. దానిపై మీ స్పందన ఏమిటి? ఆ రాయితో చీమ కూడా చావదు.

**నారా లోకేష్:** అదిస్పెషల్ గులకరాయి. ఇంపోర్టెడ్. ఎవరో వేశారంటా.. ముఖ్యమంత్రికి తగిలిందం టా. దాడులను ఎవరూ ప్రోత్సహించరు. రాయి కాస్తా సీఎం కు తగిలి, తర్వాత వెల్లంపల్లి కుడి కన్ను, తర్వాత ఎడమ కన్నుకు తగిలిందంటా. ఒక రోజు వెల్లంపల్లి కుడి కన్నుకు కట్టు కట్టారు. తర్వాత ఎడమ కన్నుకు కట్టారు. కోడికత్తి డ్రామా చూశాం. 15 రోజుల తర్వాత బాబాయి శవం బయటకు వచ్చింది.ఇప్పుడు గులకరాయి డ్రామా. ఇప్పుడు నా భయం ఏ శవం బయటకు వస్తుందో నని. ఇటీవల యూట్యూబ్‌లో ఓ వీడియో చూశా. జగన్‌రెడ్డి తన తల్లిని ఇంటికి రమ్మంటే.. లేదు.. నేను బహిరంగసభలకే వస్తానని చెబుతారు.షర్మిల కూడా ఇదే విధంగా సమాధానం ఇస్తారు. సొంత తల్లి, చెల్లి జగన్‌రెడ్డిని చూసి భయపడుతున్నారు. ఇక మహి ళల పరిస్థితి ఏంటో ఆలోచించాలి. తల్లి, చెల్లే జగన్ రెడ్డిని నమ్మడం లేదు. ఇక మన ఆడపడుచులు ఏవిధంగా నమ్ముతారు?

**డాక్టర్ పవన్, యాంకర్:** ఐదేళ్లకు ముందు సింగ పూర్‌ను తలదన్నేలా రాజధాని వస్తుందని నమ్మా. ఆ కల ఇప్పటికీ కలగానే ఉంది. ఎప్పుడు నెరవేరుతుంది?

**నారా లోకేష్:** జగన్‌రెడ్డి మన జీవితాలతో మూడు ముక్కలాట ఆడుతున్నారు. రాజధానుల విషయం లో ఆఫ్రికాను ఆదర్శంగా తీసుకుని మూడు రాజ ధానులు చేశారు. కర్నూలు, విశాఖలో ఒక్క ఇటుక వేయలేదు. రూ.550 కోట్లు ఖర్చు పెట్టి విశాఖలో పెద్ద ప్యాలెస్ కట్టుకున్నారు. ఆ 550 కోట్లు ఖర్చుపెడితే ఎంతోమంది పేదలకు ఇళ్లు, పరిశ్రమలు, యువకులకు ఉద్యోగాలు వచ్చేవి. మేం వచ్చిన వెంటనే అమరావతి పనులు ప్రారం భించి పూర్తిచేస్తాం.

**జయచంద్ర:** మన రాష్ట్రంలోనే ఐటీ ఉద్యోగాలు కల్పించాలి.

**నారా లోకేష్:** టీడీపీ-జనసేన-బీజేపీ ప్రభుత్వంలో విశాఖకు ఐటీ పెట్టుబడులు తీసుకువస్తాం.గతం లో నేను ఐటీ మంత్రిగా ఉన్నప్పుడు జోహోను తిరుపతికి తీసుకువచ్చా. ఒక నెల ఓపికపట్టండి. కోడిగుడ్డు మంత్రి శాశ్వతంగా ఇంటికి వెళ్తారు. ఐటీ పరిశ్రమలు, ఉద్యోగాలు తీసుకువచ్చే బాధ్యత మాది.

**డాక్టర్ పవన్, యాంకర్:** పుష్ప ఫ్లేస్ మార్చారు, దీనిపై మీ స్పందన ఏంటి?

**నారా లోకేష్:** అల్లు అర్జున్‌తో ఈయనకు పోలికలేదు. ఐదేళ్లు కనిపించలేదు.తిరుమల టికెట్లను బ్లాక్‌లో అమ్ముకున్నారు. వారి బంధువులు గంజాయి అమ్మి చంద్రగిరిలో డబ్బులు సంపాదిస్తున్నారు. వేలాది మంది గంజాయికి బానిస అయ్యారు. చంద్రగిరిలో పాదయా త్ర చేస్తున్నప్పుడు ఓ తల్లి తన పెద్దకూతురు గంజాయికి బానిసైందని, సీఎంసీ వెల్లూరు ఆసుపత్రికి రిఫర్ చేయాలని కోరారు. మీరు సాయం చేయలేక పోతే తన ఇద్దరు కూతుర్ల కోసం పెద్ద కూతురును చంపేస్తానని చెప్పారు. దీనంతటికి కారణం చెవిలో పూలు పెట్టే చెవిరెడ్డి.



**చిరంజీవి:** ఏపీలో ఏకైక సమస్య మద్యం. ఉద్యో గం, వ్యాపారం చేసే వారు ప్రశాంతంగా ఇంట్లో ఉన్నప్పుడు మందుతాగే పరిస్థితి లేదు. మద్యం విషంగా మారింది. పోలీసుల భయంతో ఎక్కడా తాగలేని పరిస్థితి. జూన్ 4న కొత్త పరిస్థితి వస్తుందా?

**నారా లోకేష్:** మద్యం ఆరోగ్యానికి హానికరం. 9 గుర్రాలు, 3క్యాపిటల్స్ అన్ని పిచ్చి బ్రాండ్లను తరిమి వేస్తాం.పాత మద్యం విధానం తీసుకు వస్తాం. మద్యం నియంత్రిస్తాం. షాపుల సంఖ్య తగ్గిస్తాం. ఆసుపత్రుల వద్ద మద్యం దుకాణాలు తెరిచింది ఈ ప్రభుత్వం. దీనివల్ల చాలా మంది ఇబ్బందులు పడుతున్నారు. ఈ మద్యం విషం కన్నా చాలా ప్రమాదకరం. క్వాలిటీ మద్యం తీసుకువస్తాం.

**యువకుడు:** మా చెల్లెలు భర్తను వదిలేసి సింగిల్‌గా ఉంటోంది. ఇల్లు కావాలని అడిగితే జాగా చూపిం చ మంటున్నారు.మద్యం దుకాణాల్లో స్పిరిట్ అమ్ముతున్నా రు. పోలవరం వస్తే లక్షలాది మంది రైతులకు సాగు నీరు అందుతుంది. 80శాతం చంద్రబాబు పూర్తి చేశా రు. మిగిలిన 20శాతం జగన్‌రెడ్డి ఎందుకు పూర్తిచేయ లేకపోయారు?

**నారా లోకేష్:** ఆ స్పిరిట్ తాగితే దేవుడి వద్దకు వెళ్తారు.ఏపీకి జీవనాడి పోలవరం. ఈ ప్రాజెక్టు పూర్తైతే లక్షలాది ఎకరాలకు సాగునీరు అందుతుంది. రాయల సీమలో హంద్రీనీవాను 90శాతం మేం పూర్తిచేస్తే, జగన్‌రెడ్డి 10శాతం కూడా చేయలేదు. దీంతో తాగు నీరు, సాగునీరుకు ఇబ్బంది ఏర్పడింది. మేం వచ్చిన తర్వాత హంద్రీనీవా పూర్తిచేస్తాం. పోలవరం పెండింగ్ పనులు కూడా పూర్తిచేస్తాం. సిమెంట్ ధరలు, స్టీల్, ఇసుక ధరలు పెరిగాయి. దీంతో పేదలు ఇళ్లు కట్టు కోలేని పరిస్థితి. మెరుగైన టెక్నాలజీతో ఇళ్లు కట్టించి, పేదలకు ఇంటి తాళాలు అందించే బాధ్యత మాది.

**యువకుడు:** నేను గతేడాది పదో తరగతి చదివా ను. సోషల్‌లో జీడీపీ గురించి వచ్చింది. రాష్ట్రంలో జీడీపీ పెరుగుదల రేటు ఆశాజనకంగా లేదు. జీడీపీ పెంచేందుకు మీరేం చేస్తారు?

**నారా లోకేష్:** జీడీపీ పెరగాలంటే ప్రజల ఆదాయం పెరగాలి. చిత్తూరుకు రోడ్డు వేస్తే అవసరమా అన్నారు. ఇప్పుడు ఎకనామిక్ యాక్టివిటీ పెరిగింది. భూముల ధరలు పెరిగాయి.మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉంది. పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉద్యోగా లు వస్తాయి. దీంతో ప్రజల ఆదాయం పెరుగుతుంది. తద్వారా జీడీపీ పెరుగుతుంది. పోర్టులు, పరిశ్రమలు, తీరప్రాంత అభివృద్ధి ద్వారా ట్రిలియన్ డాలర్ ఎకానమీకి తీసుకురావచ్చు.

**యువకుడు:** డిగ్రీ పూర్తిచేసిన వారు ఉద్యోగాలు లేక జొమాటో, స్విగ్గీలో పనిచేస్తున్నారు. పీజీ చేసిన వారు కూడా చాలా మంది ఉన్నారు.మేం పొరుగు రాష్ట్రాలకు ఉద్యోగాల కోసం వెళ్తున్నాం. చంద్రగిరి నియోజక వర్గంలో ఉద్యోగాలు కల్పించాలి. ఐదేళ్లు నష్టపోయాం. ఇప్పుడు నా రెజ్యూమ్‌లో ఏమని పెట్టాలి?

**నారా లోకేష్:** జగన్ వల్ల నష్టపోయామని రెజ్యూమ్ లో పెట్టాలి. గతంలో మనం అనేక ఉద్యోగాలు కల్పిం చాం.పరిశ్రమల ద్వారా చిత్తూరు జిల్లాలో 50వేల మం దికి ఉద్యోగాలు కల్పించాం.రేపు మన చిత్తూరు కేంద్రం గా పెట్టుబడులు తీసుకువస్తాం. ఎలక్ట్రానిక్ రంగంలో పెట్టుబడులు ప్రోత్సహించి నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి కల్పిస్తాం. చెవిలో పూలు పెట్టే చెవిరెడ్డిని గెలిపి స్తే పరిశ్రమలు, ఉద్యోగాలురావు.



**అఖిల:** పరిశ్రమల ద్వారా ఉద్యోగాలు కల్పిస్తామం టున్నారు. ఇందుకు ఎంత సమయం పడుతుంది? స్టార్టప్‌లకు ఎలా సాయం అందిస్తారు?

**నారా లోకేష్:** టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు టీసీఎస్, కియా, జోహో, ఫాక్స్‌కాన్, సెల్‌కాన్ వంటి పరిశ్రమలు వచ్చాయి. టీడీపీ హయాంలో 6లక్షల ఉద్యోగాలు వచ్చాయని ఈ ప్రభుత్వమే చెప్పింది. ఔత్సా హిక పారిశ్రామికవేత్తలకు సహకారం అందిస్తాం. నేను ఐటీ మంత్రిగా ఉన్నప్పుడు ఇక్కడ ఇంక్యుబేటర్ పెట్టాం. యువతీ యువకు లకు ఐడియాలు ఉంటే అండగా నిలిచాం. యువతే ఉద్యోగాలు కల్పించే విధంగా చేస్తాం.

**చంద్ర:** విద్యావ్యవస్థలో ఏమైనా మార్పులు తీసుకువస్తారా?

**నారా లోకేష్:** కేజీ నుంచి పీజీ వరకు విద్యను ప్రక్షాళన చేస్తాం. మహిళలపై నేడు ఎక్కువగా దాడులు జరుగుతున్నాయి. మహిళలను గౌరవించే విధంగా కరిక్యులమ్‌లో మార్పులు తీసుకువస్తాం. గతంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ ఉండేది. నేడు వసతి దీవెన, విద్యాదీవెన అంటూ నగదు జమచేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానం తీసుకువస్తాం. పీజీ ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానం పునరుద్ధరిస్తాం



**భవిత:** నేను విదేశాల్లో చదువుకుని వచ్చాను. విదేశీ విద్య ఉందనే ధైర్యంతో వెళ్లాం. జగన్‌రెడ్డి వచ్చిన తర్వాత విదేశీ విద్య నిధులు రాలేదు. ఆగిపోయిన నిధులు మీరు పునరుద్ధరిస్తారా? ఎన్నికల ప్రచారంలో మోహిత్ రెడ్డి వచ్చి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగారు. తాగునీటి సమస్య ఉందని చెబితే.. ఇప్పటివరకు కన్నెత్తి చూడలేదు. విదేశీ విద్య గురించి అడిగితే అదొక పనికిమాలిన స్కీమ్ అని హేళనగా మాట్లాడారు.

**నారా లోకేష్:** మనకు ప్రిజనరీ ముఖ్యమంత్రి ఉన్నారు. జగన్‌రెడ్డికి విజనరీ లేదు. మొన్నొక ఇంట ర్వ్యూలో అమరావతిలో ఏముంది, ఖాళీ భూమే కదా అన్నారు.సైబరాబాద్‌లో ఒకప్పుడు ఉంది రాళ్లు రప్పలే. చంద్రబాబువిజన్‌తో హైదరా బాద్ రూపురేఖలు మారి పోయాయి. 15 లక్షల కుటుంబాలు బాగుపడ్డాయి. సైబరాబాద్‌లో ఎకరా 100 కోట్లకు విక్రయించారు. విజనరీ నాయకుడు చంద్రబాబు అయితే ప్రిజనరీ నాయకుడు జగన్ రెడ్డి. మోహిత్‌రెడ్డిది అవగాహనా రాహిత్యం.విదేశీ విద్య బకాయిల చెల్లింపుపై పరిశీలించి హామీ ఇస్తాం. విదేశీ విద్య పథకాన్ని పునరుద్ధరిస్తాం.

**యువకుడు:** చంద్రబాబు విజనరీ లీడర్. రేపు చంద్రబాబు లెగసీని మీరు కంటిన్యూ చేస్తారా? మీకంటూ కొత్త బ్రాండ్‌ను క్రియేట్ చేస్తారా?

**నారా లోకేష్:** నాది యువగళం. దబిడిదిబిడే. పాద యాత్రలో నా శైలి మీకు అర్థమైంది అనుకుంటా. నేను స్టాన్‌ఫోర్డ్‌లో చదివి ఐదేళ్లు ప్రైవేటుగా పని చేసి తర్వాత సేవ చేసేందుకు ప్రజాజీవితంలోకి వచ్చా. కష్టపడ్డా. 2019లో ఓటమి చెందా. ఆ ఓటమి నాలో కసి పెంచింది. ఆ రోజు నుంచి ప్రజల తరఫున పోరాడా. నాపై 23 కేసులు పెట్టారు. అయినా మీ లోకేష్ తగ్గేదే లేదు అని చెప్పా. బాంబులకే భయపడని కుటుంబం మాది. ఈ చిల్లర కేసులు భయపడతామా? సింహంతో ఆడుకుంటున్నావని జగన్ రెడ్డికి చెప్పా. 53 రోజు లు చంద్రబాబును జైల్లో బంధించారు. ఆ సింహం నీతో ఆటాడుకుంటుంది.

**యువకుడు:** నేను చెవిరెడ్డి అల్లుడిని. తుమ్మల గుంట చెరువును కబ్జా చేసి స్పోర్ట్ క్లబ్ నిర్మించారు. మాకు తాగునీటి సమస్య ఉంది. మీరు వస్తే చెరువును నీటితో నింపుతారా?

**నారా లోకేష్:** చెరువు చెరువే. అది చెరువు అని తేలితే నీటితో నింపుతాం. టీడీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందిస్తాం.



**రవి:** కర్నూలు బాగా వెను కబడి ఉంది. ఇప్పటికీ వలసలు ఉన్నాయి. దీనిని కట్ట డిచేయాలి. డీఈడీ పాసైన తర్వాత ఒక్క డీఎస్సీ లేదు. పోస్టులు పెంచుతారా?

**నారా లోకేష్:** నంద్యాలకు, కర్నూలుకు చాలా తేడా ఉంది. నంద్యాల సస్యశ్యామలంగా ఉంది. కర్నూ లు నుంచి వందలమంది వలసలు వెళ్తున్నారు. అందుకే కర్నూలు పార్లమెంట్‌కు మొదటి ప్రాధా న్యత ఇస్తాం. సాగు, తాగునీటి ప్రాజెక్టులు చేపడ తాం.ఆలూరు నియోజకవర్గంలోతాగునీటి సమస్య ఉంది. కుళాయి ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తాం. చంద్రబాబు తొలి సంతకం మెగా డీఎస్సీపైనే ఉంటుంది. సింగిల్ జాబ్ కేలండర్ ద్వారా అన్ని ఉద్యోగాలు భర్తీ చేస్తాం.

**ప్రసన్న:** గత16 ఏళ్లుగా కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగం చేస్తున్నా. ఉద్యోగం పర్మినెంట్ చేస్తారా? అసలు కాంట్రాక్టు పద్ధతినే తీసేయాలని మా మనవి.

**నారా లోకేష్:** కాంట్రాక్టు కార్మికులకు ప్రస్తుతం సంక్షేమ కార్యక్రమాలు అందడం లేదు. ఉద్యోగా లు క్రమబద్ధీకరణ విషయంలో పరిశీలన చేసి నిర్ణయం తీసుకుంటాం.

**పార్థు:** టీడీపీ హయాంలో ఎస్సీ, ఎస్టీ వారికి కార్పొ రేషన్ ద్వారా కార్లు, జేసీబీలు అందజేశారు. వైసీపీ వచ్చిన తర్వాత అన్నీ రద్దు చేశారు. మీరు వచ్చాక మళ్లీ పునరుద్ధరిస్తారా?

**నారా లోకేష్:** చంద్రబాబు హయాంలో దామాషా ప్రకా రం కార్పొరేషన్ల ద్వారా నిధులు కేటాయించాం. ఇన్నోవాలు, జేసీబీల కొనుగోలుకు సబ్సిడీలు ఇచ్చి అండగా నిలిచాం.ఇప్పుడు అన్నీ రద్దుచేశారు. రేపు ఉపకులాలకు దామాషా ప్రకారం నిధులు కేటా యించి, కార్పొరేషన్లకు నిధులు కేటాయించి ఖర్చుచేస్తాం.

**యువకుడు:** టీడీపీ హయాంలో ఎన్నో పరిశ్రమలు తీసుకువచ్చారు. రేపు కూడా తీసుకువస్తారనే నమ్మకం ఉంది. చంద్రగిరికి మీరు వచ్చిన తర్వాత భగభగమండే సూర్యుడు కూడా చల్లబడిపోయాడు. ఇక్కడికి వచ్చినందుకు మీకు స్వాగతం, సుస్వాగ తం. పులివర్తి నాని వంటి నాయకుడిని మాకు ఇచ్చినందుకు ధన్యవాదాలు. చంద్రగిరిలో వైసీపీ కూటమిని బద్దలు కొట్టి టీడీపీని గెలిపిస్తాం.

చైతన్యరథం

# జగన్‌రెడ్డి కుట్రలో పండుటాకుల విలవిల

- పింఛన్ల కోసం బ్యాంకుల వద్ద బారులు తీరిన వృద్ధులు, దివ్యాంగులు
- మండుటెండల్లో పడిగాపులు
- అయినప్పటికీ అందని పింఛన్లు



అమరావతి, చైతన్యరథం: సచివాలయాల, రెవిన్యూ సిబ్బంది ద్వారా ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసే అవకాశం ఉన్నా రాజకీయ లబ్ధి కోసం జగన్‌రెడ్డి పన్నిన పన్నాగంలో పండుటాకులు విలవిలలాడి పోయారు. గత నెల అందరికీ సచివాలయాల్లోనే నేరుగా నగదు రూపంలో ఫించన్లు పంపిణీ చేయగా ఈ నెల మాత్రం మొత్తం 65 లక్షల మందికి గాను 48 లక్షల మందికి బ్యాంకు ఖాతాలకు నగదును బదిలీ చేశారు. వాలంటీర్లు లేని కారణంగానే పెన్షన్ల పంపిణీ వ్యవస్థ స్తంభించిపోయిందని, దీనికి ప్రతిపక్ష నేత చంద్రబాబే కారణమని విష ప్రచారం చేసుకొని రాజకీయ లబ్ధి పొందేందుకు గాను జగన్‌రెడ్డి పన్నిన కుట్రను సీఎస్ జవహార్ రెడ్డి,ఇతర ఉన్నతాధికారులు అమలు చేయడంతో అవ్వాతాతలు మండుటెండల్లో నానా ఇబ్బందులు పడ్డారు. ఉదయాన్నే పెన్షన్ తీసుకుందామని సచివాలయాల వద్దకు వెళ్లిన వృద్ధులు, వికాలాంగులు, వితంతవులకు మీకు బ్యాంకులో వేశాం అక్కడి వెళ్లి తీసుకోండని సచివాలయ ఉద్యోగులు పంపించేశారు. దీంతో చేసేది లేక మండుటెండల్లో గ్రామాల నుండి మండల కేంద్రానికి వెళ్లి అక్కడ బ్యాంకుల్లో పెన్షన్ సొమ్ము తీసుకుందామనుకున్న అవ్వాతాతలకు నిరాశే ఎదురయ్యింది. రాష్ట్రంలోని అన్ని బ్యాంకుల వద్దకు బారీ సంఖ్యలో వృద్ధులు చేరుకున్నారు. బ్యాంకుల్లో ఖాళీ లేక బయటనే గంటల తరబడి ఎండలో ఎదురు చూడాల్సి వచ్చింది. చాలా బ్యాంకుల్లో ఇప్పుడే ఇవ్వలేమని, వారం తర్వాత ఇస్తామని అధికారులు తిప్పి పంపారు. ఈ వారం రోజుల పాటు మందులకు, తిండికి ఏం చేయాలంటూ అవ్వతాతలు తల్లడిల్లిపోయారు. ఎండ దెబ్బకు తాళలేక కొందరు సొమ్మసిల్లి పడిపోయారు.

### బ్యాంకు ఖాతాల్లో కిరికిరి

వృద్ధులకు చాలా మందికి పేరుకే బ్యాంకు ఖాతాలు ఉన్నాయి కానీ అవి ఆపరేషన్‌లో లేవు. పెన్షన్ల కోసం అంటూ బ్యాంకు వెళితే డబ్బులివ్వాలంటే ఈ కేవైసీ కావాలని, ఆధార్ అనుసంధానం కావాలని, వేలిముద్రలు సరిగ్గా పడడం లేదంటూ వెనక్కి పంపించేశారు. ఇప్పటికిప్పుడు ఇవన్నీ ఇవ్వడం ఎలా సాధ్యమౌతుందని అవ్వాతాతలు ప్రశ్నించారు. ఇంటింటికి వచ్చి పెన్షన్ ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ రాజకీయ దురుద్దేశ్యంతో తమను ఇబ్బంది పెడుతున్న జగన్‌రెడ్డిపై దుమ్మెత్తి పోశారు. కాగా దాదాపు 75 వేల ఖాతాలకు మొబైల్ నెంబర్ అనుసంధానం కాలేదు. వీరందరికీ శనివారం నుండి సచివాలయాల్లోనే పంపిణీ చేయనున్నారు. కాగా గత నెల మాదిరే ఈసారి సచివాయాల్లోనే పెన్షన్లు పంపిణీ ఎందుకు చేయలేదని వృద్ధులు ప్రశ్నిస్తున్నారు. పెన్షన్లు తీసుకోవడానికి పది నుండి ఇరవై కిలో మీటర్ల దూరంలో ఉన్న బ్యాంకుల వద్దకు ఎలా రాగలమని 70 ఏళ్ల పైన వయస్సు ఉన్న వృద్ధులు అడుగుతున్నారు. తాము వచ్చి అడిగినా వెంటనే బ్యాంకు అధికారులు పెన్షన్ ఇవ్వడం లేదని, మళ్లీ రమ్మంటున్నారని, పదే పదే తిరగడానికే పెన్షన్ డబ్బులు ఖర్చయిపోతున్నాయిని ఆందోళన వ్యక్తం చేశారు. బ్యాంక్ ఖాతాలో మినిమం బ్యాలెన్స్ ఉండాలంటూ 500 రూపాయలు కట్ చేసుకొని 2,500 రూపాయలే ఇస్తున్నారని మరికొంతమంది వృద్ధులు చెప్పారు. మొత్తంగా జగన్‌రెడ్డి తన రాజకీయ ప్రయోజనాల కోసం పండుటాకులను నానా యాతలకు గురి చేస్తున్నాడు. వీరంతా ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో వైసీపీకి తగిన గుణపాఠం చెప్పనున్నారు.

6,7 తేదీల్లో ఉత్తరాంధ్రలో

## యువగళం సభలు

చంద్రగిరి (చైతన్యరథం): రాష్ట్రంలో జగన్ అరాచకపాలనపై సమరభేరి మోగిస్తూ యువగళం పేరుతో సభలు నిర్వహిస్తున్న యువనేత లోకేష్ పర్యటనలో మార్పులు చోటు చేసుకున్నాయి. తాజా షెడ్యూలు ప్రకారం గురువారం చంద్రగిరిలో యువగళం సభ యథావిధిగా జరగగా, 3న నంద్యాల, 4న రాజంపేట, 5న ఏలూరు, 6న విజయనగరం, 7న శ్రీకాకుళంలో జరిగే యువగళం సభల్లో యువనేత లోకేష్ పాల్గొంటారు.

## పోలింగ్ సమయం పెంచండి

*- సాక్షి కథనాలపై చర్యలు తీసుకోవాలి*

*- ఈసీకి లేఖ రాసిన కనకమేడల*

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో ఎండలు తీవ్రంగా ఉన్నందున పోలింగ్ సమయం పెంచాలంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ లేఖ రాశారు. ఏపీలో ఈ నెల 13న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పోలింగ్ సమయాన్ని మరో గంట పెంచాలని ఈసీకి కనకమేడల విజ్ఞప్తి చేశారు. సాయంత్రం 5 తర్వాత మరో గంట పాటు పోలింగ్ కొనసాగేలా అనుమతించాలని తన లేఖలో కోరారు. కాగా, తెలంగాణలో పలు పార్టీల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకున్న ఈసీ పోలింగ్ సమయాన్ని గంట పెంచిన సంగతి తెలిసిందే. తెలంగాణలో కూడా మే 13న లోక్ సభ ఎన్నికలు జరగనున్నాయి.

### సాక్షి కథనాలపై చర్యలు తీసుకోవాలి

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబానికి చెందిన సాక్షి దినపత్రికలో వస్తున్న సత్యదూర, పక్షపాత ధోరణితో కూడిన వార్తా కథనాలపై చర్యలు తీసుకోవాలని సీఈసీకి కనకమేడల మరో లేఖ రాశారు. ప్రతిరోజూ సాక్షి పత్రికలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు వ్యతిరేకంగా, అధికార వైసీపీకి అనుకూలంగా ఉండేలా అబద్ధాలతో కూడిన కథనాలు పుంఖానుపుంఖానులుగా వస్తున్నాయన్నారు. ఇలాంటి పక్షపాత ధోరణితో కూడిన కథనాలను పెయిడ్ ఆర్టికల్స్‌గా పరిగణించాలన్నారు. ఆయా కథనాలకు అయ్యే మొత్తం డబ్బును సంబంధిత వైసీపీ అభ్యర్థులు ఎన్నికల వ్యయంలో కలిపేసి చర్యలు తీసుకోవాలని సీఈసీని కనకమేడల కోరారు.

### టీడీపీ రాష్ట్ర కార్యవర్గంలోకి కొత్తగా ఇద్దరు నేతలు

టీడీపీ రాష్ట్ర కార్యవర్గంలోకి కొత్తగా ఇద్దరు నేతలను తీసుకున్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి చెందిన వీఆర్ శ్రీలక్ష్మిని రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షురాలిగా, పర్చూరు నియోజకవర్గానికి చెందిన కారుమంచి వెంకటకృష్ణారావును పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించారు. పార్టీజాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపట్టినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

## లోకేష్ భరోసా...అంజిరెడ్డి తాత కులాసా

- గ్యాంగ్రిన్‌తో కాలు తీసేసే పరిస్థితిలో వైద్యం చేయించిన యువనేత
- కోలుకున్నాక, జారిపడడంతో కాలు ఫ్రాక్చర్..మరోసారి లోకేష్ సాయం
- యువనేతకి కృతజ్ఞతలు తెలిపేందుకు వచ్చిన అంజిరెడ్డి తాత
- చంద్రబాబు ప్రమాణస్వీకారం చూడాలనే కోరిక వెలిబుచ్చిన వైనం
- తెలుగుదేశం పార్టీ కూటమి ఘనవిజయం తప్పదని చెప్పిన యువనేత
- మీకు ఏం కాదు, అండగా తెలుగుదేశం పార్టీ ఉందని ధైర్యం చెప్పిన లోకేష్



చంద్రగిరి (చైతన్యరథం): మీసం మెలేసి తొడగొట్టిన అంజిరెడ్డి తాత గుర్తున్నాడా? ఏపీ వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం వారిని నామినేషన్లు వేయకుండా వైకాపా అడ్డుకుంటున్న వేళ, పసుపు జెండా అండగా, నామినేషన్ వేస్తామంటూ 80 ఏళ్ల అంజిరెడ్డి తాత మీసం మెలేసి తొడగొట్టాడు.

తెలుగుదేశం పార్టీ తెలుగువారి ఆత్మగౌరవ పతాకానికి ప్రతీక అయితే, అంజిరెడ్డి తాత తెలుగుదేశం పసుపు సైన్యం ధైర్యానికి ప్రతీక. చిత్తూరు జిల్లాకి చెందిన అంజిరెడ్డి తాత వయస్సు 80 ఏళ్లు పైనే. ఇటీవల కాలంలో అనారోగ్య సమస్యలు చుట్టుముట్టాయి. కాలు ఇన్ఫెక్షన్ తీవ్రమైంది. గ్యాంగ్రిన్ సోకిన కుడికాలు తీసేయాలి అన్నారు వైద్యులు. కుటుంబసభ్యులు నారా లోకేష్‌కి సమాచారం అందించారు. టిడిపి కార్యకర్తల సంక్షేమ విభాగానికి అంజిరెడ్డి తాత వైద్యం బాధ్యతలు అప్పగించారు లోకేష్. నెల రోజుల పాటు ఆస్పత్రిలో ఉండి కోలుకున్నారు. మొత్తం ఖర్చు, పర్యవేక్షణ లోకేష్ చూసుకున్నారు.

అంజిరెడ్డి తాత మామూలు అయ్యారు. ఈ సారి కాలుజారి పడగా, ఇన్ఫెక్షన్ తగ్గిన కాలు ఫ్రాక్చర్ అయ్యింది. సమాచారం తెలుసుకున్న నారా లోకేష్ మరోసారి తన టీమ్‌తో వైద్యసాయం అందించారు. విరిగిన కాలుకి ప్లేటు వేశారు. ఆస్పత్రిలో 15 రోజులుండి వచ్చిన అంజిరెడ్డి తాత ప్రస్తుతం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు.



తనకు వైద్యం చేయించిన లోకేష్ చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గం తొండవాడలో ఉన్నారని తెలిసి కుటుంబంతో కలిసి వచ్చి కృతజ్ఞతలు తెలియజేశారు అంజిరెడ్డి తాత. లోకేష్‌ని చూసి ఆనందంతో ఉబ్బితబ్బిబయ్యారు. ఎందుకు తాతా ఇంత కష్టపడి వచ్చావు అంటే..నిన్ను చూద్దామని అంటూనే చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తుండడం చూడాలని కోరిక అని అంజిరెడ్డి తాత వెల్లడించారు.

ధైర్యంగా ఉండండి..నేనే కాదు, యావత్తు తెలుగుదేశంపార్టీ మిమ్మల్ని మరిచిపోదు తాతా... అంటూ లోకేష్ అనునయించారు. తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించడం, చంద్రబాబు ప్రమాణస్వీకారం మీరు చూస్తారని ధీమా వ్యక్తం చేశారు లోకేష్.

## గాజుగ్లాసు గుర్తుపై హైకోర్టుకు టీడీపీ

*విచారణ 6కు వాయిదా*

అమరావతి: జనసేనకు కేటాయించిన గాజుగ్లాసు గుర్తును ఇతరులు, స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించకుండా ఆదేశించాలని కోరుతూ టీడీపీ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు గురువారం విచారణ జరిపింది.

ఇతర అభ్యర్థులకు గాజుగ్లాసు గుర్తును కేటాయిస్తే కూటమి నష్టపోతుందని పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. అయితే ఇప్పటికే పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైందని ఈసీ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ దశలో ఇతర అభ్యర్థులకు కేటాయించిన గుర్తులను మార్చలేమని కోర్టు దృష్టికి తెచ్చారు.

ఎలక్ట్రానిక్ బ్యాలెట్‌ను ఇప్పటికే పంపించామన్నారు. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను 6వ తేదీకి వాయిదా వేసింది.

# లోకేష్ సమక్షంలో టీడీపీలోకి భారీగా చేరికలు

## పార్టీలో చేరిన చంద్రగిరి, తిరుపతి, చిత్తూరు నాయకులు

చంద్రగిరి(చైతన్యరథం): ప్రజా ప్రభుత్వ స్థాపనకు కలిసి రావాలన్న టీడీపీ యువనేత నారా లోకేష్ పిలుపునకు విశేష స్పందన లభిస్తోంది. చంద్రగిరి, తిరుపతి, చిత్తూరు నియోజకవర్గాలకు చెందిన పలువురు వైసీపీ ప్రముఖులు గురువారం తొండవాడ జీబీఎస్ కల్యాణ మండపంలోని యువగళం క్యాంపులో లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం మొగరాల సర్పంచ్ బుట్టా మధునాయుడుతో పాటు 100 మంది అనుచరులు, చినకూరపాడుకు చెందిన గుంటూరు గజేంద్రనాయుడు, వంశీతో సహా 100 మంది అనుచరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరితో పాటు చిత్తూరు కార్పొరేషన్ వైసీపీ కోఆర్డినేటర్ ఎల్‌బీఐ లోకేష్ రెడ్డి సహా 25 మంది, గుడిపాల మండల ఎంపీటీసీ జీ హరిప్రసాద్ చౌదరి సహా ఐదుగురు, తిరుపతి నియోజకవర్గానికి చెందిన డాక్టర్ కోడూరు బాలసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఆల్ ముస్లీం జాయింట్ యాక్షన్ కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి రఫీ హిందూస్థానీ సహా 30 మంది ముస్లీం మతపెద్దలు తెలుగుదేశంపార్టీలో చేరారు. వీరందరికీ యువనేత పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. మరో పది రోజుల్లో జరగబోయే ఎన్నికల్లో విధ్వంస పాలనకు ముగింపు పదుతుం దన్నారు. పార్టీలో చేరిన వారు తెలుగుదేశం భారీ విజయానికి కృషిచేయాలని కోరారు.








## టీడీపీ కోసం నాలుగు వీడియో గీతాలు, రెండు షార్ట్ ఫిలిమ్స్

### ఎన్టీఆర్ భవన్‌లో ఆవిష్కరించిన టీడీ జనార్దన్



హైదరాబాద్: ఎన్నికల కోసం టీడీపీకి మద్దతుగా రూపొందించిన నాలుగు వీడియో పాటలను, రెండు షార్ట్ ఫిలిమ్‌లను టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు టీడీ జనార్దన్ విడుదల చేశారు. హైదరాబాద్ లోని ఎన్టీఆర్ భవన్‌లో గురవారం జరిగిన ఈ కార్యక్రమంలో గుమ్మడి గోపాల కృష్ణ రచించి, పాడిన "ఆంధ్రా మాత అల్లాడి పోతోంది ఈ దారుణ, మారణ దౌర్జన్యాలకు మౌనంగా రోదిస్తున్నది" అనే పాటను, చైతన్య ప్రసాద్ రచించిన, రమేష్ కొల్లి రూపొందించిన "తెలుగువీర పిడికిలెత్తి రా రా రా.. మన ఆంధ్రజాతి పౌరుషాగ్ని నీవేరా"...అనే పాటను, గుమ్మడి గోపాల కృష్ణ రచించి, గానం చేసిన మరొక పాట "మేమంతా సిద్ధం.. ఓటు నీకు గుద్దం.. జగన్‌ను గద్దె దింపేద్దాం.. చంద్రబాబును సీఎం చేద్దాం".. అనే పాటను, సుద్దాల అశోక్ తేజ రచించి, ధనుంజయ పాడిన "పిలు పిలు చంద్రబాబుని.. తెలుగు జాతి మేలు కోరే ఒకే ఒక్క నేతని".. అనే పాటను ఆవిష్కరించారు. ఉషారాణి రూపొందించిన రెండు షార్ట్ ఫిలిమ్‌లను ఆవిష్కరించారు. ధర్మచక్రం పేరుతో రెండు పాటలనూ విడుదల చేశారు. ధర్మ చక్రం పేరుతో "ఓ మహాపురుషుడా",.. "నీ చేతిలో బటన్ నొక్కుడు".. రెండు పాటలను విడుదల చేశారు. ఈ సందర్భంగా టీడీ జనార్ధన్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో ఈ రోజు ఉన్న పరిస్థితుల కారణంగా రాష్ట్రం 20 ఏళ్ల వెనక్కి వెళ్లిందన్నారు. అరచకాలు పెచ్చుమీరి ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. వీటిపై చలించి సామాజిక స్పృహ ఉన్న ఉషారాణీ, రమేష్, కొడాలి వెంకటేశ్వర్ రావు, గుమ్మడి గోపాల కృష్ణ వంటి వారు కలిసి ఈ పాటలు, వీడియోలు రూపొందించారు. వారికి ధన్యవాదాలను తెలియజేస్తున్నాన న్నారు. గుమ్మడి గోపాల కృష్ణ మాట్లాడుతూ... గతంలో విడుదల చేసిన పాటలు ప్రజాదరణ పొందాయన్నారు. ల్యాండ్ టైటిల్ అనే భయంకర చట్టం ప్రతి వాడిని నిద్రపోనీయని పరిస్థితిని తీసుకొస్తున్నదన్నారు. ఈ నేపథ్యంలో ప్రజల మనోభావాలు ఎలా ఉన్నాయో స్పందించి, చంద్రబాబు కోసం ముందుకొచ్చి ఈ కార్యక్రమం చేస్తున్నాం. ఈ పాటలను ప్రజల వద్దకు చేర్చి చంద్రబాబుని మరల ముఖ్యమంత్రిని చేసే ఉద్యమంలో మీరందరి సహకారం కావాలని హృదయపూర్వకంగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కొడాలి వెంకటేశ్వరరావు, ఉషారాణి, రమణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో 14 సమస్యాత్మక నియోజకవర్గాలు

***- వాటిలో 100 శాతం ం వెబ్ కాస్టింగ్***

***- సీఈఓ ముఖేష్ కుమార్ మీనా***



అమరావతి: రాష్ట్రానికి వచ్చిన ఎన్నికల పరిశీలకులు 14 నియోజకవర్గాలను సమస్యాత్మకం అని గుర్తించారని, వారి సిఫారసుల మేరకు ఆ 14 నియోజకవర్గాల్లో 100 శాతం వెబ్ కాస్టింగ్ అమలు చేస్తామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. సీఈఓ మీనా గురువారం విజయవాడలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో 64 శాతం పోలింగ్ కేంద్రాలను వెబ్ కాస్టింగ్ పరిధిలోకి తీసుకువస్తామని తెలిపారు. పల్నాడు జిల్లాలో మాచర్ల, గురజాల, వినుకొండ, పెదకూరపాడు... ప్రకాశం జిల్లాలో ఒంగోలు... నంద్యాల జిల్లాలో ఆళ్లగడ్డ... తిరుపతి జిల్లాలో తిరుపతి, చంద్రగిరి... ఎన్టీఆర్ జిల్లాలో విజయవాడ సెంట్రల్... చిత్తూరు జిల్లాలో పుంగనూరు, పలమనేరు... అన్నమయ్య జిల్లాలో పీలేరు, రాయచోటి, తంబళ్లపల్లె నియోజకవర్గాల్లో పూర్తిస్థాయిలో వెబ్ కాస్టింగ్ అమలు చేస్తామని మీనా చెప్పారు. ఎన్నికల పరిశీలకుల సిఫారసుల మేరకు సమస్యాత్మక నియోజకవర్గాల్లో కేంద్ర బలగాలను మోహరిస్తామని వెల్లడించారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల పరిశీలకులతో చర్చించిన మీదట ఆదేశాలు జారీ చేశామని అన్నారు. ఏపీలో మొత్తం 4.14 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. రాష్ట్రంలో సర్వీస్ ఓటర్ల సంఖ్య 65,707 అని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతానికి 46,389 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1,500 మంది ఓటర్లకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఓటర్ల సంఖ్య 1,500 దాటితే అదనంగా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఏపీలో ఓటర్ల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని 224 అదనపు పోలింగ్ కేంద్రాల కోసం కేంద్ర ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు పంపామని మీనా వెల్లడించారు. ఈసారి ఎండలు తీవ్రంగా ఉన్నాయని, రాష్ట్రంలో కొన్నిచోట్ల 44, 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని మీనా తెలిపారు. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకున్న కేంద్ర ఎన్నికల సంఘం కొన్ని సూచనలు చేసిందని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో పరిస్థితిని బట్టి షామియానాలు, టెంట్లు, తాగునీరు, గొడుగులు, కుర్చీలు, ఫ్యాన్లు, అవసరమైతే కూలర్లు ఏర్పాటు చేయాలని పేర్కొందని వివరించారు. ఏపీలో ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి ఇప్పటివరకు 864 ఎఫ్ఐఆర్ లు నమోదు చేశామని, వివిధ ప్రాంతాల్లో తనిఖీల సందర్భంగా 9 వేల కేసులు నమోదు చేశామని సీఈవో వెల్లడించారు. నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు రూ.203 కోట్ల సొత్తు సీజ్ చేశామని అన్నారు. రూ.105 కోట్ల విలువైన నగలు, రూ.47 కోట్ల నగదు సీజ్ చేసినట్టు చెప్పారు. సీ విజిల్ యాప్ ద్వారా ఇప్పటివరకు 16,345 ఫిర్యాదులు అందాయని, వాటిలో 10,403 ఫిర్యాదులు పరిష్కారం అయ్యాయని తెలిపారు. హింసాత్మక ఘటనల్లో ఇద్దరు మృతి చెందగా, 156 మంది గాయపడ్డారని పేర్కొన్నారు. ఇక, జనసేన పార్టీ గాజు గ్లాసు గుర్తుకు సంబంధించి ఈసీ కీలక నిర్ణయాలు తీసుకుందని చెప్పారు. జనసేన పార్టీ పోటీ చేసే రెండు లోక్ సభ స్థానాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇతరులకు గాజు గ్లాసు గుర్తు కేటాయించబోమని తెలిపారు. అదే సమయంలో జనసేన పార్టీ పోటీ చేసే 21 అసెంబ్లీ నియోజకర్గాలు ఏ లోక్‌సభ స్థానాల పరిధిలోకి వస్తాయో, ఆ లోక్‌సభ స్థానాల పరిధిలో కూడా గాజు గ్లాసు గుర్తును ఇతరులకు కేటాయించబోమని ఈసీ ఏపీ హైకోర్టు కు స్పష్టం చేసిందని మీనా వివరిం చారు. అందుకు ఏపీ హైకోర్టు కూడా అంగీకరించిందని వెల్లడించారు. ఈ మేరకు పలు నియోజకవర్గాల్లో ఇతర అభ్యర్థులకు గుర్తులు మార్చామని, వారికి నోటీసులు ఇచ్చామన్నారు. వారికి రెండో ఆప్షన్ ప్రకారం గుర్తులు కేటాయించి, అభ్యర్థుల తుదిజాబితా ఖరారు చేశామని పేర్కొన్నారు.

టూకీగా..

## సీబీఐ విచారణకు ఎందుకు భయపడుతున్నారు

**- జగన్‌కు షర్మిల సూటిప్రశ్న**

కడప: వివేకా హత్య కేసులో సీబీఐ విచారణకు జగన్ ఎందుకు బయపడుతున్నారని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ప్రశ్నించారు. కడప జిల్లా పెద్దముడియం మండలంలో గురువారం జరిగిన సభలో షర్మిల మాట్లాడుతూ రాముడికి లక్ష్మణుడు ఎలాగో... వైఎస్ రాజశేఖరరెడ్డికి వైఎస్ వివేకా అలాగే అని చెప్పారు. వివేకాను గొడ్డలితో ఏడు సార్లు క్రూరంగా నరికి దారుణంగా హతమార్చారని అన్నారు. వివేకా హత్య జరిగి ఐదేళ్లు అయిపోయిందని... ఇంత వరకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తంచేశారు. వివేకా అంటే వైఎస్‌కు ఎంతో ఇష్టమని...అలాంటి వ్యక్తిని చంపిన వారిని జగన్ కాపాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వివేకాను ఎవరు చంపారో అందరికీ తెలుసని షర్మిల అన్నా రు. హత్యకు సంబంధించిన ఆధారాలన్నీ సీబీఐ వద్ద ఉన్నా యన్నారు.

వైఎస్ అవినాష్‌రెడ్డి నిందితుడు అనే సాక్ష్యాలు కూడా ఉన్నాయని తెలిపారు. కర్నూలులో అవినాష్ ని అరెస్ట్ చేసేందుకు సీబీఐ అధికారులు వెళ్తే అక్కడ కర్ఫ్యూ వాతావరణం సృష్టించారని మండిపడ్డారు. అవినాష్‌ను అరెస్ట్ చేయకుండా జగన్ అన్ని విధాలా అడ్డుపడ్డారని చెప్పారు. వివేకా హంతకులను జగన్ వెనకేసుకొస్తున్నారని దుయ్యబట్టారు. జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వివేకా కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని కోరారని... సీఎం అయిన తర్వాత సీబీఐ విచారణ వద్దంటున్నారని విమర్శించారు. సీబీఐ విచారణకు జగన్ ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు.

## రూ.2 వేల కోట్ల నగదు పట్టివేత...

**ఆర్బీఐ నగదుగా తేల్చిన పోలీసులు**

అనంతపురం: అనంతపురం జిల్లా పామిడి వద్ద 4 కంటైనర్ల నిండా నగదు పట్టుబడింది. ఎన్నికల కోడ్ కారణంగా పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా, ఈ నాలుగు కంటైనర్లను ఆపి తనిఖీలు చేశారు. ఒక్కో కంటైనర్‌లో రూ.500 కోట్ల చొప్పున మొత్తం రూ.2 వేల కోట్లు ఉన్నట్టు గుర్తించారు. పోలీసులు ఈ కంటైనర్లలోని డబ్బుకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ నగదు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ)కి చెందినదని తేల్చారు. ఈ రూ.2 వేల కోట్ల నగదును ఆర్బీఐ కొచ్చి నుంచి హైదరాబాద్ కు తరలిస్తోందని అధికారులు తెలిపారు. రికార్డులన్నీ సక్రమంగా ఉండడంతో ఆ కంటైనర్లను అధికారులు పంపించివేశారు.

## రేపటి నుంచి సేవలు నిలిపేస్తాం

**ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రుల హెచ్చరిక**

అమరావతి: బకాయిలు చెల్లించకపోతే ఈ నెల 4వ తేదీ నుంచి ఆరోగ్యశ్రీ కింద సేవలు నిలిపి వేస్తామని జగన్ ప్రభుత్వానికి నెట్‌వర్క్ ఆసుపత్రులు అల్టిమేటమ్ ఇచ్చాయి. తమ సమస్యలు, డిమాండ్లతో ఏపీ ఆరోగ్యశ్రీ ట్రస్టు సీఈవోకు లేఖ రాశాయి. 4వ తేదీనుంచి నగదు రహిత సేవలు నిలిపివేస్తామని లేఖలో స్పష్టం చేశారు. ఆరు నెలలుగా బకాయిలపై పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశాయి. ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో అప్పులపాలయ్యామని ఆవేదన వ్యక్తం దేశాయి.

## వైసీపీకి అమరావతి ఎంపీపీ రాజీనామా

అమరావతి: అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార వైసీపీకి తగిలింది. పల్నాడు జిల్లాలోని అమరావతి ఎంపీపీ మేకల హనుమంతరావు యాదవ్ వైసీపీకి రాజీనామా చేశారు. వైసీపీ రాష్ట్ర పంచాయతీ రాజ్ వింగ్ ప్రెసిడెంట్ పదవికి కూడా ఆయన రాజీనామా చేశారు. తన అనుచరులతో కలిసి వైసీపీకి గుడ్ బై చెప్పారు మేకల హనుమంతరావు. పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు వైఖరితో విసుగుచెందామని.. సంవత్సరన్నర కాలంగా వేధింపులకు గురిచేశారని హనుమంతరావు యాదవ్ ఆరోపించారు. బీసీల ఎదుగులను ఆయన ఓర్వలేకపోతున్నారని అన్నారు.

వైసీపీ ఎంపీ అభ్యర్థిగా అనిల్ కుమార్ యాదవ్ వచ్చినా కొత్తగా ఒరిగిందేమీ లేదన్నారు. పార్టీ పెద్దలకు సమాచారం అందించినా పట్టించుకోలేదని హనుమంతరావు ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీలో వరుసగా జరుగుతున్న అవమానాలను భరించలేక తమ అనుచరులతో సహా పార్టీకి రాజీనామా చేస్తున్నాం అని హనుమంతరావు తెలిపారు.

# రంగుల పిచ్చితో రూ.2300 కోట్లు తగలేసిన జగన్

**- పాలకొండలో ధ్వజమెత్తిన జనసేనాని**

పాలకొండ: ప్రభుత్వ భవనాలకు వైకాపా రంగులు వేయడానికి రూ.1300 కోట్లు, తీసేయడానికి రూ.వెయ్యి కోట్లు ఖర్చు పెట్టారు.. రంగుల పిచ్చిలో వైకాపా ప్రభుత్వం రూ.2,300 కోట్లు దుబారా చేసిందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ విమర్శించారు. అందులో రూ.220 కోట్లు వెచ్చిస్తే తోటపల్లి రిజర్వాయర్ ఎడమ కాలువ పూర్తయ్యేదన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండలో గురువారం నిర్వహించిన వారాహి విజయయాత్ర సభలో పవన్ ప్రసంగించారు. సిక్కోలు యువత భగభగ మండే నిప్పుకణికలు.. తెగించి పోరాడాలి. 1960లో భామిని మండలంలో జగన్ లాంటి దోపిడీదారుల దాష్టీకాలు తట్టుకోలేక ఉత్తరాంధ్ర ప్రజానీకం తిరగబడింది. ఆ రోజులు మళ్లీ వస్తాయని జగన్‌కు చెప్పండి. గ్రామం.. సంగ్రామంగా మారడానికి ఎక్కువ సమయం



పట్టదు. తప్పు జరిగినప్పుడు ఎదిరించకపోతే మన భవిష్యత్తు దెబ్బతింటుంది. జై ఉత్తరాంధ్ర అంటే సరిపోదు.. అన్యాయం జరిగినప్పుడు తిరబడాలి. కూటమి ప్రభుత్వం వచ్చాక సీతంపేటలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పూర్తి చేస్తాం. వృద్ధాప్య పింఛను రూ.4వేలు ఇస్తాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. ప్రతి రైతుకు ఏటా రూ.20వేల పెట్టుబడి సాయం అందిస్తాం. సీపీఎస్ సమస్యకు ఏడాదిలోపు పరిష్కారం చూపుతాం. ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు అందేలా చర్యలు తీసుకుంటాం. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తాం. వారి సంక్షేమ నిధికి రూ.కోటి విరాళం ఇస్తా. పంచాయతీలకు కేంద్ర నిధులు అందించే బాధ్యత తీసుకుంటాం. ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా కల్పిస్తాం. పాలకొండలో పరిశ్రమలు, పెట్టుబడులు పెట్టే బాధ్యత తీసుకుంటామని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు.

# జలగలా పీడించిన జగన్‌ను సాగనంపండి

**- చీపురుపల్లిలో బాలకృష్ణ పిలుపు**



చీపురుపలి: రాష్ట్రానికి నష్టం వాటిల్లిన ప్రతీసారి ప్రజలు మేల్కొని, టీడీపీకి పట్టం కట్టి రాష్ట్ర పునర్నిర్మాణానికి సహకరించారని టీడీపీ అగ్రనాయకుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. విజయనగరం జిల్లా చీపురుపల్లిలో గురువారం జరిగిన స్వర్ణాంధ్ర సాధికార యాత్రలో బాలకృష్ణ మాట్లాడారు. జగన్.. ప్రజలను జలగలా పీడించారన్నారు. నవరత్నాలంటూ ప్రజల నడుములు విరిచారని విమర్శించారు. నా అక్క చెల్లెళ్లు, అన్నదమ్ములంటూ ఆస్తులు లాక్కుంటున్నారని మండిపడ్డారు. నాయకుడు అంటూ నయవంచకుడిగా మారారు. చీపురుపల్లిలో తోటపల్లి కాలువ పనులను గాలికొదిలేశారు. బొత్స మేనల్లుడు ఫెర్రో అల్లాయిస్ పరిశ్రమను తరిమేశారు. ఆ పరిశ్రమ స్థలాలను కబ్జా చేశారు. అక్రమ మైనింగ్ వ్యాపారంతో రూ.కోట్లు కొల్లగొట్టారు. వైసీపీ పాలనను ప్రజలు మట్టిలో కలిపే సమయం వచ్చింది. ఓటు పోటుతో దుర్మార్గ పాలన అంతానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని బాలకృష్ణ అన్నారు.

# జనసేన నేత ఇంటిపై దాడి... మచిలీపట్నంలో ఉద్రిక్తత

**-పోలీస్ స్టేషన్ వద్ద బైఠాయించిన టీడీపీ, జనసేన శ్రేణులు**

**-ఎస్పీ కార్యాలయానికి తరలి వెళ్లిన కొల్లు రవీంద్ర, వల్లభనేని బాలశౌరి**

మచలీపట్నం: కృష్ణా జిల్లా మచిలీపట్నంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వైసీపీ అభ్యర్థి పేర్ని కిట్టు వర్గీయులు జనసేన నేత కర్రి మహేశ్ ఇంటిపై దాడికి పాల్పడ్డారు. పేర్ని కిట్టు మచిలీపట్నంలోని ఓ కాలనీలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన సమయంలో ఈ ఘటన జరిగింది. జనసేన నేత కర్రి మహేశ్ ఇంటి ఎదుట వైసీపీ నేతలు బాణసంచా కాల్చడంతో, కర్రి మహేశ్ కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ఇంటి ఎదుట కాల్చాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. దాంతో రెచ్చిపోయిన పేర్ని కిట్టు అనుచరులు... మహేశ్ ఇంటి వద్ద వీరంగం వేశారు. ఇంట్లోకి వెళ్లి దౌర్జన్యం చేశారు... మహిళలపైనా దురుసుగా ప్రవర్తించారు. ఈ నేపథ్యంలో, జనసేన, టీడీపీ నేతలు బాధిత కుటుంబ సభ్యులతో కలిసి పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. ఫిర్యాదు చేసినా పోలీసులు చర్యలు తీసుకోలేదంటూ జనసేన, టీడీపీ నేతలు, కర్రి మహేశ్ కుటుంబ సభ్యులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. బాధితులకు మాజీ మంత్రి, మచిలీపట్నం టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్ర, జనసేన నాయకుడు బండి రామకృష్ణ మద్దతు పలికారు. అంతేకాదు, కొల్లు రవీంద్ర, జనసేన ఎంపీ అభ్యర్థి బాలశౌరి భారీ సంఖ్యలో కార్యకర్తలతో కలిసి ఎస్పీ కార్యాలయానికి తరలి వెళ్లారు. బాధితులకు న్యాయం చేయాలంటూ ఆందోళన చేపట్టారు.

**ఈసీ, గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తాం: బాలశౌరి, కొల్లు**

మహేశ్ కుటుంబ సభ్యులపై దాడికి పాల్పడిన పేర్ని కిట్టు అనుచరులపై చర్యలు తీసుకోవాలని ఎన్డీఏ కూటమి మచిలీపట్నం ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బాలశౌరి, కొల్లు రవీంద్ర డిమాండ్ చేశారు. మచిలీపట్నం పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా అనంతరం జిల్లా ఎస్పీ కార్యాలయానికి కార్యకర్తలతో కలిసి ర్యాలీగా వెళ్లారు. ఎస్పీ కార్యాలయం లోపల వందలాదిమంది కార్యకర్తలతో న్యాయం కోసం బైఠాయించారు. రేపటిలోగా పేర్ని నాని, అతని కుమారుడు కిట్టు, అనుచర వర్గాన్ని అరెస్టు చేయాలని బాలశౌరి డిమాండ్ చేశారు. లేని పక్షంలో వేలాది మంది కార్యకర్తలతో పేర్ని నాని ఇంటిని ముట్టడిస్తామన్నారు. మహేశ్ కుటుంబంపై జరిగిన దాడిపై కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలతో పాటు రాష్ట్రపతి, గవర్నర్కు ఫిర్యాదు చేస్తామన్నారు.

## నదుల అనుసంధానానికి కట్టుబడి ఉన్నాం

***- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ***

పార్వతీపురం: నదుల అనుసంధానానికి బీజేపీ కట్టుబడిఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో అనేక అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా వెంకంపేటలో కూటమి అభ్యర్థుల తరపున నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. నదుల అనుసంధానానికి భాజపా కట్టుబడి ఉందని చెప్పారు. వీలున్న ప్రతి చోటా నీటిని సంరక్షించుకోవాలని కోరారు. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో 90 శాతం ప్రజలు పల్లెల్లోనే ఉండేవారని... ఇప్పుడు 80 శాతం మంది నగరాలకు వలస వెళు న్నారన్నారు. దీంతో పల్లెల్లో సాగు చేసే వారి సంఖ్య క్రమంగా తగ్గిపోతోందని తెలిపారు. పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతికి రూ.లక్షల కోట్లు చెల్లిస్తున్నట్లు నితిన్ గడ్కరీ తెలిపారు.

## నిన్ను ఉప్మా ముద్రగడ అంటున్నారు

**- పృథ్వీరాజ్ సెటైర్లు**

భీమవరం: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంపై సినీ నటుడు పృథ్వీరాజ్ మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాపు సమాజం ముద్రగడను అసహ్యించుకుంటోందంటూ వ్యాఖ్యలు చేశారు. గురువారం భీమవరంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి అంజిబాబు తరుపున ఎన్నికల ప్రచారంలో పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముద్రగడను దుమ్మెత్తిపోశారు. ముద్రగడ నీకు సిగ్గుందా.. నీకు రెడ్డికాపు అనే పేరు నేనే పెట్టా.. నీవు చస్తే ఎవడైనా విగ్రహం పెడతాడా. ముద్రగడ నువ్వు కాపు నాయకుడు అనే ముద్ర తీసేయ్. కాపులు నిన్ను అసహ్యించుకుంటున్నారు. నిన్ను ఉప్మా ముద్రగడ అంటున్నారు" అంటూ పృథ్వీరాజ్ విమర్శించారు.

# ఉద్యోగుల ఓట్ల కోసం జగన్‌రెడ్డి కుయుక్తులు

- ఇన్నాళ్లూ అవమానించి ఇప్పుడు కూపన్‌లు, గిఫ్ట్‌ల పేరుతో ప్రలోభాలు
- ఎన్నికల వేళ జగన్ వలలో చిక్కుకోవద్దు
- పోస్టల్ బ్యాలెట్‌తో బుద్ధి చెప్పాలి
- టీడీపీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు పిలుపు

అమరావతి (చైతన్యరథం): గడిచిన ఐదేళ్లుగా ఉద్యోగులను ఏడిపించి, నేడు గిఫ్టులు, కూపన్‌లు ఇచ్చి వారి ఓట్లను కొట్టేయడానికి జగన్ రెడ్డి ప్రలోభాలకు తెరలేపాడని, కొత్త కుయుక్తులు పన్నుతున్నాడని టీడీపీ ఎమ్మెల్సీ అశోక్‌బాబు విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో అశోక్‌బాబు మాట్లాడుతూ టీడీపీ పోరాటాలతో ఎన్నికల కమిషన్ నిర్ణయంతో పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకునే విధానం సులువు అయిందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో ఉద్యోగుల ఓట్లు కీలకం కానున్నాయి. గతంలో 2 నుండి 3 లక్షలలోపు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉండేవి. గత ఎన్నికల్లో 59 వేల పోస్టల్ బ్యాలెట్ ఓట్లు చెల్లలేదు. ఇన్ని చెల్లని ఓట్లపై ఎన్నికల అధికారులు కూడా ఆశ్చర్యపోయారు. 2024లో రికార్డ్ బ్రేక్ అయ్యేలా దాదాపుగా 4,54,686 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు నమోదు అయ్యాయి. గతంలో బ్యాలెట్ పేపర్లు బయటకు ఇవ్వడంతో అది దుర్వినియోగం అయ్యేది ఈ సారి ఆ అవకాశం లేదు. మే 13 కంటే ముందే ఓటు హక్కు వినియోగించుకునేలా ఎలక్షన్ కమిషన్ చర్యలు చేపట్టింది. ఎలక్షన్ కమిషన్ చర్యలతో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పెరగడం హర్షణీయమని అశోక్‌బాబు అన్నారు.

### కనీస గౌరవం లేదు

వైసీపీ రివర్స్ పీఆర్సీతో ఉద్యోగస్తులు తీవ్రంగా నష్టపోయారు. 7,500 కోట్ల డీఏ బకాయిలకు అతీగతీ లేదు. ప్రభుత్వం కట్టాల్సిన సీపీఎస్ వాటా కట్టడంలేదు. వైసీపీ పాలనలో ఉద్యోగులకు గౌరవం లేకుండా పోయింది. లిక్కర్ షాపుల వద్ద, బాత్రూమ్ వద్ద ఉద్యోగులను నిలబెట్టి అవమానించారు. ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకుని ఉద్యోగులను అవమానించిన వైసీపీకి బుద్ధి చెప్పాలి. ఇప్పుడు గిఫ్టులు ఇచ్చి ఉద్యోగులను వైసీపీ మరోసారి మోసం చేయాలని చూస్తోంది. వైసీపీ మోసాలకు, ఓట్ల కోసం వేస్తున్న వలలో ఉద్యోగులు పడరాదని అశోక్‌బాబు హితవు పలికారు.

గతంలో ఉద్యోగస్తులు తమ సమస్యలపై ధర్నా చేస్తుంటే ఉద్యోగ సంఘాలను పిలిచి వైసీపీ బెదిరించింది. టీడీపీ పాలనలో ఎప్పుడూ ఉద్యోగస్తులను బెదిరించలేదు. ఉద్యోగులు విధులను సక్రమంగా చేయమని చెప్పింది. ఉద్యోగులను గౌరవించింది. వైసీపీలో పడ్డ కష్టాలు, నష్టాలు తీరాలంటే పోస్టల్ బ్యాలెట్ ఓట్లను టీడీపీకి వేసి గెలిపించాలని అశోక్‌బాబు పిలుపు ఇచ్చారు.

### టీడీపీ పాలనలోనే ప్రయోజనాలు

టీడీపీ పాలనలోనే ఉద్యోగస్తులకు మేలు జరిగింది. గౌరవం దక్కింది. టీడీపీ అందరి సంక్షేమం కోసం పాటుబడుతోంది. అందరికీ ఆరోగ్యం కోసం ప్రత్యేక చొరవ తీసుకుని యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ ను తీసుకు వచ్చింది. నిధులు ఇవ్వకపోవడంతో వైసీపీ పాలనలో ఉద్యోగులకు సరైన వైద్యం కూడా అందలేదు. కూటమి తీసుకు వచ్చిన స్కీమ్‌తో ఉద్యోగులకు కూడా ప్రయోజనం ఉంటుందని అశోక్‌బాబు అన్నారు.



రాష్ట్రంలో ఐదు లక్షల పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉన్నాయి. పోస్టల్ బ్యాలెట్ ఓట్లను ఉద్యోగులు సద్వినియోగం చేసుకుని జగన్ రెడ్డికి బుద్ధి చెప్పాలి. కూటమి అధికారంలోకి వస్తే ఉద్యోగులకు అన్ని రకాలుగా మేలు జరుగుతుంది. వైసీపీ పాలనలో ఉద్యోగస్తుల్లో ఏ వర్గానికీ మేలు జరగలేదు. ఉద్యోగులను మోసగించిన జగన్‌ను ఇంటికి పంపాలని అశోక్‌బాబు కోరారు.

# ఎన్డీఏ మేనిఫెస్టోలో బ్రాహ్మణ సంక్షేమం, అభివృద్ధి, భద్రతకు పెద్దపీట

## ఇచ్చిన హామీలన్నీ విస్మరించారని జగన్‌పై మండిపడ్డ బుచ్చి రాంప్రసాద్

- వైసీపీ తాజా బడ్జెట్‌లో బ్రాహ్మణులకు మొండిచేయి
- ఎన్డీఏ మేనిఫెస్టోను స్వాగతిస్తున్న ప్రజలు
- దేవాలయాలు, అర్చకులపై దాడుల్లో ఎంతటివారున్నా వదిలేది లేదు
- దేవాలయాల రక్షణకు టీడీపీ కట్టుబడి ఉంది

అమరావతి(చైతన్యరథం): బ్రాహ్మణుల సంక్షేమం కోసం చంద్రబాబు కృషి చేస్తుంటే, జగన్ రెడ్డి ఇచ్చిన హామీలను మరిచి 99% అమలు చేశామని అబద్ధపు ప్రచారాలు చేసుకుంటున్నారని టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ మండిపడ్డారు. గురువారం మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న బుచ్చి రాంప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ తాజాగా విడుదల చేసిన మేనిఫెస్టోపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా 2024 వైసీపీ, కూటమి మేనిఫెస్టోలోని తేడాలను వివరించారు.

### పచ్చి అబద్ధాలతో 2024 వైసీపీ మేనిఫెస్టో

ఎన్డీఏ కూటమి మేనిఫెస్టో విడుదల చేసిన రోజు చరిత్రలో మరచిపోలేని రోజుగా బ్రాహ్మణ సమాజం భావిస్తోంది. బ్రాహ్మణ సంక్షేమం, అభివృద్ధి, భద్రత అనే మూడు ప్రామాణికాలపై పద్ధతి ప్రకారం ఆలోచించి ఎన్డీఏ మేనిఫెస్టోకు రూపకల్పన చేశారు. 2019 వైసీపీ మ్యానిఫెస్టోలో అన్ని కులాల వారికి విడిగా హామీలు ఇచ్చారు కానీ బ్రాహ్మణులుకు ప్రత్యేకంగా ఎటువంటి హామీలు, వాగ్దానాలు ఇవ్వలేదు. కేవలం హిందూ దేవాలయాలు అని మాత్రం ప్రస్తావించారు. అందులో ఇచ్చిన నాలుగు వాగ్దానాల్లో అర్చకుల రిటైర్మెంట్ వయసుని రద్దు చేస్తామన్నది తప్ప ఇంకే వాగ్దానాన్ని జగన్‌రెడ్డి నెరవేర్చలేదు. 2019 మార్చిలో 6 సీ దేవాలయాల్లో పనిచేసే అర్చకుల జీతాలను నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెంచారు. అప్పట్లో ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు జగన్‌రెడ్డి.. జీఓలో సూచించిన వేతనం కంటే అదనంగా 25% పెంచుతామని హామీ ఇచ్చి మాట తప్పాడు. దేవాలయాల్లో ధూప, దీప, నైవేద్యాలు, అర్చకుల వేతనాల (పంచాయతీ జనాభా బట్టి)కు నెలకు రూ.10 వేల నుంచి రూ.35 వేలు ఇస్తామని మాట ఇచ్చి మడమ తిప్పాడు. అర్చకులకు ఇళ్ల స్థలాలు కేటాయించి వారికి ఇళ్లు కట్టిస్తామని చెప్పి ఇంతవరకు ఒక్క ఇల్లు కూడా కట్టలేదు. ఇచ్చిన నాలుగు హామీల్లో మూడు హామీలు మరిచి మరలా 2024 మేనిఫెస్టో అంటూ అబద్ధాలాడుతున్నారు. ఇప్పుడిచ్చిన మేనిఫెస్టోలో కూడా ఎక్కడా కూడా బ్రాహ్మణ సంక్షేమం అని పెట్టలేదు. ఏమి చేయకుండా అన్ని చేశామని జగన్ రెడ్డి పచ్చి అబద్ధాలాడుతున్నారు. రామతీర్థంలో రాముల వారి తల తీసిన దుండగులను, అంతర్వేదిలో రథం దగ్ధం చేసిన కిరాతకులను పట్టుకోలేదు కానీ పురాతన ఆలయాల పునరుద్ధరణ చేశామని ప్రజలను జగన్ మోసం చేస్తున్నారు. బెజవాడ కనకదుర్గమ్మ గుడిలో వెండి సింహాలను దొంగతనం చేసిన దొంగలను పట్టుకోలేదు. తిరుమల-తిరుపతి దేవస్థానంలో అన్యమత ప్రచారాలు జరిగాయి. అమ్మవారితో పెట్టుకున్న మాజీ మంత్రి వేరే నియోజకవర్గానికి పారిపోయాడు. 2014 పాదయాత్రకు ముందు బ్రాహ్మణులకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని చెప్పిన చంద్రబాబు చెప్పినట్లుగానే బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. బ్రాహ్మణ కార్పొరేషన్ కోసం గొల్లపూడిలో పెద్ద భవనాన్ని చంద్రబాబు కట్టించారు. సొంత భవనమున్నది కేవలం బ్రాహ్మణ కార్పొరేషన్‌కు మాత్రమే. అది చంద్రబాబుకు బ్రాహ్మణ సమాజం పట్ల ఉన్న నిబద్ధత. కానీ జగన్ రెడ్డి ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా బ్రాహ్మణ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసింది. ఇప్పుడు బ్రాహ్మణ కార్పొరేషన్ భవనంలో పిచ్చి మొక్కలు మొలిచి పాడుబడిపోతోంది. కార్పొరేషన్‌లో ఒక్క రూపాయి నిధి లేదు. నవరత్నాలను బడ్జెట్‌లో చూపించి, లబ్ధిదారులకు డబ్బులు పంచడం తప్ప ఒక్క ఒక్క కుల కార్పొరేషన్‌కు కూడా జగన్ ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. 5,416 ఆలయాలకు నిత్య ధూప, దీప, నైవేద్యాలకు నిధులు పెంచామని పచ్చి అబద్ధాలాడుతున్నారు. ఒక్క రూపాయి కూడా అర్చకులకు ఇవ్వలేదు. దేవాలయాలపై దాడులు చేసి గత ప్రభుత్వంలో కూల్చిన దేవాలయాలను పునరుద్ధరించామని జగన్ అవాస్తవాలు చెప్పుకుంటున్నారు. దేవాలయాల్లో పూర్తిగా కమిటీలు వేసిన సందర్భాలు లేవు కానీ బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 50% రిజర్వేషన్ కల్పించామని చెప్పుకుంటున్నారు. ఇక బెజవాడ దుర్గమ్మ గుడి అభివృద్ధి పనులు ఏ మాత్రం జరిగాయో అమ్మవారికే తెలుసు. నవరాత్రులకు కనకదుర్గమ్మ గుడికి సీఎం వస్తే డౌన్ డౌన్ సీఎం అని భక్తులు అరిచారు కూడా. శ్రీశైలం దేవస్థానంలో అభివృద్ధి ఏ మాత్రం జరిగిందో తెలియదు కానీ, భ్రమరాంబిక అమ్మవారికి పెట్టే కైంకర్యాల్లో ఎముకలు వచ్చిన ఘటన మాత్రం జగన్ ప్రభుత్వ నిర్వాకానికి నిలువెత్తు నిదర్శనం. హిందూ మతం, హిందూ దేవాలయాల పట్ల జగన్ రెడ్డికి ఏమాత్రం గౌరవం లేదు. సంప్రదాయాలు, సంస్కారం, పద్ధతులు ఏమీ తెలియకుండా గుడి అంటూ జగన్‌రెడ్డి నివాసంలో సినిమా సెట్టింగ్ వేసుకున్నారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో యాగాలు నిర్వహించిన సమయంలో ఆ పరిసరాల్లో చెప్పులు వేసుకొని తిరిగిన ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి హిందువుల నమ్మకాలను అవమానించారు. ఐదేళ్ళలో ఏ దేవాలయానికీ ముఖ్యమంత్రి సతీసమేతంగా వెళ్ళి పట్టువస్త్రాలు సమర్పించిన దాఖలాలు లేవు. అదే మన రాష్ట్రానికి అరిష్టంగా మారి రాష్ట్రం అధోగతి పాలయింది. బ్రాహ్మణులకు చేసేది ఏమీ లేదని వైసీపీ తాజా మేనిఫెస్టో స్పష్టంగా చెబుతోంది. గతంలో ఇంత చేసుకున్నామని అబద్ధాలు రాసుకున్నారు కానీ తిరిగి అధికారంలోకి వస్తే బ్రాహ్మణులకు ఏమి చేస్తారో చెప్పలేదని బుచ్చి రాంప్రసాద్ స్పష్టం చేశారు.

### బ్రాహ్మణుల సంక్షేమమే ఎన్డీఏ మేనిఫెస్టో అజెండా..

హిందూ దేవాలయాలు-బ్రాహ్మణ సంక్షేమం అంటూ ఎన్డీఏ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు బ్రాహ్మణుల పట్ల కూటమి పార్టీలకు ఉన్న గౌరవానికి, ఆ పార్టీల సంస్కారానికి అద్దం పడుతున్నాయి. ఎంతోమంది అర్చకులతో తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ సాధికార సమితి మేధోమథనం చేసింది. ఆ నివేదికను చంద్రబాబుకి మేనిఫెస్టో రూపకల్పన కోసం ఇచ్చాం. మేనిఫెస్టోలో అన్ని కులాలతో పాటు బ్రాహ్మణులకు కూడా సమానమైన స్థానం కేటాయించారు. దేశ చరిత్రలోనే మొదటిసారి హిందూ దేవాలయాలు, సత్రాల ఆస్తుల పరిరక్షణకు హిందూ ఎండోమెంట్ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పడాన్ని రాష్ట్ర ప్రజలు స్వాగతిస్తున్నారు. బ్రాహ్మణ సమాజం మొత్తం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తోంది. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని దేవాలయాలకు రక్షణ ఉంటుంది. ఎండోమెంట్స్ శాఖలో పనిచేసే ఉద్యోగులందరికీ ఎండోమెంట్స్ బోర్డు ద్వారా జీతాలు అందిస్తారు. ప్రైవేటు అర్చకులకు కనీస వేతనం ఇస్తామని నారా లోకేష్ హామీ ఇచ్చారు. ఇప్పుడు దానినే మేనిఫెస్టోలో చేర్చారు. వార్షిక ఆదాయం రూ.50 వేలకు పైన ఉన్న ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు కనీస వేతనం రూ.15 వేలకు, వార్షిక ఆదాయం రూ.50 వేలకు తక్కువ ఉన్న ఆలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు ధూప, దీప, నైవేద్యం కింద ఇచ్చే మొత్తాన్ని నెలకు రూ.5 వేల నుంచి రూ.10 వేలకు ఎన్డీఏ ప్రభుత్వం పెంచనుంది. వైదిక, ఆగమశాస్త్ర సంబంధ విషయాల్లో ఆయా ఆలయాలకు పూర్తి స్వతంత్ర ప్రతిపత్తి కల్పిస్తారు. తిరుపతి, ఒంటిమిట్ట వంటి పుణ్య క్షేత్రాల పవిత్రతకి మూలధారాలైన చారిత్రక కట్టడాల పునరుద్ధరణ చేయనున్నాం. దేవాలయాలకు పూర్తి రక్షణ కల్పించనున్నాం. వాటితో పాటు వైసీపీ పరిపాలనలో దేవాలయాలపై జరిగిన దాడులకు, అర్చకులపై జరిగిన



దాడులకు బాధ్యులైన వారికి శిక్షపడే విధంగా ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలో ఇప్పటివరకు అర్చకులపై దాడులు చేసిన వారిని ఎంతటివారైనా వదిలి పెట్టేది లేదు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక పురోహితులను, వంట బ్రాహ్మణులను కులవృత్తిగా గుర్తిస్తారు. బ్రాహ్మణ కార్పొరేషన్, బ్రాహ్మణ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీని బలోపేతం చేస్తాం. తిరుపతితో సమానంగా అన్ని దేవాలయాల్లో పుజారితో పాటు ఒక బ్రాహ్మణుడిని ట్రస్ట్ బోర్డు మెంబర్‌గా నియమిస్తాం. బ్రాహ్మణులు అపరకర్మలు చేసుకోవడానికి ప్రతి నియోజకవర్గంలో ఒక భవనం కట్టించి ఇస్తాం. వేద విద్యను అభ్యసించిన నిరుద్యోగులకు 'యువగళం' కింద నెలకు రూ.3 వేల నిరుద్యోగభృతి ఇవ్వనున్నాం. బ్రాహ్మణుల సంక్షేమం, దేవాలయాల అభివృద్ధి కోసం 11 అంశాలతో మేనిఫెస్టో విడుదల చేశాం. దీనికి ప్రజల నుంచి విపరీతమైన మద్దతు వస్తుంది. సైకిల్, గాజుగ్లాసు, కమలం గుర్తులకు ఓటు వేసి ఎన్డీఏ కూటమిని ప్రజలు ఆశీర్వదించాలి. పాత రోజుల్లో గ్రామ దేవాలయాలు సంస్కృతికి కేంద్ర బిందువుగా ఉండేవి. పురోహితుడు, వైద్యుడు, ఉపాధ్యాయుడు దేవాలయాల్లోనే ఉండేవారు. తిరిగి ఆ స్థితిని తీసుకురావాలని చంద్రబాబు ప్రయోగాత్మకంగా కృషి చేస్తున్నారు. ప్రతిరోజు సాయంత్రం వేళ పిల్లకు గ్రామ దేవాలయాల్లో ట్యూషన్ చెప్పిస్తాం. శని, ఆదివారాల్లో సంగీతం, నృత్యం వంటి కళలపై అవగాహన కల్పిస్తాం. ఇప్పటికే 20 దేవాలయాల్లో ప్రయోగాత్మకంగా చేస్తున్నాం. ఎన్డీఏ కూటమి ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అన్ని దేవాలయాల్లో ఇటువంటి సంస్కృతిని తీసుకువస్తాం. ప్రజలందరికీ దేవాలయాలపై ఉన్న గౌరవాన్ని పెంపొందించేందుకు కృషి చేసామని బుచ్చి రాంప్రసాద్ హామీ ఇచ్చారు.

# ఇది ప్రజలగళం నుండి వచ్చిన ప్రజా మేనిఫెస్టో

## - ఎన్డీఏ కూటమి నేతలు పట్టాభి, దినకర్, శివశంకర్ ఉద్ఘాటన

- అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే కూటమి మేనిఫెస్టో లక్ష్యం
- బాబు షూరిటీకి మోదీ గ్యారెంటీ తోడుగా ఉంది
- కూటమి మేనిఫెస్టోకు కేంద్రం పూర్తి సహకారం
- చిత్తుకాగితంలా జగన్ మేనిఫెస్టో



అమరావతి(చైతన్యరథం): ఇది ప్రజల గళం నుండి వచ్చిన ప్రజా మేనిఫెస్టో.. అందుకే ప్రజలందరూ కూటమి మేనిఫేస్టోను ఆదరిస్తున్నారని ఎన్డీఏ కూటమి నేతలు స్పష్టం చేశారు. జగన్‌రెడ్డి తన తొత్తులతో కలిసి రూపొందించిన మేనిఫెస్టో అట్టర్ ఫ్లాఫ్ అయింది.. అందుకే దాన్ని చిత్తుకాగితంగా జనం చెత్తబుట్టలో వేస్తున్నారు అని కూటమి నేతలు విమర్శించారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో కూటమి నేతలు గురువారం మీడియాతో మాట్లాడారు.

### ప్రజల ఆశలకు అనుగుణంగా: పట్టాభి

టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో నారా లోకేష్ దృష్టికి వచ్చిన సమస్యలు, ప్రజాగళంలో చంద్రబాబు దృష్టికి వచ్చిన అంశాలు, జనవాణిలో వచ్చిన వినతులు, ప్రజల వద్దనుండి నేరుగా వాట్సాప్ నెంబర్‌తో స్వీకరించిన 1లక్షా 30వేల వినతుల ఆకాంక్షల నుండి ఈ ప్రజా మేనిఫెస్టో ప్రజాగళంను రూపొందించామన్నారు. అన్ని వర్గాల ప్రజల ఆశలకు అనుగుణంగా కూటమి మేనిఫెస్టో ఉంది. ఆరోగ్యశ్రీ పేరుతో వైసీపీ దగా చేసింది. దాదాపు రెండు వేల కోట్లు ఆసుపత్రులకు చెల్లించలేదు. దాంతో ఆసుపత్రులు వైద్యం చేయలేమని బోర్డులు తిప్పేశాయి. ప్రభుత్వాసుపత్రుల్లో ప్రతిదీ వ్యాపారమే. బ్లాక్‌లో ఇంజక్షన్లు అమ్ముకున్నారు, బెడ్లు అమ్ముకున్నారు, ఆక్సిజన్ సిలిండర్లు అమ్ముకున్నారు. ఆసుపత్రులను కూడా వ్యాపార కేంద్రాలుగా మార్చి పేదలను పీల్చి పిప్పి చేశారు. అందుకే చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి పక్షాన మూడు పార్టీలు కలిసి అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్‌ను తీసుకు వచ్చారు. ఈ పథకాన్ని దేశంలోనే మొదటిసారి మన రాష్ట్రంలో తీసుకు వచ్చారు. డిజిటల్ హెల్త్ కార్డులు తీసుకు వస్తాం. ప్రతి పౌరుడికి అందిస్తాం. ఆ కార్డు జేబులో ఉంటే చాలు. ఆ కార్డుతో ఏ ఆసుపత్రిలో నైనా చికిత్స పొందవచ్చు. 25 లక్షల వరకు వైద్యం ఉచితంగా పొందవచ్చు. ప్రపంచంలో ఎక్కడా చేయని విధంగా స్కిల్ సెన్సెస్ ( నైపుణ్య గణన) ను చేపడతాం. దీంతో ఎవరిదగ్గర ఏ నైపుణ్యం ఉందో తెలుస్తుంది. ఆ డేటాతో ఇన్వెస్టర్లను ఆకర్షించవచ్చు. అవసరమైనవారికి ఏ నైపుణ్యం కావాలో దాన్ని అందించవచ్చు. స్కిల్ సెన్సెస్‌తో స్కిల్ సెంటర్లను ఓపెన్ చేసి అర్హులందరికి నైపుణ్య శిక్షణ అందిస్తామని పట్టాభి చెప్పారు.

### జగన్ అవినీతి రూ.8 లక్షలు కోట్లు

మేనిఫెస్టోని ఏ విధంగా అమలుచేస్తారు.. అది అమలు చేయడం అసాధ్యం అని జగన్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నాడు. జగన్ రెడ్డికి అసలు పరిపాలనే చేతకాదు. ఆదాయం పెంచడం రాదు. సంపద సృష్టించడం జగన్ రెడ్డి డీఎన్ఏలోనే లేదు. చంద్రబాబుకు పెట్టుబడులు తీసుకురావడం తెలుసు. రాష్ట్రానికి ఆదాయం తీసుకు రావడం తెలుసు. జగన్ రెడ్డి ఐదేళ్లలో రూ.8 లక్షల కోట్ల అవినీతి చేశాడు. లిక్కర్‌లో లక్షా 5 వేల కోట్లు, భూముల్లో లక్ష కోట్లు, సోలార్ పార్కు భూపందేరంలో రూ.75 వేల కోట్లు, టీడీఆర్ బాండ్లు ఇలాంటి దందాలను అరికడితే సరిపోతుంది. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయవచ్చు. జగన్ మేనిఫెస్టో అట్టర్ ప్లాఫ్ అయ్యింది. దాన్ని చిత్తుకాగితంలా జనం చెత్త బుట్టలో వేస్తున్నారు. టీడీపీ సిద్ధాంతం ఒక్కటే. రాష్ట్రంలో సంపద సృష్టించి ఆదాయం పెంచడం. రాష్ట్రంలో అవినీతిని అరికడతాం. ఆదాయం పెంచుతాం. ప్రజాగళం మేనిఫెస్టోను నూటికి నూరు శాతం అమలు చేస్తాం. ఖురాన్, బైబిల్, భగవద్గీతతో సమానం అని చెప్పి మేనిఫెస్టో అమలు చేయడంలో వైసీపీ 85% విఫలమయిందని పట్టాభి విమర్శించారు.

### రివర్స్ పీఆర్సీలు ఉండవు

అన్ని స్కామ్‌లు అయిపోయి ఏపీపీఎస్సీలో ఉద్యోగాలను కూడా జగన్ రెడ్డి అమ్ముకున్నాడు. రాష్ట్రంలో ఉన్న యువతను దగా చేశాడు. యువతను ఆదుకునేందుకు నేడు చంద్రబాబు మెగా డీఎస్సీపై మొదటి సంతకం పెడతానని ప్రకటించారు. పేదల భూములు కొట్టేందుకు జగన్ రెడ్డి తీసుకు వచ్చిన ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ రద్దు చేయడానికి రెండో సంతకం పెడతానని చంద్రబాబు ప్రకటించారు. టీడీపీ పాలనలో రివర్స్ పీఆర్సీలు ఉండవు, నిస్వార్థంగా ప్రజలకు సేవచేసిన ఏ వాలంటీర్‌కు మేము వ్యతిరేకం కాదు. వారి జీతాలు కూడా పెంచుతాం. పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు పేదలకు ఇంటి స్థలాలు ఇస్తున్నాం. ముస్లింలను ఆదుకుంటాం. రైతులకు ఆదాయం పెంచుతాం. రైతు కూలీల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నాం. కార్మికుల సంక్షేమం కోసం దేశంలో మొదటి సారి డ్రైవర్ సాధికార సంస్థను కూటమి ఏర్పాటు చేస్తుంది. ధరలు నియంత్రించి గ్రీన్ ట్యాక్స్ ను తగ్గిస్తాం. భవన నిర్మాణ బోర్డును పునరుద్ధరిస్తాం. డొక్కా సీతమ్మ స్ఫూర్తితో అన్న క్యాంటీన్‌లను తిరిగి ఏర్పాటు చేస్తాం. 100 రోజుల్లో కఠిన చర్యలు తీసుకుని గంజాయి మాఫియాను అరికడతాం. మత సామరస్యాన్ని కూటమి కాపాడుతుంది. న్యాయవాదులు, మీడియా ప్రతినిధులకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుంది. ప్రజలందరూ తమ అభిప్రాయాలు ధైర్యంగా చెప్పేలా రాష్ట్రంలో స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తామని పట్టాభి చెప్పారు.

### చిల్లర రాజకీయాల్లో సిద్ధహస్తులు: దినకర్

బీజేపీ అధికార ప్రతినిధి లంకా దినకర్ మాట్లాడుతూ.. బీజేపీ మేనిఫెస్టో ప్రజల జాతీయ ఆకాంక్షలను సూచిస్తే.. టీడీపీ, జనసేన పార్టీల మేనిఫెస్టో ప్రాంతీయ ప్రజల ఆకాంక్షలను సూచిస్తుందన్నారు. బీజేపీ జాతీయ శక్తి, టీడీపీ జనసేన ప్రాంతియ శక్తి. ఈ రెండు శక్తుల కలయిక దేశ, రాష్ట్ర అభివృద్ధికి మహా శక్తి అవుతుంది. అదే వైసీపీ వారి భయం. మా కలయిక ప్రజలకు మోదీ గ్యారెంటీ, బాబు షూరిటీ, పవన్ పాపులారిటీ, ఎన్డీఏ విక్టరీ ఇది. అది మీకు అర్ధం అయ్యే అవాకులు చవాకులు పేలుతున్నారు. వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్ర మా స్ఫూర్తి. దేశం, రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించడానికి మేనిఫెస్టోను రూపొందించాం. మోదీ గ్యారెంటీ 2024 పేరుతో 14 అంశాలతో సంకల్ప పత్ర రూపంలో జాతీయ మేనిఫెస్టోను విడుదల చేశారు. చిల్లర రాజకీయాలు చేయడంలో జగన్ గ్యాంగ్ సిద్ధహస్తులు. జగన్ మానసిక స్థితి దిగజారిపోయింది. చివరికి శ్మశానాల్లో ఉన్న శిలాఫలకాలపై కూడా బొమ్మలు వేసుకోవడానికి సిద్ధం అయ్యాడు. అలాంటి వ్యక్తి మేనిఫెస్టోలో బొమ్మల గురించి మాట్లాడుతున్నాడు. దేశంలో చాలా రాష్ట్రాల్లో కూటమిగా ఎన్డీఏ ముందుకు వెళ్తుంది. ఎక్కడ కూడా ఇటువంటి చిల్లర రాజకీయాలు లేవు. రాజకీయ వ్యవస్థ మీద, రాజకీయ పార్టీల నిర్వహణ మీద అవగాహన లేని వారు, కేవలం ప్రజల సంపదను దోచుకోవడమే పరమావధిగా ఉండేవారు ఇటువంటి చిల్లర రాజకీయాలు చేస్తున్నారు. దానికి బ్లూ మీడియా వంత పాడుతోందని దినకర్ విమర్శించారు.

### కేంద్రం పూర్తి మద్దతు

మద్యం నిషేదం అని మద్యం ఆదాయంతో జేబులు నింపుకున్నారు. రైతులకు ధరల స్థిరీకరణ నిధి రూ.3 వేల కోట్లు అన్నారు. రూ.3 రూపాయలు కూడా పెట్టలేదు. జాబ్ క్యాలెండర్ అన్నారు.. అదీ లేదు. లక్షల కోట్లు దోచుకుని కేంద్ర పథకాలకు స్టిక్కర్లు అంటించుకుని పేదలకు ఇచ్చే బియ్యం కూడా బొక్కి రూ.50 వేల కోట్లు దోచుకున్నాడు జగన్ రెడ్డి. ఏపీకి మోదీ గ్యారెంటీ ఉంది. బాబు షూరిటీతో ఇళ్ల నిర్మాణం, ఇంటింటికి కుళాయి నీరు, ఆరోగ్య బీమా, ముద్ర రుణాలు, మహిళా సాధికారతతో పాటు ఎన్నో కేంద్ర పథకాలతో ఏపీలో ప్రజలకు మేలు జరుగుతుంది. టీడీపీ జనసేన విడుదల చేసిన మేనిఫెస్టోకు కేంద్ర సంపూర్ణ మద్దతు ఉంది. జగన్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరికాదు. రాజకీయ అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడు. జగన్ విధ్వంసకర పాలన రద్దు.. బీజేపీ కూటమి వికసిత్ ఆంధ్ర ముద్దు. బైబై జగన్.. బీజేపీ, జనసేన, టీడీపీ కూటమికి జైజై ఇదే మా విధానం. ఓడిపోయాక జగన్ ఏవిధంగా పారిపోవాలో అంతర్గత ప్రణాళిక తయారు చేసుకుంటే మంచిదని లంకా దినకర్ అన్నారు.

### సంక్షేమంతో కూడిన అభివృద్ధి

జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శివశంకర్ మాట్లాడుతూ...కూటమి మేనిఫేస్టోలో అభివృద్ధి, సంక్షేమం సమానంగా ఉన్నాయన్నారు. అణగారిన వర్గాలకు అండగా నిలుస్తూ సామాజిక అభ్యున్నతికి భరోసాను కల్పిస్తూ మేనిఫెస్టోను రూపొందించాము. సంక్షేమం అని చెప్పి ఎస్టీ, ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు దారిమళ్లించి, కార్పొరేషన్ లకు నిధులు కేటాయించకుండా వైసీపీ మోసం చేసింది. కూటమి మేనిఫెస్టోలో బీసీలకు సాధికారత, ఆర్థిక స్వావలంబన స్పష్టంగా కనిపిస్తోంది. బీసీలు, ఎస్సీ, ఎస్టీలకు, మైనారిటీలకు 50 సంవత్సరాలకే సామాజిక పింఛన్లు ఇస్తామని చెబితే వైసీపీ తట్టుకోలేక పోతోందని శివశంకర్ అన్నారు.

### ప్రాంతీయ సమతుల్యత

కూటమి మేనిఫెస్టో అద్భుతంగా ఉందని మేధావులు మెచ్చుకుంటుంటే వైసీపీ నేతలకు కంటగింపుగా ఉంది. అందుకే బురదజల్లుతున్నారు. కూటమి మేనిఫెస్టోలో ప్రాంతీయ సమతుల్యతను తీసుకోవడం గొప్ప విషయం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్ష. దాన్ని వైసీపీ పూర్తిగా నాశనం చేసింది. తోటపల్లి బ్యారేజ్ ను గాలికొదిలేంది. విశాఖ రాజధాని అని చెప్పి ఉత్తరాంధ్ర ప్రజలను మోసం చేసిందే కాని ఉత్తరాంధ్రలో చేసిన అభివృద్ధి లేదు. కూటమి మేనిఫెస్టోలో రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా చేస్తామని ప్రకటించారు. హార్టికల్చర్ హబ్‌గా మారితే రాయలసీమ అభివృద్ధి చెందుతుంది. అలాగే రాయలసీమలో ఆటోమొబైల్ హబ్ ఏర్పాటు తో పరిశ్రమలు వచ్చి ఉద్యోగాలు వస్తాయి. బీసీ డిక్లరేషన్‌తో బీసీల స్వావలంబనకు తీసుకున్న చర్యలు శ్లాఘనీయం. వడ్డెర్లు, మత్స్యకారులు, కల్లు గీతకార్మికులతో పాటు అన్ని సమాజిక వర్గాల అభివృద్ధే లక్ష్యంగా మేనిఫోస్టో ఉంది. వ్యవసాయాన్ని వైసీపీ పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. సోలార్ రాయితీ పంపు సెట్లను తొలగించారు. ఎందుకు తీశారో కారణం లేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ పథకం తీసుకు వస్తాం. సాగుకు తొమ్మిది గంటల కరెంట్ ఇస్తాం. వ్యవసాయ రగంలో నూతన ఒరవడిని సృష్టించి రైతులు ఆర్థిక పురోభివృద్ధి సాధించేలా కృషి చేస్తాం. రైతులు మోసపోకుండా ఏపీఎమ్సీ యాక్ట్‌ను అమలుచేస్తాం. పంచాయతీ రాజ్ డిక్లరేషన్ పాటు, పన్నులు, ధరల నుండి రాష్ట్ర ప్రజలకు ఉపశమనం కల్పించి రాష్ట్ర ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలతో ముందుకు వెళ్తామని శివశంకర్ తెలిపారు.

# ఇసుక దోపిడీలో జగన్ వాటానే రూ.50 వేల కోట్లు

- వైసీపీ హయాంలో అడ్డు, అదుపు లేకుండా ఇసుక దందా
- జగన్‌రెడ్డి అండదండలతో వేల కోట్ల దోపిడీ
- జే గ్యాంగ్ తిన్నదంతా కక్కిస్తాం
- ఇసుక దోపిడీదారులందరూ జైలుకే
- స్పష్టం చేసిన మాజీ ఎంపీ కొనకళ్ల



అమరావతి(చైతన్యరథం): జగన్ రెడ్డి పాలనలో ఇసుక దందాకు అడ్డు, అదుపు లేకుండా పోయిందని... ఇసుక దోపిడీలో జగన్ రెడ్డి వేల కోట్లు దండుకున్నాడని మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ విమర్శించారు. ఇసుక తవ్వకాలపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు జగన్ రెడ్డికి చెంపపెట్టు అన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, పర్యావరణ అనుమతి లేకుండా అనధికారికంగా 110 మైన్స్‌లు, అక్రమంగా 500 మైన్స్‌లో ఇసుక తవ్వకాల దందాకు తెరలేపి వైసీపీ నేతలు వేల కోట్లు దండుకున్నారని ఆరోపించారు. ఈ ఇసుక దోపిడీపై నరేంద్రకుమార్ అనే వ్యక్తి ఫిర్యాదుపై విచారన జరిపి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన ఆదేశాలపై జేపీ వెంచర్స్ సంస్థ సుప్రీంకోర్టుకు వెళ్లడంతో ఇసుక అక్రమ తవ్వకాల గుట్టు మొత్తం బయటపడిందన్నారు. జేపీ వెంచర్స్ గడువు ముగిసినా అక్రమంగా ఇసుక తవ్వేసి దోచుకున్నారని కొనకళ్ల దుయ్యబట్టారు. అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు చేస్తున్న రీచ్‌లను మూసివేయాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. అనుమతులు ఉన్న రీచ్‌లలో సైతం సీసీ కెమెరాలు పెట్టాలని స్పష్టం చేసింది. ఇప్పటి వరకు అధికారులను లోబరుచుకుని ఇసుక తవ్వకాలు సాగించిన జగన్ రెడ్డి నెత్తిపై సుప్రీం ఆదేశాలతో బండపడినట్లయిందని కొనకళ్ల అన్నారు.

### తిన్నదంతా కక్కిస్తాం

కూటమి అధికారంలోకి రాగానే ఇసుక దందాపై విచారణ జరిపి తిన్నదంతా కక్కిస్తాం. జగన్ హయాంలో ఇసుక ధర మూడు రెట్లు పెంచారు. టీడీపీ పాలనలో వెయ్యి రూపాయలు ఉన్న ట్రాక్టర్ ఇసుక ధర నేడు రూ.3000లకు చేరింది. ఇసుక అక్రమ తవ్వకాల కారణంగానే అన్నమయ్య డ్యామ్ కొట్టుకు పోయింది. ఆ ఘటనలో 40 మంది చనిపోయారు. వారి చావులకు కారణం జగన్ రెడ్డే. అక్రమ ఇసుక దందాలో జగన్ రెడ్డి వాటా రూ.50 వేల కోట్లు. ఇసుక దోపిడీ డబ్బులతో ఓట్లను కొని తిరిగి అధికారంలోకి రావాలనుకుంటున్నారు. అక్రమ డబ్బులను ప్రజలు తీసుకోరు. జగన్ రెడ్డి మూల్యం చెల్లించుకోక తప్పదు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇసుక దందాకు సహకరించిన అధికారులు, జే గ్యాంగ్ జైలుకు పోవడం ఖాయమని కొనకళ్ల స్పష్టం చేశారు.

# జగన్ పాలనలో ముస్లింలకు రక్షణ లేదు

## ధ్వజమెత్తిన టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ

- ఐదేళ్ల పాలనలో ముస్లింలపై లెక్కలేనన్ని దాడులు
- ముస్లింల ఆస్తులను వైసీపీ నేతలు దోచుకుంటుంటే చర్యలు తీసుకోని జగన్‌రెడ్డి
- జగన్ రెడ్డి మేనిఫెస్టోలో ముస్లింలకు ఇచ్చిన ఒక్క హామీనీ అమలు చేయలేదు
- టీడీపీ పాలనలోనే ముస్లింలకు న్యాయం
- రాష్ట్రం కోసమే ఎన్డీఏతో పొత్తు
- జగన్‌రెడ్డి దుష్ప్రచారాన్ని ముస్లింలు నమ్మరు

అమరావతి(చైతన్యరథం): జగన్ రెడ్డి పాలనలో ముస్లింలపై దాడులు పెరిగాయి... ముస్లింలకు రక్షణ లేదని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ విమర్శించారు. జగన్ మేనిఫెస్టోలో ముస్లింలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయలదన్నారు. జగన్ పాలనలో ముస్లింలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మైనార్టీలు సొంతకాళ్ల మీద నిలబడేదుంకు టీడీపీ ప్రభుత్వం అమలు చేసిన దుకాణ్ మకాన్ పథకాన్ని జగన్ ఎత్తేశాడని దుయ్యబట్టారు. మైనార్టీ కార్పొరేషన్‌కు ఒక్క రూపాయి ఇవ్వలేదు. వక్ఫ్‌బోర్డు, ముస్లిం మైనార్టీలకు సంబంధించిన ఆస్తులను రీ సర్వే చేయించి పూర్తి స్థాయిలో శాశ్వత ప్రాతిపదికన వాటిని పరిరక్షిస్తూ... స్థిర ఆస్తులను డిజిటలైజేషన్ చేసి ఆయా వర్గాలకు ఉపయోగపడేలా ప్రత్యేక ప్రణాళిక చేస్తానని చెప్పి మోసం చేశాడు. వైసీపీ నేతలు, ఎమ్మెల్యేలు ముస్లింల ఆస్తులను కబ్జా చేస్తుంటే కనీసం కాపాడే ప్రయత్నం కూడా చేయలేదు. ముస్లిం మైనార్టీ చెల్లెమ్మలకు వైఎస్సార్ పెళ్లి కానుక రూ.1 లక్ష ఇస్తానని చెప్పి ఎవరికీ ఇవ్వకుండా మోసం చేశాడు. అదే టీడీపీ ప్రభుత్వంలో వేలమందికి దుల్హన్ పథకం అమలు చేశారు. హజ్ యాత్రకు వెళ్లే ముస్లింలకు ఆర్థిక సాయం చేస్తానని చెప్పి జగన్ ఒక్కరికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఇమామ్‌లకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళు కట్టిస్తానని చెప్పి ఒక్క ఇల్లు కూడా కట్టలేదు. టీడీపీ పాలనలో ఇమామ్‌లకు ఇచ్చిన డబ్బులు కూడా వైసీపీ ఇవ్వలేదు. ముస్లింలకు చంద్రబాబు ఇచ్చిన రంజాన్ తోఫాను రద్దుచేసి పేదల పొట్ట కొట్టాడు. ఎవరైనా ప్రమాదంలో చనిపోతే వైఎస్సార్ బీమా కింద 5 లక్షలు ఇస్తానని చెప్పిన జగన్ కనీసం మట్టి ఖర్చులకు కూడా ఇవ్వలేదని రఫీ విమర్శించారు.

### అబద్ధాలతో కాలం గడుపుతున్న జగన్

కేవలం సలహాదారు సజ్జల రాసిచ్చిన కాగితం చదివే.... జగన్‌కు ప్రెస్‌మీట్ పెట్టాలన్నా భయమే. టీడీపీ మేనిఫెస్టోకు, వైసీపీ మేనిఫెస్టోకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. పాదయాత్రలో జగన్ చెప్పిన హామీలపై టీడీపీ పుస్తకం వేసింది. అందులో 730 హామీలు ఇస్తే 60 కూడా నెరవేర్చలేదు. అయినా ఇంకా జగన్ రెడ్డి అబద్ధాలతో కాలం గడుపుతున్నాడు. 50 ఏళ్లకే మైనార్టీలకు పింఛన్లు ఇస్తానని టీడీపీ చెప్పింది. జగన్ రెడ్డికి సంపద సృష్టించడం చేతకాదు కాబట్టే ఆ మాట చెప్పలేకపోయాడని రఫీ అన్నారు.



ముస్లింల ప్రయోజనాలకు టీడీపీ పెద్దపీట

ముఖ్య పట్టణాల్లో ఈద్గాలకు, ఖబరస్థాన్‌లకు స్థలాలను కేటాయిస్తామని టీడీపీ హామీ ఇచ్చింది. దీన్ని ముస్లింలు స్వాగతించారు. టీడీపీ హయాంలో దాదాపు నిర్మాణం పూర్తయిన హజ్ హౌస్‌ల్లో మిగిలిన 10% పనులు పూర్తి చేసి జగన్ రెడ్డి ప్రారంభించ లేకపోయాడు. టీడీపీ హయాంలో నూర్ బాషాలను గౌరవించి రూ. 100కోట్లను కేటాయించారు. ఇమామ్‌లకు రూ. 10వేలు, మౌజామ్ లకు రూ. 5వేలు ఇస్తామని టీడీపీ చెప్పింది. కచ్చితంగా ఇస్తాం. వక్ఫ్ ఆస్తులను కాపాడటానికి ఇమాముల్లో ఖాజీలను నియమించి ఆస్తులను పర్యవేక్షించడానికి చట్టం తీసుకు వస్తామని టీడీపీ హామీ ఇచ్చింది. ఇవి కాకుండా నిరుద్యోగ భృతి, తల్లికి వందనంతోపాటు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నీ ముస్లిం సమాజానికి కూడా వర్తిస్తాయని రఫీ చెప్పారు.

### ముస్లిం ద్రోహి జగన్

ముస్లింలకు ఉన్న 4% రిజర్వేషన్ ను తొలగిస్తారని జగన్ రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నాడు. జగన్‌రెడ్డి ఇసుకను అందుబాటులో లేకుండా చేసి ముస్లిం కుటుంబాలకు పనులను దూరం చేశాడు. డీజిల్, పెట్రోల్ ధరలు పెంచి, కరెంట్ ఛార్జీలను 10 సార్లు పెంచి పేదలపై భారం మోపాడు. టీడీపీ ప్రభుత్వం వచ్చాక వీటిని తగ్గిస్తుంది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తే ముస్లింలకే ఎక్కువ మేలు జరుగుతుంది. జగన్ రెడ్డి ముస్లింల ద్రోహి. చంద్రబాబు ముస్లింల శ్రేయోభిలాషి. జగన్ పాలనలో ముస్లింలపై దాడులు పెరిగాయి. ముస్లిం ఆడపిల్లలపై అత్యాచారాలు జరిగాయి. వైసీపీ నేతల వేధింపులు భరించలేక ముస్లింలు రైళ్ల కింద పడి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అయినా ఏనాడు జగన్ రెడ్డి మాట్లలేదు. పల్నాడులో 100 కుటుంబాల ముస్లింలు సొంత ఊరును వదిలి బయట ఊర్లలో తలదాచుకునే పరిస్థితి ఉంది. జగన్ రెడ్డి ముస్లింల ద్రోహిగా మారాడు. జగన్ రెడ్డిని ముస్లిం సమాజం ఓడించడం ఖాయమని రఫీ అన్నారు.

### జగన్ అబద్ధాలను ప్రజలు నమ్మరు

బీజేపీతో టీడీపీ పొత్తు పెట్టుకుందంటూ ముస్లింలను జగన్ రెడ్డి రెచ్చగొడుతున్నాడు. కేసుల భయంతో ఇప్పటి వరకు బీజేపీతో అంటకాగింది జగన్ రెడ్డే. జగన్ రెడ్డి మోసాలు రాష్ట్ర ప్రజలకు తెలుసు. టీడీపీ రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఎన్డీఏలో చేరింది. జగన్ రెడ్డి చెబుతున్న అబద్ధాలను, చేయిస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. జగన్ ఇంటికి పోవడం ఖాయమని రఫీ స్పష్టం చేశారు.

# జనం కళ్ళకు ప్రతిసారి గంతలు కట్టలేవు జగన్‌రెడ్డీ!

అబద్ధం చెబితే అన్నం పుట్టదేమోకానీ ఓట్లు మాత్రం పడితీరతాయనే సూక్ష్మాన్ని జగన్ గుర్తించాడు. జగన్‌లో నిజం అనేది అంజనం వేసి వెతికినా కనిపించదు. నోరు తెరిచి నిజం చెప్పడం మహా పాపం అన్నట్లుగా వ్యవహరిస్తున్నాడు. ఇక విశ్వసనీయత అంటూ విన్యాసాలు. అదికూడా జగన్‌లో నేతి బీర చందమె. ప్రభుత్వ ఖర్చుతో నిర్వహిస్తున్న బటన్ నొక్కుడు సభల్లోనూ, వైసీపీ సమావేశాల్లోనూ, అనర్గ ళంగా అబద్ధాలు చెబుతూ ప్రజలను వంచిస్తున్నారు జగన్‌రెడ్డి. ప్రజా జీవితంలో కొన్ని అబద్ధాలు సహజమే, కానీ జీవితం అంతా అబద్ధాలే అయితే ఇక ఏమని వర్ణించాలి? బడుగు, బలహీన వర్గాల ప్రజలను జగన్ ఉద్ధరించాడట, వ్యవసాయం, విద్య, వైద్యం, పారి శ్రామిక రంగాలలో పురోగతి సాధించానని, ప్రజలకు అంత చేసాను, ఇంత చేసాను అంటూ మారీచుణ్ణి మించిన మాయావితనంతో జనాన్ని ఏమారుస్తున్నాడు. బూటకపు హామీలతో బురిడీ కొట్టించి అధికారంలోకి వచ్చిన జగన్... ఇచ్చిన హామీలన్నిటికి పంగనామాలు పెట్టారు. ఎన్నికలకు తామంతా సిద్ధం అంటూ మరోసారి మోసపు వలలు తీసుకొని జనంలోకి వస్తున్నారు. ప్రతి బటన్ నొక్కుడు సభలోనూ, పార్టీ సభల్లోనూ జగన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రతి ఇంటికి చెప్పిన మేరకు మంచి చేశానని, 130సార్లు బటన్ నొక్కి రూ.2.75 లక్షల కోట్లు నేరుగా ప్రజలకు అందించానని... దేవుడు ఉన్నాడని, తిరిగి అధికారం మనదేనని ఊదరగొడుతున్నారు. పేదల సంక్షేమంలో అందరికన్నా తానే మిన్న అని నిత్యం అబద్ధాల వరద పారిస్తున్న జగన్‌రెడ్డి... నవరత్నాల్లో ఇచ్చిన హామీ మేరకు అమలు చేయకుండా కనీసం పేదలకు రూ.2 లక్షల కోట్లకు పైగా మోసం చేశారు. జనం కళ్ళకు గంతలు కట్టే రాజకీయంలో జగన్ రాటుతేలారు. నవరత్నాలు అంటు కొండత రాగం తీసి అధికారంలోకి వచ్చి నవరత్నాల అమలులో నైవేద్యం పెట్టి చేతులు దులుపుకుంటున్న విషయం విదితమే. తమపార్టీ మేనిఫెస్టో బైబిల్, భగవద్గీత, ఖురాన్‌తో సమానమని మేనిపెస్టోను పవిత్రంగా భావిస్తామని, అందుకే ఇచ్చిన హామీలన్నింటిని తూ.చ తప్పకుండా అమలు చేసామని చెప్పడం పచ్చి అబద్ధం. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో ప్రతి హామీని ఉల్లంఘించి తాము చెప్పిన పవిత్ర గ్రంథాలను తుంగలో తొక్కిన ఘనుడు జగన్‌రెడ్డి. నవరత్నాలతో కూడిన వైసీపీ మేనిఫెస్టోలోనూ 730 హామీలిచ్చి వాటిలో 85 శాతం అమలు చేశానని ప్రతిరోజు అబద్ధాలతో ప్రజలను మోసం చేస్తున్నారు. మాట తప్పని, మడమ తిప్పని, విశ్వసనీయతకు నిలువెత్తు కుటుంబానికి చెందిన వాడినంటూ విన్యాసాలు చేస్తున్న జగన్‌రెడ్డి మాట తప్పని, మడమ తిప్పని హామీ కానీ, అంశం కానీ లేదు. త్వరలో రాష్ట్రంలో జరగనున్న ఎన్నికలకు మరో మేనిఫెస్టో అంటూ మరోసారి రాష్ట్ర ప్రజలను, ముఖ్యంగా పేదలను మోసం చేయటానికి సిద్ధమంటూ ప్రజల్లోకి వస్తున్నారు. మరోసారి మోసపు హామీలతో నూకలు జల్లడానికి వస్తున్నారు. మోసపోకండి... బలి ఇచ్చేముందు బలంగా మేపుతారు. కావున ప్రజలు కళ్ళు తెరచి ఆలోచించాలి.

### మద్యం మాఫియాతో రూ.1.25 లక్షల కోట్ల దోపిడి

నయ వంచకుడు జగన్‌రెడ్డికి అబద్ధాలు లేకపోతె అతనికి రాజకీయ బతుకు లేదు. తానూ మాత్రమే ప్రజలను ఉద్ధరించానని, గత ప్రభుత్వాలు చేసింది ఏమీ లేదని, తనకు ముందు ఏ ముఖ్యమంత్రి జనానికి ఏమీ ఇవ్వలేదని ప్రతి సభలోను అబద్ధాలు చెప్పి రాజకీయంగా బతకడానికి అలవాటు పడ్డారు. తమ మేనిఫెస్టోలో పెట్టిన హామీల్లో 99 శాతం మేర నెరవేర్చేశామని, 87 శాతం కుటుంబాలకు సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు చెప్పడం ఆయన దొంగ బుద్ధికి నిదర్శనం. సంపూర్ణ మద్యపాన నిషేధం హామీని మద్యంలో ముంచాడు. గత ఎన్నికలకు ముందు మద్యపానం వలన ప్రజల జీవితాలు నాశనమవుతున్నాయని, కుటుంబ వ్యవస్థ ఛిన్నాభిన్నమవుతోందని, కనుక అధికారంలోకి వచ్చాక దశల వారీగా మద్యాన్ని నిషేధిస్తానని. మద్యాన్ని నిషేధించిన తర్వాతే 2024 ఎన్నికల్లో ఓట్లు అడుగుతానని జగన్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీని గాలికి వదలి తన అస్మదీయుల ద్వారా నకిలీ మద్యాన్ని తయారు చేయించి, నకిలీ మద్యాన్ని ఏరులై పారించారు. రేట్లను భారీగా పెంచి, సంవత్సరానికి ప్రజల నుండి రూ.25 వేల కోట్లను పిండుకుంటూ, ఈ ఐదేళ్లలో రూ.1.25 లక్షల కోట్ల మేరకు జగన్ ప్రభుత్వం ప్రజల నుండి పిండుకోవడం జగన్‌రెడ్డి విశ్వసనీయతకు నిదర్శనం.

### అబద్ధాలకు హద్దు ఉంటుంది

లంచాలు, వివక్ష లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేశామని, ఇచ్చిన హామీల్లో 99.05 శాతం అమలు చేసి రికార్డు నెలకొల్పామని పచ్చి.99.05 అబద్దాలు చెబుతున్నారు.100 శాతం అమలు చేశామని చెప్పండి. అబద్ధాలకు హద్దు వుంటుంది. అబద్దాలు చెప్పి చెప్పి జగన్ నాలుక మరింత పదును తేలింది. ఆయన ఇచ్చిన హామీల్లో 5 శాతం హామీలు కూడా అమలు కాలేదు. ఇప్పటి వరకు దాదాపు రూ.2 లక్షల 75 వేల కోట్లను నేరుగా ప్రజలకు అందించామని చెప్పారు. మరి ఐదేళ్లలో మద్యం ద్వారా, విద్యుత్ ఛార్జీలు, పన్నులు ద్వారా ప్రజల నుంచి పిండుకొన్నది ఎంత? మీరు ప్రజలపై భారాలు వేసి దోచుకొన్న దాని నుంచి, మీరు అందించింది తీసి వేస్తే ప్రజలకు దక్కింది ఎంత? మీరు చెప్పేది కొండంత... ప్రజలకు దక్కింది పిసరంత. మీరు ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారు. మీరు



గల్ఫ్ టీడీపీ అధ్యక్షుడు రావి రాధాకృష్ణ

చేసిన అప్పులో రూ.2 లక్షల 75 వేల కోట్లు పోతే మిగిలిన డబ్బు ఎవరి జేబుల్లోకి పోయింది. ఏ ముఖ్యమంత్రి అయినా ఐదేళ్లలో తానూ ఎం చేసామో చెప్పి ఓట్లు అడుగుతారు. కానీ జగన్‌రెడ్డి చేసింది ఏమిటో చెప్పుకోవడానికి ఏంలేక అబద్ధాలే ప్రచారం చేసి నమ్మించాలని చూస్తున్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన వేదికపైనే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి ఐదేళ్లలో 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి పేదలపై భారాలు మోపారు. ఈ విధంగా నవరత్నాలలోని కొన్ని పథకాలలోనే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పేదలకు రూ.2 లక్షల కోట్లకు పైగా మోసం చేశారు. ఏది ఏమైనా జగన్ తన పరిపాలనపై ఎన్ని గురివింద మాటలు చెప్పినా ప్రజలు నమ్మడానికి, మరోసారి మోసపోవడానికి సిద్ధంగా లేరు.

చైతన్యరథం

# కూటమి మేనిఫెస్టోపై హర్షాతిరేకాలు

## అన్ని వర్గాలకూ ఆమోదయోగ్యంగా ఉందంటూ ప్రజల అభిప్రాయం - రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల కూటమి అధినేతల చిత్రపటాలకు పాలాభిషేకాలు

అమరావతి చైతన్యరథం: మేనిఫెస్టో రేసులో అధికార పార్టీని ప్రతిపక్ష టీడీపీ కూటమి వెనక్కి నెట్టేసింది. వైసీపీ మేనిఫెస్టోతో పోలిస్తే కూటమి ఎన్నికల ప్రణాళిక బాగుందని.. అన్ని వర్గాలకూ ఆమోదయోగ్యంగా ఉందన్న అభిప్రాయాలు సర్వత్రా వినిపిస్తుండడంతో టీడీపీ, జనసేన, బీజేపీ నేతల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా పేద మహిళల్లో టీడీపీ సూపర్ సిక్స్ పథకాల ఆదరణ రోజురోజుకు పెరుగుతోంది. ప్రజాగళం పేరుతో కూటమి పార్టీలు విడుదల చేసిన ఉమ్మడి మేనిఫెస్టోలో స్త్రీలకు పెద్దపీట వేయడం జరిగింది. సామాజిక భద్రత పింఛన్లు పెంపులో భాగంగా దివ్యాంగులకు నెలకు రూ.6000 పింఛన్ పెంపు, పూర్తిస్థాయిలో వైకల్యానికి గురైన వారికి నెలకు రూ.15వేలు పింఛన్ అందిస్తామని హామీ ఇవ్వడంపై విభిన్న ప్రతిభావంతులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు గురువారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో టీడీపీ ఆధ్వర్యంలో మహిళలు, విభిన్న ప్రతిభావంతుల ఆధ్వర్యంలో పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ల చిత్రపటాలకు పాలాభిషేకాలు నిర్వహించారు. మహాశక్తి పథకాలతో మహిళలకు ఎంతో ప్రయోజనం కల్పిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రత్యేకించి 18ఏళ్ల నుంచి 60ఏళ్లలోపు ప్రతిమహిళకు ఆడబిడ్డనిధి కింద నెలకు రూ.1500, తల్లికివందనం పేరిట ఎంత మంది పిల్లలు చదువున్నా వారందరికీ ఒక్కొక్కరికి రూ.15వేల సాయం, దీపం పథకం ద్వారా ఏడాదిలో మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇవ్వడంతో పాటు ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా మహిళలందరికీ 100శాతం రాయితీతో ఆర్టీసీ సేవలను అందించడం అభినందనీయమన్నారు. టీడీపీతోనే మహిళా సాధికారత సాధ్యమని, టీడీపీ ప్రభుత్వంలో మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందాయన్నారు. చంద్రబాబు ప్రారంభించిన డ్వాక్రా సంఘం నేడు విస్తరించిందని, మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలు కూడా మహిళలకు అండగా నిలుస్తాయన్నారు. ప్రతిఒక్కరూ ఆలోచించి అభివృద్ధి చేసే కూటమి పార్టీలకు ఓటేయాలని వారు సూచించారు.


రాజమండ్రి రూరల్‌లో


బొబ్బిలిలో


పలమనేరు


నర్సాపురంలో


శ్రీకాకహస్తిలో


చిత్తూరులో


కడప జిల్లా కమలాపురంలో


రాజంపేటలో


గూడూరులో


చిలకలూరిపేటలో


పెనుగొండలో


విశాఖలో విభిన్న ప్రతిభావంతుల ఆధ్వర్యంలో


గాజువాకలో


నెల్లిమర్లలో

# పరిటాల కుటుంబం మాట ఇస్తే దానిపై నిలబడుతుంది




- పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం
- ప్రకాష్ రెడ్డి మాట తప్పాడు కాబట్టే.. ఈ స్థితిలో ఉన్నాడు
- వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు

**రాప్తాడు (చైతన్యరథం):** పరిటాల కుటుంబం ఏదైనా మాట ఇచ్చే ముందు ఆలోచిస్తుంది కానీ.. మాట ఇచ్చాక వెనకడుగు వేసే ప్రసక్తే లేదని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో పరిటాల సునీత సమక్షంలో, అలాగే వెంకటాపురంలో పరిటాల సిద్ధార్థ సమక్షంలో మొత్తం 270 కుటుంబాల వారు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. రాప్తాడు మండలం ప్రసన్నయపల్లి పంచాయతీ నుంచి మాజీ ఎంపిటిసి శేఖర్, ఈశ్వరయ్య, బండి ప్రసాద్, రమణతో పాటు 250 మంది, చెన్నేకొత్తపల్లి మండలం, సుబ్బరాయునిపల్లి గ్రామం నుంచి 10మంది పరిటాల సునీత ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. అలాగే రామగిరి మండలం నసనకోట ముత్యాలంపల్లి గ్రామాల నుంచి 10మంది, కనగానపల్లి మండలం, బద్దలాపురం గ్రామం నుంచి ముగ్గురు పరిటాల సిద్ధార్థ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ వైసీపీలో తగిన న్యాయం జరగలేదనే అందరూ తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారన్నారు. వారి కుటుంబ సభ్యులకు అనుచరులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పథకాలు కానీ, గ్రామాల్లో చేయాల్సిన పనులు కానీ ప్రకాష్ రెడ్డి చేయలేకపోయారన్నారు. కానీ మేము అధికారంలోకి వచ్చాక వాటిని చేసి చూపిస్తామన్నారు. నమ్మిన వారిని కూడా ప్రకాష్ రెడ్డి మోసం చేశారు కాబట్టే.. ఈరోజు ఓటమి అంచుల్లో ఉన్నారని సునీత అన్నారు...

# అన్ని వర్గాల వారు టీడీపీ పాలన కోసం చూస్తున్నారు

- ఇప్పటికే ఓటు ఎవరికి వేయాలన్నది డిసైడ్ అయ్యారు
- ఎన్నికల ప్రచారంలో పరిటాల రవి కోడలు పరిటాల జ్ఞాన



**అనంతపురం (చైతన్యరథం):** రాష్ట్రంలో అన్ని వర్గాల వారు ప్రస్తుతం టీడీపీ పాలన కోసం ఎదురు చూస్తున్నారని పరిటాల రవి కోడలు పరిటాల జ్ఞాన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె అనంతపురం రూరల్ మండలం పాపంపేట పంచాయతీలో ఉదయం, సాయంత్రం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్తూ ప్రచారం నిర్వహించారు. కూటమి మ్యానిఫెస్టోలోని పథకాల గురించి ఆమె వివరిస్తూ ముందుకు సాగారు. ఈసందర్భంగా జ్ఞాన మాట్లాడుతూ ప్రజలు స్పష్టంగా మార్పు కోరుకుంటున్నారని అన్నారు. ప్రజలు ఎవరికి ఓటు వేయాలన్నదానిపై ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో పరిటాల సునీతమ్మ మళ్లీ గెలవాలని.. గెలిపించు కుంటామని ప్రజలు చెబుతున్నారన్నారు. ఈ పాలనతో ప్రజలు విసిగిపోయారని.. టీడీపీని గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు...

# ఇంటూరి సమక్షంలో టీడీపీలో చేరికలు



**కందుకూరు (చైతన్యరథం):** లింగసముద్రం మండలం చినపవని పంచాయతీలోని సత్యనారాయణపురం గ్రామంలో... వైసీపీకి చెందిన పలువురు నియోజకవర్గ టిడిపి, జనసేన బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. కేతినేని మాలకొండయ్య, సత్యనారాయణ, మాల్యాద్రి, గిరి, అయ్యప్ప, చొప్పరపు శేషయ్య, శ్రీనివాసులు, వేణు, నలగంగు మాల్యాద్రి, గొర్రెపాటి శంకర్ తదితరులు పార్టీలో చేరారు. గ్రామపార్టీ నాయకులు సోంపల్లి మనోహర్, ముక్లపాటి చౌదరి, పారా బుచ్చయ్య, బోయపాటి వెంకటేశ్వర్లు, గొర్రెపాటి శ్రీనివాసులు, కొడాలి కోటేశ్వరరావు, చాగంటి మల్లికార్జున, మాధవరపు బ్రహ్మయ్య, ముళ్లపాటి మహేష్, ఉమ్మనేని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమాభివృద్ధి టీడీపీ మేనిఫెస్టో

- టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం. ధారునాయక్



**మాచర్ల (చైతన్యరథం):** ప్రగతి, సంక్షేమం సమిళితంగా రూపొందించిన టీడీపీ ఉమ్మడి మేనిఫెస్టో కాంతిపుంజాలను వెదజల్లుతుందని, అన్ని వర్గాల, అన్ని ప్రాంతాల ప్రజలు ఆశలు, ఆకాంక్షలకు దర్పణం పట్టిందని టీడీపీ రాష్ట్ర ఎస్టీసెల్ అధ్యక్షులు ఎం. ధారునాయక్ వ్యాఖ్యానించారు. వచ్చే ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని ప్రగతి బాటలో అగ్రస్థానంలో నిలిపే దిశగా ఈ మ్యానిఫెస్టో ఉండనున్నది అని అన్నారు. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎం.ధారునాయక్ మాట్లాడుతూ... టీడీపీ సూపర్ సిక్స్‌కు... సూపర్ సిక్స్ 2.0 పథకాలు తుడుకావడంతో పేదల ఆదాయం పెరిగి బతుకులు మార్చే దిశగా ఈ మేనిఫెస్టో తయారైందన్నారు. సామాజిక పెన్షన్ రూ.4 వేలకు పెంపు, ప్రతి రైతుకు ఏటా రూ20వేలు పెట్టుబడి సాయం, 19 ఏళ్లు దాటిన ప్రతి మహిళలకు నెలకు రూ.1500, యువతకు 20లక్షల ఉద్యోగాలు, నైపుణ్య అభివృద్ధి, మెగా డీఎస్సీ, కులవృత్తులకు అండగా అనేక పథకాలు ఇలా అన్నివిధాలుగా అందరి సంక్షేమం కోసం మేనిఫెస్టో రూపొందించడం జరిగిందన్నారు. చేతగాని పాలకుడి వల్ల రాష్ట్రం సర్వనాశనమైందని, అస్తవ్యస్త ఆర్థిక విధానాలతో అన్నివర్గాలూ నష్టపోయాయని.. ఆంధ్రప్రదేశ్‌కు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు అంకితభావంతో పనిచేసే తమ కూటమికి అవకాశమివ్వాలని ఎం.ధారునాయక్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని పిలుపు

- కూటమి అభ్యర్థి కె ఈ శ్యామ్ కుమార్



**పత్తికొండ (చైతన్యరథం):** గ్రామాల అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుకి ఓటేసి టీడీపి, బీజేపీ, జనసేన, పార్టీలు బలపరిచిన కెఈ శ్యామ్ కుమార్ అనే తనను గెలిపించాలని ప్రజలను కెఈ శ్యామ్ కుమార్ అభ్యర్థించారు. నియోజకవర్గ టీడీపి, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కెఈ శ్యామ్ కుమార్ బొందిమడుగుల,లింగనేని దొడ్డి,నల్లగుండ్ల, ముక్కెళ్ల ,నునుసొరాళ్ల గ్రామాలలో విస్తృత ప్రచారం చేశారు. పల్లె, పల్లెనా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు మంగళహారుతులిస్తూ, విజయతిలకాలను దిద్దుతూ వెళ్లిన ప్రతిచోటా ఘనస్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుకి ఓటేసి టీడీపి, బీజేపీ, జనసేన, పార్టీలు బలపరిచిన కెఈ శ్యామ్ కుమార్ అనే తనను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులునారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను కుల మతాలకతీతంగా, అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందించాలనే ధ్యేయంతో సూపర్ సిక్స్ పథకాలను రూపొందించారని సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పథకాలను అమలు చేసి ప్రజల జీవితాల్లో కొత్తవెలుగులు నింపుతామని కెఈ శ్యామ్ కుమార్ అన్న ప్రజలకు హామీ ఇచ్చారు. చంద్రన్న సూపర్ సిక్స్ పథకాలే కాకుండా ఎన్డీఏ రూపొందించిన మేనిఫెస్టోతో రాష్ట్ర ప్రజల జీవితాల్లో సమూలమైన మార్పు లొస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సైకిల్ గుర్తుపై ఓటేసి తనను పత్తికొండ ఎమ్మెల్యేగాను, అలాగే కర్నూలు పార్లమెంట్ టీడీపి, జనసేన, బీజేపీ కూటమి పార్టీలు బలపరిచిన ఎంపీ అభ్యర్థి బస్తీపాటి నాగరాజుని సైకిల్ గుర్తుపై ఓటేసి ఎంపీగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపి నాయకులు టీడీపి, జనసేన, బీజేపీ కార్యకర్తలు, సంకీర్ణ పార్టీల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు అవకాశాలు కల్పించే ఉమ్మడి మేనిఫెస్టో

- డా.నూకసాని బాలాజీ, బొద్దులూరి ఆంజనేయులు




**ఒంగోలు (చైతన్యరథం):** పేద వర్గాలకు వరం, మహిళలకు పెద్దపీట, అన్ని వర్గాలకు అవకాశాలు తెలుగుదేశం-జనసేన-బిజెపిల ఉమ్మడి మేనిఫెస్టో అని డా. నూకసాని బాలాజీ, బొద్దులూరి ఆంజనేయులు అన్నారు. ఒంగోలులోని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి యం.కే. బేగ్ లు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ.. తెలుగుదేశం-జనసేన -బిజెపి పార్టీలు కలసి ప్రకటించిన ఉమ్మడి మేనిఫెస్టో ఒక అద్భుతం అని అన్నారు. అన్ని వర్గాల పేద ప్రజలకు ప్రధానంగా మహిళలు, యువత, రైతులు, విద్యార్థులు అన్ని వర్గాలను అభివృద్ధి పథంలో నడిపించే మ్యానిఫెస్టో ఇదేనని ఆయన అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి సంక్షేమం పేరుతో డబ్బు పంపిణీ కాదని విజనరీ నాయకుడైన చంద్రబాబు నాయుడు ఆలోచనలతో రాష్ట్ర ఆదాయాన్ని పెంచి ప్రజలందరికీ ఆదాయ వనరులు పెంచడమే ఈ మేనిఫెస్టో ఉద్దేశం అని ఆయన అన్నారు. యువత సంక్షేమం కోసం ఉద్యోగ కల్పనకు ప్రత్యేక ఎంప్లాయ్మెంట్ జోన్లు ఏర్పాటు, మెగా డీఎస్సీ ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు. వృద్ధులకు పెన్షన్ 4 వేలకి పెంపు మే, జూన్ రెండు నెలలు పెరిగిన 1000 రూపాయల పెన్షన్ పెంపును జులై లో కలిపి వృద్ధులకు ఇవ్వటం జరుగుతుందని అన్నారు. బీసీలకు 50 సంవత్సరాలకే నెలకు 4000 పెన్షన్ ను తెలుగుదేశం పార్టీ ఇస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ ఈ మేనిఫెస్టోను చదివి చదవలేని వారికి వివరించాల్సిన అవసరం ఉందని ఆయన తెలియజేశారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందు ఉంచడమే ఈ మ్యానిఫెస్టో ఉద్దేశమని ఆయన అన్నారు. అలాగే ఈ మేనిఫెస్టో గురించి వివరిస్తూ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు మాట్లాడుతూ బిజెపి పార్టీ కొన్ని ఆదర్శలతో ముడిపడిన పార్టీ అని అందువల్లే మేనిఫెస్టో పై తమ పార్టీ నాయకుల బొమ్మలు లేవని జగన్మోహన్ రెడ్డి లాగా కేంద్ర ప్రభుత్వ పథకాలకు కూడా తన ప్రభుత్వ ఫోటోలు పెట్టుకునే విధానం మాది కాదని..బిజెపి మేనిఫెస్టోలో పూర్తి భాగస్వామ్యం తీసుకున్న మానిఫెస్టోలో ప్రధాన నిర్ణేతలుగా ఉన్న తెలుగుదేశం జనసేన నాయకుల ఫోటోలు మాత్రమే పెట్టుకోవాలని చెప్పడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఇది అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కలబోసిన మేనిఫెస్టో అని ఆయన అన్నారు.

# ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే
# కూటమి మేనిఫెస్టో లక్ష్యం

- కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య
- యువతను నట్టేట ముంచాడు.. రైతును దగా చేసిన జగన్



కంచికచర్ల (చైతన్యరథం): అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేడమే కూటమి మేనిఫెస్టో లక్ష్యమని తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు. టీడీపీ - జనసేన - బీజేపీ ఉమ్మడిగా విడుదల చేసిన మేనిఫెస్టోపై కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ఇది ప్రజల గళం నుంచి వచ్చిన ప్రజా మేనిఫెస్టో అని చెప్పుకొచ్చారు. గురువారం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా కంచికచర్ల మండలంలోని చెవిటికల్లు, ఆత్కూరు, కొత్తపేట గ్రామాల్లో ఆమె పర్యటించారు. ఈ క్రమంలో మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేడమే కూటమి మేనిఫెస్టో లక్ష్యమని స్పష్టం చేశారు. యువగళం, ప్రజాగళం, జనవాణిలు, కూటమి విడుదల చేసిన వాట్సాప్ నెంబర్‌కు వచ్చిన 1లక్షా 30వేల వినతుల ఆకాంక్షల్లో నుంచి మేనిఫెస్టోను రూపొందించామన్నారు.

బాబు ష్యూరిటీకి మోదీ గ్యారెంటీ తోడుగా ఉందని.. కూటమి మేనిఫెస్టోకు కేంద్ర సహకారం పూర్తిగా ఉందని తెలిపారు. కూటమి మేనిఫెస్టోలో ప్రాంతీయ సమతుల్యత ఉందని.. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్నారు. జగన్ రెడ్డి తొత్తులతో కలిసి తయారు చేసిన మేనిఫెస్టో అట్టర్ ఫ్లాప్ అయ్యిందని.. చిత్తుకాగితంగా జనం దాన్ని చెత్త బుట్టలో వేస్తున్నారని వ్యాఖ్యలు చేవారు. జగన్ వైసీపీ ప్రభుత్వం "యువతను నట్టేట ముంచాడుని, రైతులను దగా చేశాదు, ఉద్యోగస్తులను హింసించాడు.. జగన్ రెడ్డిని జనాలు నమ్మడంలేదు" అని అన్నారు. కూటమి మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని.. అందుకే అందరూ ఆదరించి పాలాభిషేకాలు చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు మొదటి సంతకం మెగా డీఎస్సీపై ఉంటుందని... రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై ఉంటుందని వెల్లడించారు. గ్రామాల్లోకి మాయ మాటలు మోసపూరిత వాగ్దానాలతో వస్తున్న మొండితోక వసూల్ బ్రదర్స్ కు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాలన్నారు. అసెంబ్లీ అభ్యర్థిగా తనకు, విజయవాడ పార్లమెంట్ అభ్యర్థిగా కేశినేని శివనాథ్ (చిన్ని)కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేసారు.

## ఉమ్మడి మేనిఫెస్టోకు పూర్తి ప్రజాదరణ

- అన్ని వర్గాల వారు ఆదరిస్తున్నారు
- ఎన్నికల ప్రచారంలో సత్యానందరావు,శ్రీనివాస్



కొత్తపేట (చైతన్యరథం): ఉమ్మడి మేనిఫెస్టోకు పూర్తి ప్రజాదరణ పొందుతుందని కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, భాజపా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం మండలం ఊబలంక ఈతకోట, కొమరాజులంక గ్రామాలలో జరిగిన ప్రజాగళం ఎన్నికల ప్రచారంలో బండారు సత్యానందరావు,జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా, వారి అభివృద్ధికి చేదోడు, వాదోడుగా ఉండే విధంగా మేనిఫెస్టో రూపొందించారని తెలిపారు. ప్రజల మన్ననలు పొందే మనిపేస్టో విడుదల చేసినందుకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం మండల, ఊబలంక, ఈతకోట, కొమరాజులంక గ్రామాల తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత, పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## త్వరలోనే ప్రజాపాలన రాబోతోంది

- నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజు



ముమ్మడివరం (చైతన్యరథం): అయిదేళ్ల విధ్వంసకర జగన్ పాలన నుంచి విముక్తి పలికేందుకు ఈనెల 13న జరగబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ముమ్మిడివరం టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి అభ్యర్థి దాట్ల సుబ్బరాజు(బుచ్చిరాజు) అన్నారు. ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం కాట్రేనికోన పంచాయతీ ఉన్న గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని దాట్ల సుబ్బరాజు నిర్వహించారు. తొలుత చిలకా చెరువు వద్ద నుంచి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి సుబ్బరాజు మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే విధ్వంసం మొదలయ్యిందని, రాష్ట్రంలో శాంతి భద్రతలకు వైసీపీ పాలనతో తీవ్ర విఘాతం కలిగిందన్నారు. సైకో ముఖ్యమంత్రి జగన్ అరాచక పాలన పోయేందుకు ఈ ఎన్నికల ద్వారా ప్రతీ ఒక్కరూ చైతన్యవంతుల్కై ఓటుహక్కును వినియోగించుకుని సైకిల్ గుర్తుకు ఓటు వేయలన్నారు. అంధకారంలోకి వెళ్లిపోతున్న రాష్ట్ర భవిష్యత్తును తిరిగి మరళా గాడిలో పెట్టేందుకు ఉమ్మడి కూటమి ప్రభుత్వ పాలన అత్యవసరమన్నారు. అతి త్వరలోనే ప్రజాపాలన రాబోతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే ముమ్మిడివరం నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో కూటమి జెండా ఎగురవేస్తాం

- జగ్గయ్యపేటలో శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఎన్నికల ప్రచారం



జగ్గయ్యపేట (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలోని కూటమి జెండాను ఎగురవేస్తామని టీడీపీ జాతీయ కోశాధికారి శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య వ్యాఖ్యానించారు. మే 13వ జరగమున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నియోజకవర్గంలోని పెనుగంచిప్రోలు మండలం కొనకంచి గ్రామంలో ఉమ్మడి పార్టీ నేతలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ... ఇటింటికి తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసి జగన్మోహన్ రెడ్డి అరాచకాన్ని అణగదొక్కుతామన్నారు. గత ఎన్నికల సమయంలో అలవికాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి ప్రజల్ని పిచ్చోళ్ళుగా చూస్తున్నారన్నారు. పేదల పాలిట రాక్షసుడులా మారాడని ధ్వజమెత్తారు. సూపర్ సిక్స్ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపబోతున్నామని, జగన్మోహన్ రెడ్డి ధరల బాదుడు, పన్నుల పోటు తప్ప ప్రజల బాగోగుల్ని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇప్పుడు మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని శ్రీరామ్ తాతయ్య అసహనం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటుతోనే రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు.

## పెన్షనర్ల ప్రాణాలతో చెలగాటలాడుతున్న జగన్ రెడ్డి ప్రభుత్వం : లుక్కా



విజయవాడ (చైతన్యరథం) : జగన్ రెడ్డి ప్రభుత్వం పెన్షనర్ల ప్రాణాలతో చెలగాటలాడుతున్నదని జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ మండిపడ్డారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పెన్షన్ దారులు బ్యాంకుల దగ్గర మండు టెండల్లో క్యూ లైన్ లో నిలబడి ప్రాణాలు కోల్పోతున్నారు అన్నారు. వృద్ధులు, వికలాంగులు, అనారోగ్యంతో ఉన్నవారు ఎండాకాలంలో లైన్లో నిలబడి పెన్షన్లు తీసుకోవడానికి బారులు తీరానని, పెన్షన్ డబ్బులు కోసం వారి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు అన్నారు. ప్రభుత్వం దగ్గర ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ చేసే వ్యవస్థ ఉన్నా, జగన్ రెడ్డి సైకో మనస్తత్వంతో బ్యాంకుల ఖాతాల్లో వేసి వారిని తీవ్ర ఇబ్బందులు గురి చేయడమే కాకుండా, ప్రాణనష్టం తెచ్చే విధంగా ప్రవర్తిస్తున్నాడని విమర్శించారు.

చంద్రబాబు ఇటువంటి నష్టం జరుగుతుందని ముందే గ్రహించి గతంలో ప్రభుత్వాన్ని హెచ్చరించారు అన్నారు. కానీ జగన్ రెడ్డి కి అడుగులకు మాడుగుల ఒత్తే ఉన్నతాధికారులు మాత్రం ప్రజల ప్రాణాలను లెక్కచేయకుండా మూర?త్వంగా ప్రవర్తిస్తున్నారు అన్నారు. రాష్ట్రంలోని పెన్షనర్లకు ఎటువంటి ప్రాణ నష్టం జరిగినా జగన్ రెడ్డి ప్రభుత్వం బాధ్యత వహించాలని, చనిపోయిన కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాలు పెన్షనర్లు గమనించి ఈ ఒక్క నెల ఓపిక పట్టమని, జూన్ నెలలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడగానే చంద్రబాబు గారు ప్రకటించిన నాలుగు వేల రూపాయలతో కలిపి ఈ మూడు నెలల 1000 రూపాయలు చొప్పున మొత్తం 7000 రూపాయలు ఇంటి వద్దనే అందజేస్తారని తెలిపారు. చంద్రబాబు తిరిగి ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితేనే ప్రజల ప్రాణాలకు,ప్రజల ఆస్తులకు నష్టం వాటిల్లదని,కావున రాష్ట్రం లోని ప్రజలు ఎన్డీయే కూటమికి మద్దతు ఇవ్వాలని కోరారు.

## మహిళలను మరింత శక్తివంతులుగా చేసేలా ఉమ్మడి మ్యానిఫెస్టో

- టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి వైపే ప్రజలు
- 9వ డివిజన్ లో ఇంటెంటికి ఎన్నికల ప్రచారంలో గద్దె అనురాధ



విజయవాడ తూర్పు (చైతన్యరథం): మహిళలను మరింత శక్తి వంతులను చేసే విధంగా ఉమ్మడి మేనిఫెస్టోలో సంక్షేమ పథకాలు ఉన్నాయని గద్దె అనురాధ అన్నారు. నారా చంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్, బీజేపీ నాయకులు కలిసి విడుదల చేసిన ఉమ్మడి మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రతి కుటుంబానికి ఎంతో మేలు చేసేవిగా ఉన్నాయని కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ అన్నారు. గురువారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 9వ డివిజన్ పరిధిలోని వల్లూరి భవానీ శంకర్ రోడ్, వెంకట రత్నం మాస్టార్ వీధి, ఎయిర్టెల్ ఆఫీసు రోడ్, రాఘవనగర్లో కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ, గద్దె హేమాన్షు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. జనసేన, బీజేపీలు బలపరిచిన టీడీపీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామమోహన్ను, ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ కు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఆమె ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు.

ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ జనసేన, బీజేపీ, టీడీపీ కూటమి వైపే రాష్ట్ర ప్రజలు ఉన్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీలందరికి సంక్షేమం అందించే విధంగా పథకాలు ఉన్నాయన్నారు. 50 ఏళ్ళకే ఫించన్లు ఇవ్వడం దగ్గర నుంచి మహాశక్తి పేరుతో మహిళలను మరింత శక్తివంతులను చేసే పథకాలు పొందుపరిచారన్నారు. తల్లికి వందనం పేరుతో కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మంది పిల్లలకు ఏడాదికి రూ.15వేలు ఇస్తారన్నారు. ఒక కుటుంబంలో ఇద్దరు విద్యార్థులు ఉంటే రూ.30 వేలు, ముగ్గరు విద్యార్థులు ఉంటే రూ.45 వేల రూపాయలను తల్లి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. సామాన్య మధ్య తరగతి మహిళలు కూడా చంద్రబాబునాయుడు వల్లనే ఇప్పుడు ఇంజనీరింగ్ చదువు తున్నారంటే అయన హాయంలో ఏర్పాటు చేసిన ఇంజనీరింగ్ కళాశాల వల్లనేనని చెప్పారు. మహిళలకు సాధికరత, రక్షణపై చంద్రబాబునాయుడు దృష్టి పెట్టారని అన్నారు. బీజేపీ. జనసేన, టీడీపీ కూటమికి ఓట్లు వేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్నుపాటి కాంతిశ్రీ గాంధీ, డివిజన్ అధ్యక్షులు దేవేంద్ర, అన్నాబత్తుల శ్రీదేవి, బావి, చిలకలపూడి నరసింహా, మండవ బుజ్జి, మొటవర్తి వరలక్ష్మీ, భవానీ తదితరులు ఉన్నారు.

# ఎన్నికల్లో ఎన్డీయే కూటమి గెలుపు తథ్యం

### – గన్నవరం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం చేపట్టిన నందమూరి రామకృష్ణ



గన్నవరం (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి గెలుపు తథ్యమని, నియోజకవర్గం నుంచి యార్లగడ్డ వెంకట్రావుని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం ఉంగుటూరు మండలంలో కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావుతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మమేకం అవుతూ వారి సమస్యలను వింటూ పరిష్కార మార్గాలను అన్వేషిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున ప్రచారానికి హాజరయ్యారు. రాబోయే ఎన్డీయే కూటమి సంకీర్ణ ప్రభుత్వంలో ప్రజలకు అందించనున్న పథకాలను, గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి యార్లగడ్డ ప్రత్యేకంగా రూపొందించిన సూపర్ సిక్స్ ప్రణాళికను తెలియజేస్తూ ముద్రించిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ అవిర్భవించిందని, సమాజంలో ప్రతి పౌరుడు బాధ్యతతో ఆలోచించి తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని కోరారు. పతనమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా చేయగల సమర్థుడు నారా చంద్రబాబు నాయుడని ఆయన్ను తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని తెలిపారు. చంద్రబాబునాయుడుకి సంపద సృష్టించగల సమర్థత ఉందని, స్పష్టమైన విజన్ ఉన్న నాయకుడని, యువత కలల సౌధాన్ని నిర్మించడం అలాంటి నాయకత్వానికే సాధ్యం అని స్పష్టం చేశారు. నవ్యాంధ్రప్రదేశ్ సన్ రైజ్ ఆంధ్రప్రదేశ్ గా నిలవాలంటే మళ్లీ చంద్రబాబు నాయుడు సారథ్యంలోనే సాధ్యం అవుతుందన్నారు. ప్రజలందరూ ఎన్డీయే కూటమికి మద్దతు పలికి సైకిల్ గుర్తుకు ఓటు వేసి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి అహర్నిశలు కృషిచేసే తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని ఓటర్లను అభ్యర్థించారు.

ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికలు దేశానికి, రాష్ట్రానికి ఎంతో కీలకం

**- ప్రతి ఓటరు ఆలోచించి ఓటు వేయాలి - ఉమ్మడి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ**



జగ్గంపేట (చైతన్యరథం) : రానున్న ఎన్నికలు రాష్ట్రానికి, దేశానికి ఎంతో ప్రతిష్టాత్మకమని..ప్రతీ ఓటరు ఆలోచించి ఓటు వెయ్యాలని జ్యోతుల నెహ్రూ అన్నారు. ఆయన జగ్గంపేట నియోజకవర్గంలో సరేంద్ర పట్నం, భావారం కాండ్రేగుల, గొల్లలకుంట, గుర్రంపాలెం, గ్రామాలలో చైతన్య రథం పై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ పురవీధులలో తిరుగుతూ ప్రజలు సైకిల్ గుర్తు పైన గాజు గ్లాస్ గుర్తుపైన ఓట్లు వేయాలని కోరారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ.. ప్రజలకు మంచి రోజులు రావాలంటే కూటమి అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైకాపా గత ఎన్నికలప్పుడు ప్రకటించిన మేనిఫెస్టోలో అనేక హామీలు నెరవేర్చలేదని విమర్శించారు. హామీలు నెరవేర్చనందున ప్రజలను ఓటు అడిగే అర్హత సైతం వైకాపా కోల్పోయిం దని విమర్శించారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని మరోసారి వైకాపా అధికారంలోకి రాకుండా ప్రతీ ఒక్కరు సైకిల్ గుర్తుకు, గాజు గ్లాస్ గుర్తుకు ఓట్లు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. పరిశ్రమలు రావాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న అమరావతి రాజధానిగా కొనసాగాలన్న, టీడీపీ జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ఎంతైనా అవసరం ఉందన్నారు.

# కూటమి మేనిఫెస్టోతోనే ఏపీలో సుస్థిరాభివృద్ధి

### - జే బ్రాండ్లు జే ట్యాక్సులు లేని రాష్ట్రం కోసం కూటమిని గెలపిద్దాం
### - ప్రజల్ని జలగలా పీడించే జగన్ రెడ్డిని ఓడిద్దామని వర్ల కుమార్ రాజా పిలుపు



పామర్రు (చైతన్యరథం): డీప్ ఫేక్ వీడియోల మాదిరిగా.. రాష్ట్రంలో డీప్ ఫేక్ పాలన సాగుతోందని ఎన్డీఏ కూటమి పామర్రు అభ్యర్థి వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. తొట్లవల్లూరు మండలం వల్లూరుపాలెం, తొట్లవల్లూరు, పాముల్లంక గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే డీఎస్సీ ద్వారా టీచర్లను నియమిస్తా, విద్యార్థులకు మెరుగైన విద్యనందిస్తానంటుంటే.. జగన్ రెడ్డి పార్టీ కోసం, పార్టీని బతికించుకోవడం కోసం వాలంటీర్లను నియమిస్తాననడం సిగ్గుచేటు అన్నారు. భవిష్యత్తు గురించి కనీస ఆలోచన కూడా చేయకుండా ప్రజల్ని పీడించుకు తినే జగనాసురుడిని రాష్ట్రంలో ఇంకా ఉండనిస్తే మన బతుకులకు గ్యారెంటీ ఉండబోదన్నారు. ఎన్డీఏ కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. గతంలో రూ.200 ఉన్న పెన్షన్ చంద్రబాబు ఐదేళ్లలో ఏకంగా రూ.1800 పెంచి రూ.2000 చేశారు. కానీ, రూ.3000 ఇస్తానన్న జగన్ రెడ్డి ఐదేళ్ల పాటు ముక్కుతూ మూలుగుతూ పెంచింది రూ.750 మాత్రమేనన్నారు. రేపు ఎన్డీఏ అధికారంలోకి రాగానే ప్రతి ఒక్క పెన్షన్ దారుడికి ఏప్రిల్ నెల నుండే రూ.4000 పెన్షన్ అందించబోతున్నామన్నారు. దివ్యాంగులకు రూ.6000 పెన్షన్ ఇస్తామని తెలియజేశారు. డ్వాక్రాకు గతంలో చంద్రబాబు రూ.5 లక్షల వరకు సున్నా వడ్డీ రుణాలు అమలు చేస్తే.. దాన్ని రూ.10 లక్షలకు పెంచుతానన్న జగన్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక పెంచాల్సింది పోయి రూ.3 లక్షలకు కుదించాడు. కూటమి అధికారంలోకి వచ్చాక డ్వాక్రా మహిళలకు రూ.10 లక్షల వరకు సున్నా వడ్డీ రుణాలు అందిస్తామని తెలిపారు. అదే సమయంలో ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాలను పక్కాగా అమలు చేస్తామన్నారు. దగా చేసిన జగన్ రెడ్డిని, జగన్ రెడ్డి అరాచక పాలనను రాష్ట్రం నుండి తరిమే వరకు ప్రతి ఒక్కరూ పని చేయాలని వర్ల కుమార్ రాజా పిలుపునిచ్చారు. అదే సమయంలో రేపు ఎన్నికల్లో సీరియల్ నెం.2 వద్ద బ్యాలెట్ నొక్కి ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా వర్ల కుమార్ రాజాను గెలిపించుకోవాలని అభ్యర్థించారు.

## రాష్ట్ర పునఃనిర్మాణమే లక్ష్యంగా ఉమ్మడి మేనిఫెస్టో

**- మైలవరం తేదేపా కూటమి అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్**
**- రెడ్డిగూడెం మండలంలో ఎన్నికల ప్రచారం**



మైలవరం (చైతన్యరథం): రాష్ట్రంలో అన్ని వర్గాల వారి ఆర్థిక అభివృద్ధికి ఉమ్మడి కూటమి మేనిఫెస్టో నిలుస్తోందని మైలవరం తెదేపా మహాకూటమి అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. రెడ్డిగూడెం మండలంలోని సాయన్నపాలెం గ్రామంలో ఆయన గురువారం ఉదయం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే కేపీతో పాటు మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు, విజయబాబు తదితరులు పాల్గొన్నారు. అందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా ఉమ్మడి ఎన్నికల మేనిఫెస్టో ఉన్నట్లుగా తెలిపారు. పేదల ఆర్థిక అభివృద్ధికి సంక్షేమానికి మేనిఫెస్టో తెలిపిన పథకాలు అండగా ఉంటాయన్నారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు ఎలా తీర్చిదిద్దాలో అనే ఉద్దేశంతో ఈ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచడం జరిగిందని వివరించారు. గత ఐదేళ్ల కాలంలో జరిగిన ప్రజా వ్యతిరేక పాలనతో పలు వ్యవస్థలు నిర్వీర్యమైనట్లుగా ఆరోపించారు. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ పూర్తిస్థాయిలో అభివృద్ధి సంక్షేమ పాలన కోసం స్పష్టమైన విధివిధానాలతో ఎన్నికల మేనిఫెస్టోను పార్టీ జాతీయ నేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రతినిధులు ఆలోచనలకు అనుకూలంగా మేనిఫెస్టోను రూపొందించారన్నారు.

# ఎన్నికల్లో ఓట్లు అడిగే అర్హతే జగన్మోహన్‌రెడ్డికి లేదు

**- తిరువూరులో కొలికపూడి శ్రీనివాస్ సతీమణి ఎన్నికల ప్రచారం**



తిరువూరు (చైతన్యరథం): ఎన్నికల మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్ లాంటి పవిత్ర గ్రంథంగా చూసి 99 శాతం హామీలు అమలు చేశామని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పచ్చి అబద్ధాలు చెబుతున్నారని, పవిత్ర గ్రంథాలన్ని సైతం అపవిత్రం చేస్తున్నారని తిరువూరు శాసనసభ కూటమి అభ్యర్థి కొలికపూడి శ్రీనివాస్ సతీమణి మాధవి మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఏ కొండూరు మండలం చీమలపాడులో ఆమె పర్యటించారు. టీడీపీ మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో మద్యపాన నిషేధం చేసిన అనంతరం వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడుగుతానని చెప్పిన జగన్మోహన్‌రెడ్డి... ఇప్పుడు ఏం మొఖం పెట్టుకుని ప్రజలకు ముందుకు వస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో మద్యపాన నిషేదమని ప్రకటించిన జగన్... తన అనుయాయులతో కలిసి కల్తీ మద్యం అమ్ముతున్నారని మండిపడ్డారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలోని వ్యవస్థలన్ని సర్వనాశనమైయాయని, దోచుకోవడం దాచుకోవడం తప్ప సాధించిందేమి లేదన్నారు. వైసీపీ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వచ్చే ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకోవాలన్నారు. జగన్ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలను ఆకట్టుకోవడం లేదని, టీడీపీ కూటమి విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో చేరువయాయని అన్నారు. ఎన్ని హామీలు ఇచ్చిన జగన్ ను నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరని వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమి విజయం సాధించడం ఖాయమని మాధవి అన్నారు. ఏ కొండూరు మండల టీడీపీ ఎన్నికల కమిటీ ఇన్ ఛార్జ్ కాకు మల్లికార్జును యాదవ్ మాట్లాడుతూ... ఎన్నికల మేనిఫెస్టో ను పవిత్ర గ్రంథాలతో పోల్చిన జగన్... వాటిని అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. గత ఎన్నికల ప్రధాన హామీలను అమలు చేయకుండా విస్మరించిన జగన్... ఇప్పుడు 2024 ఎన్నికలకు మేనిఫెస్టో విడుదల చేసే అర్హత ఎక్కడిది? అని ప్రశ్నించారు. నిబద్ధత లేని వ్యక్తులను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రమేష్‌రెడ్డి, కృష్ణారెడ్డి, చీమల పాటు గ్రామ పార్టీ అధ్యక్షులు బెజవాడ శంకర్, కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ తిరుపతి రావు పాల్గొన్నారు.

## చలంచర్ల వైసీపీ కీలక నేతలు టీడీపీ లో చేరిక



కావలి (చైతన్యరథం): రూరల్ మండలం చలంచర్ల గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కీలక నేతలు తెలుగుదేశం పార్టీలో చేరారు. టీడీపీ నాయకుడు తోకల వాసుదేవరావు అధ్వర్యంలో వైసీపీ కీలక నేతలు తోకల శ్రీనివాసులు, తోకల వెంకయ్య, తోకల కోటయ్య, అంచురి అశోక్, గుడిపల్లి రమేష్, గుడిపల్లి రవి, తదితరులు వైసీపీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి ఎన్డీఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి (కావ్య క్రిష్ణారెడ్డి) తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన నేతలు మాట్లాడుతూ పార్టీ అవిర్భావం నుండి వైసీపీ లోనే ఉన్నామని, గ్రామంలో కనీస పనులు కూడా చేసుకోలేని దుస్థితిలో ఉన్నామని, పనులు చేయకపోవడం తో ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు. దశాబ్ద కాలం పైబడి పెద్ద పవని రైల్వే ఫ్లై ఓవర్ పనులు ముందుకు సాగక మా గ్రామానికి రాకపోకలు సాగించడం ఇబ్బందిగా ఉందని పలుమార్లు విన్నవించినప్పటికీ ఎమ్మెల్యే పెడచెవిన పెట్టాడని అన్నారు. అందుకే పలు సేవా కార్యక్రమాలు చేస్తూ, కావలిని అభివృద్ధి చేయగల దృఢ సంకల్పంతో ముందుకు వెళుతున్న కావ్య క్రిష్ణారెడ్డిపై నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. టీడీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని వారు తెలిపారు.

# పోస్టల్ బ్యాలెట్లపై పిల్లిమొగ్గలు వేస్తున్న జగన్

– 15వ డివిజన్ ప్రచారంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



**విజయవాడ తూర్పు (చైతన్యరథం):** [illegible]

# బండిపాలెంలో టీడీపీ నేతల ఎన్నికల ప్రచారం

– స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టిన గ్రామస్థులు



**జగ్గయ్యపేట (చైతన్యరథం):** [illegible]

# నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న జగన్‌రెడ్డి

– టీడీపీ నేత గళ్ళా మాధవి మండిపాటు



**గుంటూరు (చైతన్యరథం):** [illegible]

## ఎన్ఆర్ఐల తరపున విదేశాల్లో

# రాష్ట్ర యువతకు లక్ష ఉద్యోగాలు

– జీవీ ఆంజనేయులుకు మద్దతుగా ఎన్నారై తెలుగుదేశం ప్రతినిధుల ప్రచారం



**వినుకొండ (చైతన్యరథం):** [illegible]

## సంపద సృష్టించి, పంచగల సమర్థుడు చంద్రబాబు : దేవదత్



**తిరువూరు (చైతన్యరథం):** [illegible]

# ఇంటింటికి వర్మ ఎన్నికల ప్రచారం



**పిఠాపురం (చైతన్యరథం):** [illegible]


నాడు
చంద్రబాబు గారు
చదువుల తల్లి
మహ్మద్ పర్వీన్ కు
ఊతమిచ్చారు.
చంద్రన్న రుణం
తీర్చుకునే సమయమిది..!
అమెరికా నుంచి గుంటూరు వచ్చిన ముస్లిం యువతి
విదేశీ విద్యా పథకంతో ఉన్నత చదువు, ఉద్యోగం
గుంటూరు, మే 1 (ఆంధ్రజ్యోతి): టీడీపీ ప్రభుత్వ హయాంలో విదేశీ విద్యా పథకం ద్వారా లబ్ధి పొంది అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసించి అక్కడే ఉద్యోగం కూడా సంపాదించిన ఓ ముస్లిం యువతి ఆ రుణం తీర్చుకునేందుకు స్వదేశానికి తిరిగొచ్చారు. ఈ ఎన్నికల్లో చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీకి ఓటు వేయాలనే సంకల్పంతో రెండురోజుల క్రితం స్వస్థలమైన గుంటూరు చేరుకున్నారు. నగరానికి చెందిన చిరుద్యోగి చాంద్‌బాషా కుమార్తె మహ్మద్ పర్వీన్ 2019లో అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకున్నారు. కానీ అంత ఆర్థిక స్తోమత లేదు. ఈ క్రమంలో చంద్రబాబు అమలు చేస్తున్న విదేశీ విద్యా పథకం గురించి తెలుసుకుని దరఖాస్తు చేసుకున్నారు. స్పందించిన టీడీపీ ప్రభుత్వం రూ.15 లక్షలు మంజూరు చేసింది. దీంతో ఆమె అమెరికాలోని నార్త్ వెస్ట్ మిస్సోరి వర్సిటీలో ఉన్నత విద్య అభ్యసించి ప్రస్తుతం అక్కడే ఉద్యోగం కూడా చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో తన
మహ్మద్ పర్వీన్


నేడు
జగన్ రెడ్డి
మిస్బా లాంటి
చదువుల తల్లులని
చిదిమేసాడు
చదువుల
తల్లినీ
'చంపేశారు!'
తన కూతురే టాపర్ కావాలని వైసీపీ నేత ఆగడం
వేధింపులకు సహకరించిన స్కూలు ప్రిన్సిపల్
ఇష్టం లేకున్నా మరో స్కూలుకు మారిన మిస్బా
2 పేజీల లేఖ రాసి ఆత్మహత్య.. మరణం తర్వాతా వదలని అధికారబలం
సూసైడ్‌నోట్ కోసం అర్ధరాత్రి సోదాలు.. పోలీసులపై స్థానికుల ఆగ్రహం